




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 104 పేజీలు: 12 వెల: 6.50












గురువారం కుదించిన సిఎం చంద్రబాబు కాన్వాయ్

# సిఎం చంద్రబాబు వాహన శ్రేణి కుదింపు

## ప్రధాని మోడీ పిలుపుతో కాన్వాయ్ తగ్గించుకున్న ముఖ్యమంత్రి

**విజయవాడ మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు సిఎం చంద్రబాబు నాయుడు తన వాహన శ్రేణిని కుదించుకున్నారు. మొత్తం 12 వాహనాల కాన్వాయ్‌ను 4 వాహనాలకు తగ్గించుకున్నారు. ఇవాల్టి నుంచే ఈ వాహన శ్రేణి కుదింపును అమల్లోకి తీసుకురావాలని సిఎం సూచనలు జారీ చేశారు. ఈ మేరకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశానికి కేవలం నాలుగు వాహనాల కాన్వాయ్‌తోనే సీఎం చేరుకున్నారు. ఇక నుంచి ఈ నాలుగు వాహన కాన్వాయ్ శ్రేణితోనే ప్రయాణించాలని సిఎం నిర్ణయించారు. అటు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ మేరకు వాహన శ్రేణిని తగ్గించుకుని ఇంధనాన్ని ఆదా చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు మంత్రులు కూడా తమ కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించుకున్నారు.

# 25 ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

>> లని సూచించారు. దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. భారీ పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, శుద్ధ ఇంధన ప్రాజెక్టులు, మౌలిక వసతుల విస్తరణపై మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్‌రంగాల్లో పెట్టుబడులు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిళ్ల తయారీ యూనిట్, విశాఖలో లక్ష కోట్ల రూపాయలతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు, సత్యసాయి జిల్లాలో 51 వేల కోట్ల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్, కడపలో 12 వేల కోట్ల రూపాయలతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ వంటి కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. 39 వేల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిపిపి మోడల్‌లో కర్నూలు విమానాశ్రయం అభివృద్ధి ప్రతిపాదనలపై చర్చించారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఎంఎస్‌ఎంఇలకు నిధుల సౌలభ్యం కల్పించేందుకు ప్రత్యేక ఎక్స్ఛేంజ్ ఏర్పాటు ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ, అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందం నియామకం వంటి అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది.

**అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం**

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సిఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 16 రాష్ట్రాల్లో 'సర్'

>> సరిగా బిఎల్‌ఏలను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది. కాగా, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు బిఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్‌ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు బిఎల్‌ఓల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.కాగా, బిహార్, పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఇసి పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్‌ఓలు, 9.2 లక్షల బీఎల్‌ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# మహానాడు ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి

## టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,మే 14,ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కిసాన్ సెజ్ వేదికగా ఈ నెల 27 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ 'మహానాడు' ప్రాంగణాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. జిల్లా ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు.సభా వేదిక నిర్మాణం, ప్రతినిధుల సముదాయం, కార్యకర్తల కోసం సిద్ధం చేస్తున్న వసతి, భోజన శాలలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ, విదేశాల నుండి వేలాదిగా తరలివచ్చే పార్టీ శ్రేణులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో నిర్వాహక కమిటీలు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఈ మహానాడు ఒక మైలురాయిలా నిలిచిపోయేలా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పనిచేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,జిల్లా నేతలు వివిధ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న వడగాడ్పులు

>> కొని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడన కేంద్రం నుండి, తమిళనాడు, రాయలసీమ, కర్ణాటక మీదుగా మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో శుక్రవారం అల్లూరి, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం , శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు చెట్ల క్రింద నిలబడరాదని వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలనిసూచించారు. గురువారం నంద్యాల సంజామలలో 43.4 డిగ్రీలు కర్నూలు, కౌతాళంలో 42.9 డిగ్రీలు, అనంతపురం తెరన్నపల్లిలో 42.8 డిగ్రీలు, చిత్తూరు రాయలపేట వైఎస్సార్ కడప జమ్మలమడుగులో 42.2 డిగ్రీలు, ప్రకాశం కొప్పెరపాడులో 42 డిగ్రీలు, మార్కాపురం కంభంలో 41.9 డిగ్రీలు, మన్యం పాచిపెంటలో 41.4 డిగ్రీలు ,పల్నాడు గురజాల, శ్రీసత్యసాయి దాడితోటలో 41.3 డిగ్రీలు, విజయనగరం రామభద్రాపురంలో 41.2 డిగ్రీలు నెల్లూరు కొమ్మిపాడులో 41 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బిపి ఉన్నవారు ఎండలో తిరగరాదని, నిమ్మకాయ నీరు, మజ్జిగ కొబ్బరినీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

# నాదేశం.. నా బాధ్యత

>> ఇంధన రంగంతో పాటు అన్ని వ్యవస్థలు దెబ్బతినే పరిస్థితులుంటాయని మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో ప్రజలపై ఆర్థికపరంగా పడే భారాన్ని నియంత్రించాలంటే ప్రధాని సూచించిన 8 సూత్రాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటీ రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు,యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని సీఎం అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు.. పౌరులు కూడా బాధ్యతగా ఉండాలన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు 8 అంశాలను మనం పాటించాల్సి అవసరాన్ని గుర్తించాలన్నారు. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులు అధిగమించాలంటే పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలి అన్నారు. దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది అన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి అన్నారు. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి అన్నారు.దేశం మొత్తం దుబారాను తగ్గించాలి అన్నారు.పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది అన్నారు. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి అన్నారు.సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి అన్నారు.విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ప్రధాని సూచించారు అన్నారు. దీనిని కూడా పాటిద్దాం.మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే మన పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. నాదేశం నా బాధ్యత అనే ఆలోచన ప్రజలంతా చేయాలి అన్నారు..రెండు రోజుల్లో దీనిపై చర్చించి స్పష్టమైన చేస్తాం అన్నారు. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి అన్నారు.దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. దేశం మనకెంతో ఇచ్చిందని ఆ కృతజ్ఞత చాటే సమయంగా ప్రస్తుత పరిస్థితిని చూడాలని వ్యాఖ్యానించారు.కీలకంగా యువతలోను,సామాన్య ప్రజల్లోను దేశంపట్ల వారి బాధ్యత గుర్తు చేయాలన్నారు. ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సిఎం కోరారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చు అన్నారు

# ఎపిపిజిఇసెట్ 2026 ఫలితాలు విడుదల

**విజయవాడ,మే 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఎపిపిజి ఇసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. ఎపిపిజిఇసెట్ 2026 లో 93.29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 9,990 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. మొత్తం 9,320 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ర్యాంక్ కార్డులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ఎపిపిజిఇసెట్ 2026 పోర్టల్‌ద్వారా ర్యాంక్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. ఎపిపిజిఇసెట్ 2026లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేశారు.

# శాంతి బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ పూర్తయ్యింది. ఎసిబి న్యాయస్థానం శుక్రవారం ఉత్తర్వులు ఇవ్వనుంది. అవినీతి ఆరోపణలతో ప్రభుత్వం శాంతిని సస్పెండ్ చేసింది. ఆదా యానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని నమోదైన కేసులో అరెస్టుఅయిన శాంతి విజయవాడ జిల్లా జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. న్యాయస్థానం మొదటి సారి బెయిల్ పిటిషన్ తిరస్కరించింది. రెండోసారి బెయిల్ కోసం శాంతి తరుపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. విచారణ పూర్తి చేసిన న్యాయస్థానం ఉత్తర్వులకోసం శుక్రవారానికి వాయిదా వేసింది.

# దేశమంతా పొదుపు మంత్రం!

>> ఈ ప్రయాణంలో ఫడ్నవీస్ రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 350 (స్టెల్త్ బ్లాక్ కలర్) బైక్‌ను ఉపయోగించారు. ఇదే స్ఫూర్తితో మరో మంత్రి నితేష్ రాణే సచివాలయానికి ఏకంగా నడిచి రావడం విశేషం. ఇంధన పొదుపు కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు కఠిన చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా మంత్రుల కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని నిర్ణయించారు. అంతేకాకుండా మంత్రులు, ప్రభుత్వ అధికారుల విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన వాహనాలపైనా సమీక్ష జరుపుతామని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇంధనంతో పాటు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ముడి చమురు, గ్యాస్ దిగుమతుల కోసం భారత్ ఆ ప్రాంతంపైనే ఎక్కువగా ఆధారపడటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాయి. అలాగే ఢిల్లీముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా ఇంధన ఆదా చర్యలు చేపట్టారు. వారంలో రెండురోజులపాటు ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం అనుమతిచ్చారు. అంతేకాకుండా అధికారులకు కూడా నెలవారీ ఇచ్చే ఇంధనంలో కూడా 20శాతం కుదించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సిఎం చంబ్రాబుసైతం తన కాన్వాయ్‌ను కుదించుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రధానిమోడీ ఇచ్చిన పిలుపును తక్షణమే అమలులోకి తెచ్చారు.

# కృష్ణా ప్రాజెక్టులు వెలవెల

>> కోవడం సాధ్యం కాకపోవచ్చు. ఇక నాగార్జున సాగర్ పరిస్థితి కూడా ఏమంతా ఆశాజనకంగా లేదు. 312.05 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం 157.42 టీఎంసీల నీటి నిల్వలే ఉన్నాయి. ఇక్కడ 510 అడుగులని డెడ్ స్టోరేజీగా భావిస్తారు, ప్రస్తుతం నీటిమట్టం 524 అడుగుల వద్ద ఉంది. వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాల కోసం ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు 16 టీఎంసీల నీటిని కేటాయించింది. సాగర్, శ్రీశైలం అడుగంటిపోతుండటంతో సాగునీరు అందక రైతులు, ఇటు తాగునీటి సరఫరా తగ్గిపోతుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసి ఎగువ నుంచి వరద పోటెత్తే వరకు నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసిన బ్రిక్స్ విదేశాంగ మంత్రులు

# ప్రధాని మోడీతో బ్రిక్స్ విదేశాంగమంత్రుల భేటీ

**న్యూఢిల్లీ, మే 14:** దేశ రాజధాని ఢిల్లీ వేదికగా బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం కొనసాగుతోంది. గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు ఈ సమావేశం జరగుతుంది. భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సులో ప్రపంచ, ప్రాంతీయ సమస్యలు, ముఖ్యంగా పశ్చిమాసియా పరిణామాలపై చర్చించనున్నారు. ఈ సమావేశాలకు హాజరైన బ్రిక్స్ విదేశాంగ మంత్రులు ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఒక్కొక్కరుగా వచ్చి వేదికపై ఉన్న ప్రధానిని కలిసి కరచాలనం చేశారు. అతనంతరం అందరు కలిసి ప్రధానితో గ్రూప్ ఫొటో దిగారు. బ్రిక్స్ విదేశాంగ మత్రుల సమావేశానికి ముందు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఢిల్లీలో పలు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ ఉదయం చిలీ విదేశాంగ మంత్రి ఫ్రాన్సిస్కో పెరెజ్ మెకెన్నాతో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఆయన దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి రొనాల్డ్ లామోలా, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మోరో వీరాలతో కూడా ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఈ సాయంత్రం రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో కూడా జైశంకర్ సమావేశమవుతారు.

# మరింత పెంచాలి

>> పని చేయాలి. ఆదాయాన్ని కోల్పోయే పరిస్థితి ఎక్కడా ఉండకూడదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. పెట్టుబడులు వస్తున్నప్పుడు టాక్స్ రెవెన్యూ పెరగాలి. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయి. ఆదాయ లక్ష్యాలను చేరుకోవాలి. ఈవీ వాహనాల వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలి. సంప్రదాయ వాహనాల స్థానే ఈవీలను ప్రోత్సహించాలి. రిజిస్ట్రేషన్ శాఖలో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలి. 22ఏ లాంటి భూ వివాదాలు పరిష్కారం అయితే రిజిస్ట్రేషన్ ఆదాయాలు పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో 42 రోజుల్లో 38 శాతం మేర ఆదాయంలో గ్రోత్ ఉంది. ఇది శుభపరిణామం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**గ్రోత్ సెంటర్లుగా జిల్లాలు..**

పెట్టుబడులన్నీ సాకారమైతే ఆదాయాలు పెరుగుతాయి. కేంద్ర సహకారంతో పాటు సొంత ఆదాయాలను పెంచుకునేలా సామర్థ్యాలను పెంచుకోవాలి. ప్రస్తుత పెట్టుబడులకు అనుగుణంగా జీవీఏ, ఆదాయాలు పెరగాలి. ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. మొత్తంగా 30 శాతం ఆదాయం వృద్ధి నమోదు అయ్యే అవకాశం ఉంది. వ్యవస్థల్లో వినూత్నమైన విధానాలను అమలు చేయటం ద్వారా ఆదాయాలను పెంచుకోవచ్చు. జిల్లా యూనిట్ గా గ్రోత్ రేట్ లక్ష్యాలను సాధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా లక్ష్యాలను సులువుగా సాధించే అవకాశం ఉంటుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో లక్ష్యాలను మనం అంతా కలిసి సాధిద్దాం. పెట్టుబడులకు అనుగుణంగా జీఎస్టీ లక్ష్యాలను ఎలా చేరుకోగలమో విశ్లేషించాలి. లీకేజీలు అరికట్టటంలో ఏఐ టూల్స్ వినియోగించాలి. ఏఐ డ్రివెన్ జీఎస్టీ రిటర్న్స్ స్క్రూటినీ చేయాలి. పన్ను ఎగవేతలు లేకుండా పన్ను వసూళ్లు చేసేలా టెక్నాలజీ వినియోగించాలి. పన్ను చెల్లింపుదారులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించండి. వేధింపులు లేకుండా పన్ను వసూళ్లు జరగాలి. టెక్నాలజీ వినియోగం ద్వారా పన్ను ఎగవేతలు..నిబంధనల ఉల్లంఘనలను నివారించాలి. ప్రతీ ప్రభుత్వ శాఖ 360 డిగ్రీల్లో అంశాలను విశ్లేషించి ఆదాయ లక్ష్యాలను సాధించాలి. ఎక్సైజ్, గనులు, రవాణా శాఖలు ఏఐ టూల్స్ వినియోగించి ఎగవేతలను అరికట్టాలి. ఆదాయార్జన విషయంలో పూర్తి పారదర్శకంగా ఉండాల్సిందే. పొరుగు రాష్ట్రాల్లో వాహనాలు కొనుగోలు చేసి... ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు.. ఇక్కడే వాహనాలు కొనుగోలు చేసేలా మోటివేట్ చేయాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

# పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం

>> విమానాల తయారీ యూనిట్ ఏర్పాటు కానుండటం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఆమడగూరు మండలంలోనే రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సంస్థ భారీ సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడం ప్రాంత అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు 20 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ, సత్యసాయి-అనంత జిల్లాల టిడిపి అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, పూల నాగరాజులు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ యువనేత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ పర్యటనను సత్యసాయి జిల్లాలో అత్యంత విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రక్షణ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వపడుతున్నామని అందుకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ,యువనేత ఐటీ మంత్రి నారా లోకేష్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు రాకతో పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలే మారిపోతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దీనివల్ల వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పుట్టపర్తి ప్రాంతం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితోపాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, టిడిపి యువ నాయకులు గంగాధర్ నాయుడు, రామారావు లక్ష్మణ రావు, టిడిపి సీనియర్ నాయకులు రాయల్ మురళి, జెఎల్ మురళి, సురేష్, గౌస్‌మొహిద్దీన్, తాజ్, అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, హరి ప్రసాద్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

15-05-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
త్రయోదశి ఉ.8.31, చతుర్దశి తె.5.11
అశ్వని రా.8.10
వర్జ్యం : సా.4.34-సా.6.00,తె.4.41-ఉ.6.07
దు.ఉ.8.11-ఉ.9.03,2) మ.12.29-రా.1.21
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముక్కుమీద కోపాన్ని అదుపులో ఉంచుకోవలసి ఉంటుంది. మీ ఊహలకు, వాస్తవాలకు పొంతన ఉండదు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. తృప్తే జీవితంలో ముఖ్యమైనదని గుర్తిస్తారు.

**మిథునం:** నూతన విద్యలపై ఆసక్తిని చూపుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. దూరప్రాంత ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**సింహం:** రాజకీయ, కళారంగాల వారికి అంతంత మాత్రంగా ఉంటుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యత నిస్తారు.

**కన్య :** అనేకాంకాశాలు ఈ రోజు మీకు అనుకూలంగానే ఉన్నాయని చెప్పవచ్చు. సంతానపరంగా సంతృప్తి కలిగి వుంటారు.

**తుల :** కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. మీకు రావలసిన ఋణాలు వివాదస్పదమవుతాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** కోర్టు కేసులు ఓ కొల్కి వస్తాయి. నిపుణులతో కలసి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం అన్ని విధాల శ్రేయస్కరం.

**ధనుస్సు:** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**మకరం:** తొందరపాటు మాటలవల్ల సన్నిహితులను దూరం చేసుకునే సూచనలున్నాయి. సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** గృహ వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**మీనం:** పట్టుదలతో ముందుకు సాగి పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శిఖరాగ్ర చర్చలు

>> ప్రతినిధులు ఈ ద్వైపాక్షిక సమావేశాల్లో కొంత భాగానికి హాజరయ్యారు. అమెరికాలోకి ఫెంటానిల్ పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అడ్డుకోవడంలో సాధించిన పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడంలో కలిసికట్టుగా పనిచేయాలనే దానిపై ఇరువురు మాట్లాడుకున్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను కొనడాన్ని పెంచాలని చైనా ప్రెసిడెంట్‌కు ట్రంప్ సూచించారు అని వైట్‌హౌస్ ప్రకటించింది. గత వందేళ్లలో ఎన్నడూ చూడని పరివర్తన ప్రపంచవ్యాప్తంగా వేగవంతమవుతోంది. అంతర్జాతీయ పరిస్థితి అస్థిరంగా, అల్లకల్లోలంగా ఉంది. చైనా అమెరికా ఆర్థిక, వాణిజ్య సంబంధాలు పరస్పరం ప్రయోజనకరమైనవి. ఇరుపక్షాలకూ లాభదాయకమైనవి. ఆర్థికం, వాణిజ్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలు, శాంతిభద్రతలు వంటి రంగాలలో ఇరు దేశాలు పరస్పర మార్పిడి, సహకారాన్ని విస్తరించుకోవాలని నిర్ణయించారు. చైనాఅమెరికా సంబంధాలలో తైవాన్ సమస్య అత్యంత ముఖ్యమైన అంశం. దీన్ని సరిగ్గా పరిష్కరిస్తే ద్వైపాక్షిక సంబంధాలు సంపూర్ణ స్థిరత్వాన్ని పొందుతాయని లేకపోతే అమెరికా, చైనా మధ్య ఘర్షణలు, సంఘర్షణలు తలెత్తి, మొత్తం సంబంధాలు తీవ్ర ప్రమాదంలో పడతాయని ట్రంప్‌తో కలిసి బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ వేదికగా చేసిన ప్రసంగంలో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ హెచ్చరించారు. ట్రంప్, నేను చైనా అమెరికా సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ పరిణామాలపై లోతైన చర్చలు జరిపామని చైనాఅమెరికా సంబంధమే ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధం అని మేమిద్దరం విశ్వసిస్తున్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. పరస్పర సహకారం వల్ల చైనా, అమెరికా రెండూ లాభపడతాయి, ఘర్షణవల్ల రెండు దేశాలూ నష్టపోతాయి. మన రెండుదేశాలు ప్రపంచానికి మరింత శాంతి, శ్రేయస్సు, పురోగతిని తీసుకురావడానికి, వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనా అమెరికా బంధాన్ని నిర్మించుకోవడానికి నేను, ట్రంప్ అంగీకారానికి వచ్చామని జిన్‌పింగ్ పేర్కొన్నారు. చైనా జాతి గొప్ప పునరుజ్జీవనం, ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ దార్శనికత రెండూ కలిసి ముందుకు సాగగలవు. చైనా ప్రజలు, అమెరికా ప్రజలు ఇద్దరూ గొప్పవాళ్లే. మనం ఒకరికొకరు విజయం సాధించడంలో సహాయపడితే, యావత్ ప్రపంచ శ్రేయస్సును ముందుకు తీసుకెళ్లగలం' అని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ భవనంలోని గోల్డెన్ రూమ్‌లో విందు సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ భవనంలో ఉన్న గోల్డెన్ రూమ్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దంపతులకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారిక విందు ఇచ్చారు. ఈ విందులో అమెరికా విదేశాంగ మంత్రి మార్కోరూబియో, రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌లతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు ఎలాన్‌మస్క్, జెన్సన్ హువాంగ్, టిమ్‌కుక్ తదితరులు పాల్గొన్నారు.

మొనెల
గతి వారం బల్బ్ పై తెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 104 పేజీలు: 12 వెల: 6.50

ప్రధాని మోడీతో బ్రిక్స్ విదేశాంగమంత్రుల భేటీ
ఎపి పిజిఇసెట్ 2026 ఫలితాలు విడుదల
2లో

# 25 ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

రూ. రెండు లక్షల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు

తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్

విశాఖలో లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్

అగ్రిగోల్డ్ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ

మంత్రి మండలి కీలక నిర్ణయాలు



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ప్రధాని మోడీ పొదుపు చర్యల పిలుపుపై ఈ రోజు సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. దాదాపు నాలుగు గంటలు జరిగిన ఈ సమావేశంలో 40కిపైగా అజెండా అంశాలపై చర్చించారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎసిల టెంపరేచర్‌ను 24నుంచి 26మధ్యనడపాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించా

>>2

## నాదేశం.. నా బాధ్యత

పెద్ద ఎత్తున పొదుపు బాట

వారానికి ఒక రోజు నో వెహికల్ డే

పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గింపు

వర్క్ ఫ్రం హోంకు చర్యలు

కాన్వాయ్ వాహనాల సంఖ్య కుదింపు

కేబినెట్ కీలక నిర్ణయాలు

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** నాదేశం, నాబాధ్యత పేరుతో పొదుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.పశ్చిమాసియాలో నెలకున్న యుద్ధ సంక్షోభ పరిస్థితులు మనదేశంపైన నిర్దష్టంగా ప్రభావం చూపిస్తాయి.

>>2



## కేరళం సిఎంగా సతీశన్ ఎంపిక

రేస్ నుంచి తప్పుకొన్న వేణుగోపాల్, రమేశ్ చెన్నితల

పది రోజులుగా సాగుతున్న ఉత్కంఠకు తెర

కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ కూటమికి 102 సీట్లు వచ్చినా కాంగ్రెస్‌లో ఉన్న లుకలుకల కారణంగా సిఎం పదవి ఎంపికలో విపరీత జాప్యం జరిగింది. అయినా కూడా సిఎం పదవి చివరకు సతీశన్‌నే వరించింది. హైకమాండ్ విడి సతీశన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. దీనితో ఇప్పటివరకూ రేసులో ఉన్న రమేష్ చెన్నితల, ఎఐసిసి నాయకుడు కెసివేణుగోపాల్‌లు తప్పుకున్నట్లయింది. కేరళ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రతిపక్ష నేత విడి సతీశన్‌ను ఎంపిక చేస్తూ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. - వివరాలు '8'లో



## రెండు రోజుల్లో అండమాన్‌కు 'నైరుతి'

వడగాడ్పుల మధ్య చల్లటి కబురు చెప్పిన వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,మే 14:** అధికఉష్ణోగ్రతల కారణంగా ఎండలకు అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. రానున్న రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలకు వాతావరణం అనుకూలంగా ఉందని, మరో రెండ్రోజుల్లో నైరుతి రుతుపవనాలు అండమాన్‌ను తాకొచ్చని తెలిపింది. తుపాను వలయం సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల వరకు విస్తరించిందని, రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎండలు మండిపోతున్నాయి. కొన్నిచోట్ల అకాల వర్షాలు పడుతున్నప్పటికీ, కాసేపటికి లేదా మరుసటి రోజు ఎండలు తీవ్ర ప్రతాపం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు రోజుల్లో నైరుతీ రుతుపవనాలు రానున్నయని వాతావరణ శాఖ తెలిపింది. మే 16 నాటికి నైరుతి రుతు పవనాలు అండమాన్ నికోబార్ చేరుకోవచ్చని అంచనా వేసింది.

## పెరుగుతున్న వడగాడ్పులు

నంద్యాల జిల్లా సంజామలలో 43.3$^{0}$ నమోదు

**విజయవాడ మే 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాలులు మరోవైపు ఉరుములతో కూడిన పిడుగుపాటు వర్షాలు పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. గురువారం నంద్యాల జిల్లా సంజామలలో 43.3 డిగ్రీలు నమోదైందని తెలిపారు. అలాగే 28 జిల్లాలకు గాను 17 జిల్లాల పరిధిలోని 126 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం రాష్ట్రంలో 43.44 డిగ్రీలు మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. రేపు వడగాలులు వీచే అవకాశం ఉన్న మండలాలు అల్లూరి జిల్లా జికె వీధి మండలం, పోలవరం జిల్లా చింతూరు, గంగవరం, కూనవరం రంపచోడ వరం. కోనసిమ జిల్లా ఆత్రేయపురం, తూర్పుగోదావరి జిల్లా చాగల్లు, గోకవరం, కోరుకొండ, కొవ్వూరు, రాజమహేంద్రవరం అర్బన్ మరియు రూరల్, రాజానగరం, సీతానగరం, తాళ్లపూడి, ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్, బుక్కరాయ సముద్రం మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శనివారం 26 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు నైరుతి మరియు ఆను

>>2

## కృష్ణా ప్రాజెక్టులు వెలవెల

అడుగంటిన శ్రీశైలం, సాగర్

డెడ్ స్టోరేజీ చేరువలో జలాశయాలు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల జీవనాడి కృష్ణమ్మ విలవిలలాడుతోంది. ఎండలు మండిపోతుండటంతో ప్రాజెక్టుల్లో నీటిమట్టం రోజురోజుకూ పాతాళానికి పడిపోతోంది. అటు శ్రీశైలం, ఇటు నాగార్జున సాగర్ జలాశయాల్లో నీరు అడుగంటిపోవడంతో రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలు తప్పవన్న ఆందోళన మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టు దాదాపు ఖాళీ అవుతోంది. ఈ డ్యామ్ పూర్తి నీటి నిల్వ సామర్థం 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం 39.2 టీఎంసీలు మాత్రమే డ్యాంలో మిగిలి ఉన్నాయి. ప్రాజెక్టుకు సంబంధించి 810 అడుగుల వద్ద నీటిమట్టాన్ని డెడ్ స్టోరేజీగా పరిగణిస్తారు. అయితే ప్రస్తుతం నీటిమట్టం 817.7 అడుగుల దగ్గరే ఉంది. అంటే మరో 7 అడుగులు తగ్గితే నీటిని వినియోగించు

>>2

## రాష్ట్ర ఆదాయ వనరులు మరింత పెంచాలి

ఖనిజాలకు విలువ జోడింపుతో అదనపు ఆదాయం

పన్ను ఎగవేతను అరికట్టడానికి ఎఐ టూల్స్

సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టే ప్రయత్నాలను ముమ్మరం చేయడంతోపాటు... రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని... వీటి ద్వారా మరింత ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. శాఖల వారీగా ప్రభుత్వానికి సమకూరుతోన్న ఆదాయాలపై చర్చించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖల అధికారులకు సిఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సొంత ఆదాయాలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే...2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిఎస్టీ నుంచి రూ. 33,679 కోట్లు, గనులు శాఖ నుంచి రూ.10,300 కోట్లు, స్టాంపులురిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం మేర వృద్ధి నమోదైనట్టు చెప్పారు. 202627 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని దానికి అనుగుణంగా పని చేస్తున్నామని అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలి. పొరుగు రాష్ట్రాల ఆదాయాలను విశ్లేషించి మన రాష్ట్రంలోనూ సొంత ఆదాయం పెంపునకు కృషి చేయాలి. ప్రతీ ఆదాయార్జన శాఖ పూర్తి సామర్థంతో

>>2

## ఎపి, తెలంగాణ సహా 16 రాష్ట్రాల్లో 'సర్'




30 నుంచి దశలవారీగా ఓటర్ల జాబితాల సవరణలు

13 రాష్ట్రాలలో ఇప్పటికే 'సర్' పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే14:** కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-సర్)మూడో దశకు సంబంధించి కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. ఢిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ,మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హావేలి, డామన్ డయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది. ఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ)లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పని

>>2



గురువారం బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన డొనాల్డ్ ట్రంప్

## ట్రంప్, జిన్‌పింగ్ శిఖరాగ్ర చర్చలు

హర్ముజ్ జలసంధి సైనికీకరణకు వ్యతిరేకం

ఇరాన్ వద్ద అణ్వాయుధం అంగీకరించం

భేటీలో ఇద్దరు అగ్రనేతల ఏకాభిప్రాయం

**బీజింగ్, మే 14:** ఇరాన్‌కు ఎప్పటికీ అణ్వాయుధం ఉండకూడదనే అంశంపై అమెరికా, చైనా ఏకాభిప్రాయానికి వచ్చాయి. గురువారం చైనా రాజధాని బీజింగ్‌లో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భేటీలో ఈమేరకు ఇరుదేశాలు పరస్పర అంగీకారానికి వచ్చాయి. ప్రపంచ దేశాలకు ఇంధన వనరుల సరఫరా నిరాటంకంగా జరిగేందుకు హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. హర్మూజ్ జలసంధి మార్గంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, మరింత అమెరికన్ చమురును కొనేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తిని కనబర్చారు. హర్మూజ్ జలసంధి సైనికీకరణను, దాని వినియోగానికి సుంకాన్ని విధించే ఏ ప్రయత్నాన్నైనా వ్యతిరేకిస్తామని ట్రంప్‌నకు ఆయన స్పష్టం చేశారు. అమెరికన్ వ్యాపారాలకు చైనాలో మార్కెట్ అవకాశాలను విస్తరించడం సహా ఆర్థిక సహకారాన్ని పెంపొందించే మార్గాలపైనా వీరిద్దరు చర్చించారు. ట్రంప్, జిన్‌పింగ్ చర్చలపై గురువారం అమెరికా వైట్‌హౌస్ ఈ వివరాలతో ప్రకటన విడుదలచేసింది. అమెరికన్ వ్యాపారాలకు చైనాలో మార్కెట్ ప్రవేశాన్ని విస్తరించడం, అమెరికన్ పరిశ్రమలలో చైనా పెట్టుబడులను పెంచడం, ఇరుదేశాల ఆర్థిక సహకారాన్ని పెంపొందించే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. అనేక అతిపెద్ద అమెరికన్ కంపెనీల

>>2

## పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం

యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిఎం చంద్రబాబు నేడు శంకుస్థాపన



గురువారం బ్రాహ్మణపల్లి వద్ద సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు శుక్రవారం సిఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేస్తున్న సందర్భంగా గురువారం ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పూల నాగరాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆమడగూరు మండలంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో రక్షణ రంగానికి చెందిన యుద్ధ

>>2

## దేశమంతా పొదుపు మంత్రం!



గురువారం మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్ బైక్‌పై విధాన్‌భవన్‌కు వస్తున్న దృశ్యం

బైక్ ఎక్కిన మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

కాలినడకన సెక్రటేరియట్‌కు మంత్రి రాణె

ఢిల్లీలో రెండు రోజులు వర్క్ ఫ్రం హోం: సిఎం

**ముంబయి, మే 14:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన తన అధికారిక నివాసం నుంచి విధాన్ భవన్‌కు బైక్‌పై ప్రయాణించారు. ఇంధనాన్ని ఆదా చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ఫడ్నవీస్ ఈ విధంగా తన వంతు కార్యాచరణ అమలుచేసారు. గురువారం జరిగిన శాసనమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు, ఫడ్నవీస్ బిజెపి నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి బైక్‌పై వెళ్లారు. దాంతో ఫడ్నవీస్ భద్రతాసిబ్బంది కూడా ఆయనను బైక్‌లపై అనుసరించారు.

>>2

వార్త

క్షమించడం, క్షమాపణ పొందడం ఒకే నాణేనికి రెండు వైపులు. వాటి మధ్య సమన్వయం సాధించడమే ముఖ్యమైన కర్తవ్యం.

-ఇ. గిబ్బన్

# ప్రకృతితో చెలగాటాలొద్దు!

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపారప్రాణనష్టం, ఆస్తి నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకుదారి తీస్తున్నాయి. రుతుపవనాల గమనాన్ని కూడా మార్చివేస్తున్నాయి. అకాలవర్షాలతో జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానువుడి మనుగడే భవిష్యత్‌లో ప్రశ్నార్థకంగా మారుతుందని, ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లుపొడవడం దురదృష్టకరం. ప్రైవేట్ వ్యక్తులే కాదు అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులను, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయ గలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో దశాబ్ద కాలంలో భారత జనాభా 150కోట్లకు పైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టంచేసింది. ఇప్పటికే భారత్‌లో వేలాది ఎకరాల అడవీ భూములు మైదానాలుగా మారిపోయాయి. భారత్‌లో ప్రతిరోజూ దాదాపు మూడు వందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. బొగ్గుగనులు, ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. అడవులు తగ్గిపోయి ఆహారం దొరకక వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతున్నాయి. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంత నష్టంచేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారవర్గాలు విఫలమవుతున్నాయనేచెప్పొచ్చు. చట్టాలుచేసినా, నిబంధనలు విధించినా, ప్లాస్టిక్ వాడకాన్ని ఏమాత్రం అడ్డుకోలేకపోతున్నారు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతుంది. ఎన్ని చట్టాలుచేసినా, మరెందరిపై జరిమానా విధించినా, పెరుగుతున్న వాహనాల సంఖ్య రెట్టింపుస్థాయిలో కాలుష్యాన్ని పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలాంటి ప్రదేశాల్లో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. కాలుష్యాన్ని నియంత్రించలేక ఏకంగా ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన దురదృష్టపు పరిస్థితులు నెలకొంటున్నాయి. నీటికాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నది. పెరుగుతున్న మురికివాడల నుంచి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్దపెద్ద నదులనే మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకుగురయ్యే ప్రమాదం ఉందని ఏనాటినుంచో పర్యావరణ శాస్త్రవేత్తలుహెచ్చరిస్తూనే ఉన్నారు. ఇక సముద్రాల్లో చేస్తున్న ప్రయోగాలు కూడా ప్రకృతిని దెబ్బతీస్తున్నాయి. ఇలాప్రకృతితో మనిషి ఆటలాడుకుంటే అందుకు ప్రతీగా ప్రకృతి తీవ్రంగాస్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టికురవడం ఇటీవల పెరిగిపోతున్నది. అకాల వర్షాల గురించి చెప్పక్కర్లేదు. పిడుగులు, గాలివానలతో అతలాకుతలం చేస్తున్నాయి. ఇవి పోనుఉపద్రవాలు విరుచుకుపడుతున్నాయి. యేటా దాదాపు మూడువందల ఎనభైకి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతి, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నోదేశాల్లో గత రెండు, మూడేళ్లుగా వచ్చిన భూకంపాలు విలయాన్నే సృష్టించాయని చెప్పొచ్చు. సిరియాలో ఆ మధ్య వచ్చిన భూకంపం కారణంగా దాదాపుతొమ్మిది వేల మంది అసువులు బాశారు. ఆ తర్వాత మొరోకోలో వచ్చిన ప్రకంపనాలు దాదాపు నాలుగువేల మంది జీవితాలను సమాధి చేశాయి. పశ్చిమ ఆఫ్ఘనిస్థాన్‌లోవచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాల వార్తలు వింటూనేఉన్నాం. చెన్నై, ముంబాయి, కోల్‌కతా, పూణె, ఢిల్లీ లాంటి దాదాపు డెబ్బైనగరాలకు ఈ ప్రమాదం పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇక వరదలు, తుఫాన్లు, అకాల వర్షాలతో వ్యవ సాయరంగం కుదేలైపోతున్నది. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో విలయాలు తప్పవు.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



జి. ఇలియెట్

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### తమిళనాడు ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకోవాలి

తనకు ఓఎస్డీగా నియమించుకున్న ఒక జ్యోతిష్కుడిని , ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి అని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఈరోజు ఓఎస్డీ పదవినుండి , ఆజ్యోతిష్కుడిని తొలగించి, వేరొకరిని నియమించి నేను లౌకిక పాలననుఅందిస్తానని చెప్పడం అభినందనీయం. ఎందుకంటే జ్యోతిష్యం అశాస్త్రీయం. జ్యోతిష్యం చెప్పే వాడిని ప్రోత్సహించడం, అందునా తనకుఓఎస్డీగా నియమించుకోవడం కరెక్టు కాదు అనివెంటనే తొలగించాడు. ఐతే మన రాష్ట్రంలో అందుకు పూర్తిగా భిన్నమైన పరిస్థితి ఉంది. అశాస్త్రీయ బోధనలు చేసే చాగంటి కోటేశ్వరరావును సలహాదారునిగా పెట్టుకుంది. రాష్ట్రంలో దొంగబాబాలు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసం చేస్తుంటే, తన్నితరిమేసి భూములను స్వాధీనం చేసుకోవలసిన ప్రభుత్వం, వారికి సాష్టాంగపడడంసిగ్గుచేటు. ముఖ్యమంత్రులందరూ విజయ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి

ఏపిలో ఇటీవల వెలువడిన పదోతరగతి ఫలితాల్లో కొన్ని జిల్లాల్లో రాష్ట్ర స్థాయిలో చూస్తే ఉత్తీర్ణత శాతం తక్కువ ఉన్న చోట సంబంధిత కుటుంబాల్లో పిల్లల వెనుకబాటు ఉపాధ్యాయుల బోధనతృప్తిగా లేదనేఅభిప్రాయం ఉండొచ్చు. గానీ ఇది ఏ బడిఅయినా , తరగతి ఏదైనా విద్యార్థి వార్షిక ఫలితం కేవలం భోధనలోపం ఒక్కటే సరైన కారణంకాదు. అదేదిశల్లో బోధన విషయంలో కూడా ఉపాధ్యాయుల సంఖ్య, ఇతర వనరులు, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ సరిగాఉన్న ప్పుడువిద్యార్థి బాధ్యత, పట్టుదల, తల్లితండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటేనే ఉత్సాహంతో చదువు సాగి జిల్లాస్థాయిలో కూడా ఉత్తీర్ణత ఆ బడి విద్యార్థులు పొందవచ్చు

- బొల్లోజు మేఘనాదం విశాఖపట్నం

### చిరు వ్యాపారులను బతకనిద్దాం

ప్రధాన రోడ్లకు ఇరువైపున బ్రతుకుబండి పేరుతో జీవనం సాగించేచిరువ్యాపారులను కూడా సమాజంలో బ్రతకనిద్దాం. కొందరు అధికారులు ఇలాంటి వ్యాపారులను లక్ష్యంచేసుకుని నాణ్యతపేరుతో, ధరల పేరుతో ఇతరుల వ్యాపారంసజావుగా సాగడంకొరకు తరచూఇబ్బంది పెడుతూబ్రతుకుబండినిసాగనియ్యకుండా చేస్తున్నఘటనలెన్నో ఉన్నాయి. స్వేచ్ఛగాబ్రతుకుతున్నావాళ్లను బ్రతకనీద్దాం.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### మానవాళికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్

ఆధునిక ప్రపంచంలోప్లాస్టిక్ వినియోగం అనివార్యమైనప్పటికీ, అది 'సూక్ష్మప్లాస్టిక్'రూపంలో మానవాళికి పెనుముప్పుగా మారింది. ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం ఉండే ఈకణాలు గాలి, నీరు, ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ఉత్పత్తిఅవుతుండగా, అందులో గణనీయమైన భాగం వ్యర్థాలుగా మారి పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ప్లాస్టిక్ పునర్వినియోగం కేవలం 13 శాతంగానే ఉండటం ఆందోళనకరం. పెద్ద ప్లాస్టిక్ వస్తువులు ప్రకృతి ప్రభావంతో విచ్ఛిన్నమవ్వడం, కృత్రిమ వస్త్రాల వాడకం వంటి కారణాల వల్ల ఇవి వాతావరణంలో చేరుతున్నాయి. పరిశోధనల ప్రకారం, ఈ కణాలు మానవ రక్తం, ఊపిరితిత్తులు, మెదడులో కూడా కనిపిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### నీట్‌ని నీట్‌గా నిర్వహించాలి

జాతీయ స్థాయిలో ఎంబీబీస్‌తో సహా మరో పది కోర్సుల్లో చేరేందుకు ప్రవేశార్హత నిర్ణయించే నీట్ యూజీ పరీక్ష ఈ సంవత్సరం పరీక్షా పత్రం లీక్ అయిన కారణంగా రద్దు కావడం అభిశంసనీయం. 23లక్షలమంది విద్యార్థులు రెండున్నరలక్షల సీట్లకోసం పోటీపడిన ఈపరీక్ష ఉన్నపళంగా రద్దు కావడం, మళ్లీ రాయాల్సి రావడంవారికీ, వారి కుటుంబాలకూ ఆర్థికంగా, భావోద్వేగపరంగా ఎంతోభారం. దేశంలో వైద్య, ఇంజినీరింగ్ కోర్సులకు ఎంతో డిమాండ్. ఈపరిస్థితిని సొమ్ము చేసుకొనేలా ఇబ్బడిముబ్బడిగా కోచింగ్‌సెంటర్లు. విద్యార్థులపై తీవ్ర వత్తిడి, వారి కుటుంబాలకు ఆర్థిక భారం తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాసిన పరీక్ష కూడా రద్దు కావడం చెప్పలేనంత నష్టం. ఒక్క లోపమూ లేకుండా ఒక్క అనుమానమూ రాని విధంగా పరీక్ష పక్కాగా నిర్వహించడం గొప్ప. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పనిచేయాలి. నీట్‌ని నీట్‌గా నిర్వహించాలి.

- డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### నీటి కుంటలు అవసరం

తెలంగాణా చరిత్రకంగా చూసిన తెలంగాణలో నీటి కుంటలు చెరవులతో నిండిఉంది. ఉమ్మడిరాష్ట్రంలో చెరువులు కుంటాలలోపూడికతీయక నానాటికి నీటినిల్వసామర్థ్యం తగ్గి బావి బోర్ల మీద ఆధారపడడం పెరిగింది. ఉపాధి హామీలో చిన్న నీటిపారుదల వ్యవస్థ పునరుద్దరణ, సంప్రదాయా చెరువులు కుంటలను పునరుద్దరించి పూడిక తీసి ఆమట్టిని రైతులు పొలాలుచేలకలలోపోసుకోని ఉత్పత్తిని పెంచుకునే వీలుంటుంది.

-భారత అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# 'డెడికేటెడ్' నివేదికతో బిసిలకు న్యాయం జరిగేనా?

**డెడికేటెడ్ కమిషన్ సేకరించే డేటా, నివేదికలు, సిఫార్సులపై ప్రజలకు సామాజిక పర్యవేక్షణ హక్కుఉండాలి. కమిషన్ ప్రక్రియనుప్రజాస్వామ్య సోషల్ ఆడిటింగ్‌కు తెరవకపోతే, అది మళ్లీ పరిపాలనా గణాంకాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. సమాజం నుంచి వచ్చే విమర్శలు, అభ్యంతరాలు, ప్రత్యామ్నాయ గణాంకాలు, ఉపకులాల అనుభవాలు, తదితరం, ఇవన్నీ కమిషన్ అధ్యయనంలో భాగంకావాలి. లేదంటే కమిషన్‌లు ప్రజల జీవితాలను అధ్యయనం చేసే వేదికలుగా కాకుండా, ప్రభుత్వాలకు అవసరమైన నివేదికలు తయారు చేసే కార్యాలయాలుగానే మిగిలిపోతాయి. డెడికేటెడ్ కమిషన్ నిజంగా తన బాధ్యతను నిర్వర్తిస్తే అది కేవలం ఒక నివేదిక కాదు, చరిత్రపరంగా బయటకు నెట్టబడిన వర్గాలకు రాజకీయ స్వరం ఇచ్చే ప్రక్రియ అవుతుంది. లేదంటే అది మరో పరిపాలనా ప్రక్రియగానే మిగిలిపోతుంది.**

పాపని నాగరాజు

మన దేశంలో కుల వ్యవస్థ కేవలం ఒక సామాజిక విభజన కాదు, అది శతాబ్దాలుగా అధికారాన్ని, ఆస్తిని, విద్యను, అవకాశాలను కొద్ది వర్గాల చేతుల్లో కేంద్రీకరించిన నిర్మాణం. ఈనిర్మాణం వల్ల అనేక కులాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురయ్యాయి. ముఖ్యంగా బీసీలు కేవలం పేదరికానికే కాదు, అధికార నిర్మాణాల నుంచి వ్యవస్థీకృతంగా దూరం చేయబడటానికి కూడా గురయ్యారు. కుల వ్యవస్థలో కొన్ని వర్గాలకు పాలించే హక్కు దక్కగా, మరికొన్ని వర్గాలకు సేవ చేసే బాధ్యత మాత్రమే మిగిలింది. గ్రామ పాలన నుంచి శాసన వ్యవస్థ వరకు, విద్యాసంస్థల నుంచి ఉద్యోగ రంగాలవరకు సమాన అవకాశాలు అందని పరిస్థితి ఏర్పడింది. ఈ వెనుకబాటుతనం వ్యక్తిగత వైఫల్యం వల్ల కాదు, కుల ఆధిపత్యం చరిత్రపరంగా నిర్మించిన అసమాన వ్యవస్థ వల్ల ఏర్పడింది. అందుకే బీసీ రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం, కులగణన వంటి అంశాలు కేవలం ఎన్నికల నినాదాలు కాదు, అధికారంలో భాగస్వామ్యం కోసం జరుగుతున్న సామాజికరాజకీయ పోరాటాలుగా మారాయి. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం 'డెడికేటెడ్ కమిషన్' అనే అంశం ప్రాముఖ్యత పొందింది. సుప్రీంకోర్టు కూడా కేవలం జనాభా ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించకూడదని, రాజకీయంగా వెనుకబాటుతనంపై శాస్త్రీయ అధ్యయనం అవసరమని స్పష్టం చేసింది. 2010లో కె. కృష్ణమూర్తి కేసు, తరువాత వికాస్ కిషన్ రావ్ గవాలీ కేసుల్లో సుప్రీంకోర్టు స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ల విషయంలో 'ట్రిపుల్ టెస్ట్' విధానాన్ని తప్పనిసరి చేసింది. రాజకీయ వెనుకబాటుతనంపై ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ ద్వారా ఎంపిరికల్ డేటా సేకరించడం, ఆ డేటా ఆధారంగా మాత్రమే రిజర్వేషన్లు నిర్ణయించడం, మొత్తం రిజర్వేషన్ల సమతుల్యతను కాపాడడంవంటి నిబంధనలను కోర్టు స్పష్టం చేసింది. అంటే డెడికేటెడ్ కమిషన్ ఒకసాధారణ పరిపాలనా వ్యవస్థకాదు, అది రాజ్యాంగపరంగా అవసరమైన ప్రక్రియగా మారింది. ఈ కమిషన్ పని కేవలం ఎంత శాతం రిజర్వేషన్ ఇవ్వాలి?' అని చెప్పడం కాదు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, జెడ్పీలు, కార్పొరేషన్లలో బీసీల అసలు ప్రాతినిధ్యం ఎంత ఉంది? అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు దక్కుతున్నాయా? లేక కొద్దివర్గాలకే అధికార భాగస్వామ్యం పరిమితమవుతోందా? అనే అంశాలను పరిశీలించాలి. అలాగే డెడికేటెడ్ కమిషన్ నేరుగా రిజర్వేషన్ శాతాన్ని ప్రకటించే సంస్థ కాదు. కానీ ఎంత శాతం రిజర్వేషన్‌కు శాస్త్రీయ, న్యాయపరమైన ఆధారం ఉందో ప్రభుత్వానికి సూచించే కీలక వ్యవస్థ. కమిషన్ ఇచ్చే ఎంపిరికల్ డేటా, రాజకీయ వెనుకబాటుతనం పై అధ్యయనాల ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్ శాతాన్ని నిర్ణయిస్తుంది. తరువాత అది రాజ్యాంగబద్ధమా కాదా అనే అంశాన్ని న్యాయస్థానాలు పరిశీలిస్తాయి. అంటే ఈ కమిషన్ పని కేవలం సంఖ్యలు చెప్పడం కాదు, అధికార నిర్మాణంలో ఎవరు బయట ఉన్నారు? ఎందుకు బయట ఉన్నారు? అనే చారిత్రక ప్రశ్నలకు ఆధారాలతో సమాధానం వెతకడం. ఇక్కడ ఒక ముఖ్యమైన అంశాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. కులగణన, ఎంపిరికల్ డేటా రెండూ ఒకటి కావు. కులగణన జనాభా లెక్కలను తెలియజేస్తే, డెడికేటెడ్ కమిషన్ పరిశీలించాల్సింది రాజకీయ వెనుకబాటుతనం. అంటే జనాభాలో పెద్ద వాటా ఉన్న వర్గాలకు స్థానిక సంస్థల్లో, అధికార నిర్మాణాల్లో నిజంగా ఎంత ప్రాతినిధ్యం దక్కుతోంది? ఎంతమంది ఎన్నికైవస్తున్నారు? ఏ వర్గాలు నిరంతరం బయటే మిగిలిపోతున్నాయి? అనే వ్యత్యాసాన్ని అధ్యయనం చేయడమే కమిషన్ అసలు బాధ్యత.




ఎందుకంటే సంఖ్యల్లో ఎక్కువగా ఉండటం, అధికారంలో ఎక్కువగా ఉండటానికి సమానం కాదు. అనేక సందర్భాల్లో జనాభాలో పెద్ద వర్గాలే రాజకీయంగా అంచులకు నెట్టబడి ఉండవచ్చు. అలాగే బీసీ వర్గాల అంతర్గత అసమానతలను కూడా ఈ కమిషన్ లోతుగా పరిశీలించాల్సి ఉంటుంది. ఏబీసీడీ వర్గీకరణ ఉన్నప్పటికీ, రాజకీయ అధికారంలో మాత్రం కొన్ని నిర్దిష్టకులాలే ఆధిపత్యం కొనసాగిస్తున్నాయనే విమర్శ ఉంది. ఒకవైపు బీసీల పేరుతో రిజర్వేషన్లు కొనసాగుతున్నా, మరోవైపు కొన్ని ఉపకులాలు నిరంతరంరాజకీయ అవకాశా లకు దూరంగానే మిగిలిపోతున్నాయనే ప్రశ్నను డెడికేటెడ్ కమిషన్ నిజాయితీగా పరిశీలించాలి. కానీ వాస్తవ పరిస్థితిని చూస్తే అనేక రాష్ట్రాల్లో ఈ కమిషన్లు ప్రజాస్వామ్య అధ్య యన వేదికల్లా కాకుండా, ప్రభుత్వ నిర్ణయాలకు న్యాయ బద్ధత కల్పించే పరిపాలనా యంత్రాంగాలుగా మారుతున్నా యనే విమర్శ ఉంది. పూర్తిస్థాయి కులగణన లేకుండా అంచ నాలతో నివేదికలు ఇవ్వడం, ప్రజలకుపూర్తి డేటా అందు బాటులో లేకపోవడం, ఉపకులాల మధ్య అసమానతలను లోతుగా పరిశీలించకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నా యి. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు దిశగా ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ కూడా ఇదే చర్చకు కేంద్రంగా మారింది. ఈ నిర్ణయం బీసీ వర్గాల్లో ఆశలు పెంచినా, కమిషన్ ఉపయోగించిన గణాంకాలు ఎంత పారదర్శకంగా ఉన్నాయి? పూర్తి స్థాయి కులగణన లేకుండా రాజకీయ వెనుకబాటుతనాన్ని ఎలా అంచనా వేశారు? అన్ని బీసీ ఉపకులాల పరిస్థితిని సమానంగా పరిశీలించారా? వంటి ప్రశ్నలు వచ్చాయి. తరువాత ఈ అంశం న్యాయపరమైన వివాదాలకు వెళ్లడం ద్వారా ఒక విషయం స్పష్టమైంది అదేమంటే, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కేవలం ఎన్నికల హామీ కాదు, దానికి విశ్వసనీయ గణాంకాలు, పారదర్శక అధ్యయనం, ప్రజల విశ్వాసం అవసరం. తెలంగాణ అనుభవం మరో ప్రమాదకరమైన వాస్తవాన్ని కూడా చూపించింది. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిషన్లముందు అనేక బీసీసంఘాలు, కొంత మేధావివర్గం స్వతంత్ర సామాజిక దృక్పథంతో కాకుండా, పాలకులు కోరుకున్న పరిమితుల లోనే వ్యవహరించాయనే విమర్శలు వచ్చాయి. కొంత నాయకత్వం సమాజం వాస్తవ సమస్యలను బలంగా ముందుకు తేవడం కన్నా, అధికారవ్యవస్థకు అనుకూలంగా వ్యవహరించిందనే అసంతృప్తి బీసీ వర్గాల్లో వ్యక్తమైంది. తెలంగాణ అనుభవం మరో రాజకీయ వాస్తవాన్ని కూడా గుర్తు చేస్తోంది. పాలకవర్గాలు కేవలం కమిషన్ల ద్వారా మాత్రమే కాదు, ఉద్యమ భాష, చర్చల దిశ, మేధావుల పాత్ర, సంఘాల ప్రాధాన్యతలను కూడా ప్రభావితం చేసే ప్రయత్నంచేస్తాయి. అనేక బీసీ సంఘాలు, మేధావులు, ఆలోచనాపరులు స్వతంత్ర సామాజిక ఒత్తిడిని నిర్మించేస్థానం నుంచి క్రమంగా ప్రభుత్వ అనుకూలచర్చల పరిధిలోకి వెళ్లిపోయారనే విమర్శలు కూడా వచ్చాయి. ఎక్కడ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి? ఎక్కడ ప్రశ్నలను నియంత్రించాలి? ఎక్కడ ప్రజలను రోడ్లపైకి తీసుకురావాలి? ఎక్కడ చర్చలను పరిమితం చేయాలి? అనే అంశాల్లో అధికార రాజకీయాలు ఎలా పని చేస్తాయో తెలంగాణ అనుభవం ఒక గుణపాఠంలా నిలుస్తోంది. ఇదేపరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం కాకుండా ఉండాలంటే బీసీ ఉద్యమాలు తమ స్వతంత్ర రాజకీయ దిశను కాపాడుకోవాలి. కమిషన్ పనితీరులో ప్రభుత్వ పారదర్శకత ఎంత ముఖ్యమో, బీసీసంఘాలు, మేధావుల నిబద్ధత కూడా అంతే ముఖ్యమైనది. డెడికేటెడ్ కమిషన్ సేకరించే డేటా, నివేదికలు, సిఫార్సులపై ప్రజలకు సామాజిక పర్యవేక్షణ హక్కుఉండాలి. కమిషన్ ప్రక్రియనుప్రజాస్వామ్య సోషల్ ఆడిటింగ్‌కు తెరవకపోతే, అది మళ్లీ పరిపాలనా గణాంకాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. సమాజం నుంచి వచ్చే విమర్శలు, అభ్యంతరాలు, ప్రత్యామ్నాయ గణాంకాలు, ఉపకులాల అనుభవాలు, తదితరం, ఇవన్నీ కమిషన్ అధ్యయనంలో భాగంకావాలి. లేదంటే కమిషన్‌లు ప్రజల జీవితాలను అధ్యయనం చేసే వేదికలుగా కాకుండా, ప్రభుత్వాలకు అవసరమైన నివేదికలు తయారు చేసే కార్యాలయాలుగానే మిగిలిపోతాయి. డెడికేటెడ్ కమిషన్ నిజంగా తన బాధ్యతను నిర్వర్తిస్తే అది కేవలం ఒక నివేదిక కాదు, చరిత్రపరంగా బయటకు నెట్టబడిన వర్గాలకు రాజకీయ స్వరం ఇచ్చే ప్రక్రియ అవుతుంది. లేదంటే అది మరో పరిపాలనా ప్రక్రియగానే మిగిలిపోతుంది. ●

# సినిమా గ్లామర్‌తో పొలిటికల్ పవర్!

మర్రాపు వసుంధరా దేవి

దక్షిణాది రాజకీయ యవనికపై ఒక కొత్త ధ్రువతార ఉదయించింది. వెండితెరపై దళపతిగా కోట్లాది మంది నీరాజనాలు అందుకున్న విజయ్, ఇప్పుడు తమిళగ వెట్రి కళగం (టివికె) సారథిగా చెన్నై సెయింట్ జార్జ్ కోటపై జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం భారత రాజకీయ చరిత్రలో మరో అద్భుత ఘట్టం. గ్లామర్ గెలుపుగా మారడం దక్షిణాదికి కొత్త కాకపోయినా, ఈ ప్రయాణం వెనుక ఉన్న పోరాటం, గతంలో సినీ రంగం నుండి వచ్చి విఫలమైన నేతల నీడలు, మారుతున్న వారసత్వ రాజకీయాల పోకడలు ఈ విజయాన్ని మరింత అర్థవంతం చేస్తున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రను ఒకసారి సింహావలోకనం చేస్తే, 1977లో ఎంజీఆర్ సాధించిన విజయం ఒక పాఠం వంటిది. అప్పట్లో ఎంజీఆర్ నేతృత్వంలోని ఏఐఏడీఎంకే.. సీపీఎం, ఏఐఎఫ్బీ, ముస్లిం లీగ్ వంటి పార్టీలతో ప్రీపోల్ అలయన్స్ (ముందస్తుపొత్తు) కుదుర్చుకొని ఎన్నికల బరిలోకి దిగింది. ఆనాడు ఎంజీఆర్ చరిష్మా ఎంతలా పనిచేసిందంటే, పొత్తులు ఉన్నప్పటికీ ఏఐఏడీఎంకే ఒంటరిగానే స్పష్టమైన మెజారిటీ సాధించి స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సరిగ్గా ఐదు దశాబ్దాల తర్వాత, నేడు విజయ్ కూడా అదే తరహాలో సినిమా గ్లామర్తో రాజకీయాల్లోకి వచ్చినా, ప్రయాణం కొంత భిన్నంగా సాగింది. ఒంటరిగా పోటీచేసి ఎన్నికల్లో మెజారిటీకి కూతవేటుదూరంలో నిలబడిన విజయ్ మారుతున్న రాజకీయ పరిణామాలకు అనుగుణంగా కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకేలతో పోస్ట్‌పోల్ అలయన్స్ (ఎన్నికల తర్వాతి పొత్తు) కుదుర్చుకొని అధికార పగ్గాలు చేపట్టడం ఒక సరికొత్త వ్యూహం. నిజానికి తమిళనాడు రాజకీయాల్లో సినీ ప్రభావం ఎంజీఆర్‌తోనే మొదలుకా లేదు. ఆయనకు ప్రత్యర్థి అయిన కరుణానిధి సైతం అద్భుతమైన సినీ రచయితగా, తన కలం బలంతోనే ద్రవిడ సిద్ధాంతాలనుప్రజల్లోకి తీసుకెళ్లి ఐదుసార్లు ముఖ్యమంత్రి కాగలిగారు. దక్షిణాదిలో సినీ గ్లామర్ పొలిటికల్ పవర్గా మారిన తీరుకుఎన్టీఆర్ ప్రస్థానం ఒకనిలువుటద్దం. 1982లో తెలుగుదేశం ఆవిర్భావం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనేకాక జాతీయ స్థాయిలోనూ భూకంపం సృష్టించింది. కేవలం 9నెలల్లోనే అధికారంలోకి రావడమే కాకుండా, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతూ నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక భూమిక పోషించి, ప్రాంతీయ పార్టీలన్నీ ఏకమై కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలవని ఎన్టీఆర్ నిరూపించారు. ఆయన చూపిన ఆ బాటలోనే తర్వాతి కాలంలో జయలలిత సైతం జాతీయ రాజకీయాలను శాసించగలిగారు. జయలలిత కేవలం నటిగా మాత్రమే కాకుండా, ఆంగ్ల భాషపై తనకున్న అద్భుతమైన పట్టుతో రాజ్యసభలో చేసిన ప్రసంగాలు జాతీయ నాయకులను సైతం ఆకర్షించేవి. ఈగ్లామర్ రాజకీయం కేవలం నటులకే పరిమితం కాలేదు. సినీ రంగానికున్న ప్రజాకర్షణ శక్తిని గుర్తించి, రాజకీయ వారసులు సైతం వెండితెరనే తమతొలి వేదికగా ఎంచుకుంటున్నారు. కర్ణాటక మాజీ ప్రధాని దేవెగౌడ మనుమడు నిఖిల్ కుమారస్వామి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధిస్టాలిన్ వంటి వారు సినిమాలద్వారా ప్రజలకు చేరువయ్యే ప్రయత్నంచేయడం ఈగ్లామర్ ప్రభావానికి నిలువుటద్దం. అయితే, వెండితెర ఇమేజ్ ఉంటేచాలు అధికారం దక్కుతుందనేభ్రమను గతంలో అనేక ఉదాహరణలు పటాపంచలు చేశాయి. తమిళనాడులో విజయకాంత్, కమలహాసన్ వంటి వారు ఎదుర్కొన్న ఒడిదుడుకులు నేటికీ చర్చనీయాంశమే. ఈ వైఫల్యాల మధ్య జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కింగ్ మేకర్గా ఎదగడం, ఉపముఖ్యమంత్రి కావడం ఒక కొత్త మలుపు. మరోవైపు, కేరళలో సినీగ్లామర్ రాజకీయం ఇప్పటికీ ప్రభావం చూపకపోవడం గమనార్హం. అక్కడ ఓటర్లు సెలబ్రిటీల కంటే సిద్ధాంతాలకే పెద్దపీట వేస్తారు. దీన్నిబట్టి అర్థమయ్యేదేమిటంటే రాజకీయాల్లోకి సినీ గ్లామర్‌తోనే వచ్చినా, ప్రజాప్రయోజనాలకు చిత్తశుద్ధితో కృషిచేసిన వారుమాత్రమే నిలదొక్కుకుంటారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, జయలలిత వంటి వారు ప్రజాహితమైన పథకాలను రూపొందించి, రాజకీయ వ్యూహాలను వంటబట్టించుకున్నారు కాబట్టే పది కాలాలపాటు ప్రజాదరణ పొందగలిగారు. విజయ్ విజయం ఈ నేపథ్యాలన్నింటినీ దాటుకుని వచ్చింది. తన అభిమాన సంఘాలను ఒక క్రమశిక్షణ కలిగిన రాజకీయ దళంగా మార్చడం విజయ్ సాధించిన అతిపెద్ద విజయం. ●

# మన తెలుగు మనకే పరాయి అవుతోందా?

తిప్పర్తి శ్రీనివాస్

దేశభాషలందు తెలుగు లెస్స' అని గర్వంగా చెప్పుకునే తెలుగు సమాజం నేడు ఒక చేదు నిజాన్ని ఎదుర్కొంటోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పదో తరగతి ఫలితాలు వెలువడిన ప్రతిసారి గణితం, సైన్స్ వంటి కఠినమైన సబ్జెక్టుల కంటే తెలుగులోనే ఎక్కువ మంది విద్యార్థులు విఫలమవుతున్న దృశ్యం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి తప్పిన విద్యార్థుల్లో దాదాపు 41.3 శాతం మంది కేవలం తెలుగులోనే తడబడ్డారంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో అర్థమవుతుంది. తెలంగాణలోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపించడం మరింత కలవరపెడుతోంది. ఇది కేవలం పరీక్షల మార్కుల సమస్యకాదు. ఇది ఒక భాష, ఒక సంస్కృతి, ఒక జాతి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. మాతృభాషపై పిల్లలకు పట్టు తగ్గిపోవడం అంటే వారి ఆలోచనా విధానం, భావ వ్యక్తీకరణ, సంస్కృతి మూలాలపై ప్రభావం పడటమే. తెలుగు నేలపై తెలుగు భాషే క్రమంగా పరాయి అవుతుందా అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి ఆంగ్ల మాధ్యమంపై పెరిగిన మోజు. నేటి తల్లిదండ్రుల్లో చాలామంది పిల్లల భవిష్యత్తు పూర్తిగా ఇంగ్లీష్‌పైనే ఆధారపడి ఉందని నమ్ముతున్నారు. అందుకే చిన్నప్పటి నుంచే పిల్లలను ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇంట్లో కూడా తెలుగుకు బదులుగా ఇంగ్లీష్ మాట్లాడాలని ప్రోత్సహించడం వల్ల పిల్లలకు మాతృభాషతో సహజ అనుబంధం తగ్గిపోతోంది. మరోవైపు విద్యావ్యవస్థలో కూడా తెలుగు బోధనకు ప్రాధాన్యం తగ్గుతోంది. అనేక పాఠశాలల్లో తెలుగును కేవలం పరీక్ష కోసం చదివే ఒక సబ్జెక్టుగా మాత్రమే చూస్తున్నారు. భాషపై ప్రేమ పెంచేలా బోధన జరగడం తగ్గిపోయింది. పద్యాల సౌందర్యం, కథలలోతు, తెలుగు సాహిత్యంలో ఉన్న మానవీయ విలువలు విద్యార్థుల మనసులను తాకే విధంగా బోధించే పరిస్థితులు క్రమంగా కనుమరుగవుతున్నాయి. డిజిటల్ యుగం ప్రభావం కూడా ఈ పరిస్థితిని మరింత తీవ్రమైంది చేసింది. పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, వెబ్ సిరీస్‌లు, వీడియో గేమ్‌లతో గడుపుతున్నారు. అందులో ఎక్కువ కంటెంట్ ఇంగ్లీష్ లేదా హిందీలో ఉండటంతో తెలుగు చదివే అలవాటు తగ్గిపోతోంది. ఒకప్పుడుఇంటింటా కనిపించిన చందమామ, బాలమిత్ర, వార పత్రికలు ఇప్పుడు పిల్లల చేతుల్లో కనిపించడం అరుదైపోయింది. మాతృభాష అనేది కేవలం సంభాషణ సాధనం



మాత్రమే కాదు. అది మన సంస్కృతి, భావోద్వేగాలు, సంప్రదాయాల నిలయం. పిల్లలు తమ మాతృభాషలో బలంగా ఉంటేనే ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత మెరుగుపడుతుందని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు కూడా తమ మాతృభాషలకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. జపాన్, చైనా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు తమ భాషలద్వారానే సాంకేతికంగా ఎదిగాయి. కానీ మనం మాత్రం ఇంగ్లీష్ లేకుంటే భవిష్యత్తే లేదన్న భావనలో మునిగిపోతున్నాం. తెలుగు భాషపై పట్టు కోల్పోతున్న విద్యార్థులు క్రమంగా తెలుగు సాహిత్యం నుంచి కూడా దూరమవుతున్నారు. గురజాడ, శ్రీశ్రీ, విశ్వనాథ, సినారె, దాశరథి వంటి మహా కవుల ఆలోచనలను ఆస్వాదించే అవకాశాన్ని కోల్పోతున్నారు. భాషను కోల్పోవడం అంటే చరిత్రను, మూలాలను కోల్పోవడమే. ఈ పరిస్థితిని మార్చడం అసాధ్యం కాదు. కానీ అందుకు కుటుంబం, పాఠశాల, ప్రభుత్వం, సమాజం అందరూ కలిసి కృషి చేయాలి. మార్పుమొదట ఇంటినుంచే ప్రారంభంకావాలి. తల్లిదండ్రులు పిల్లలతో తెలుగులోమాట్లాడాలి. తెలుగు కథలు చెప్పాలి. పుస్తకాలు చదివే అలవాటు పెంచాలి. భాషపై గౌరవం ఇంట్లోనే పెరుగుతుంది. పాఠశాలల్లో తెలుగు బోధనను మరింత ఆసక్తికరంగా మార్చాలి. కథా వేదికలు, పద్యపఠనాలు, వ్యాసరచన పోటీలు, నాటికలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో భాషపై మమకారం పెంచాలి. తెలుగు ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ ఇవ్వాలి. ప్రభుత్వం కూడా మాతృభాష పరిరక్షణపై స్పష్టమైన విధానాలు అమలు చేయాలి. తెలుగు భాషలో డిజిటల్ కంటెంట్‌ను పెంచాలి. పిల్లలకు నచ్చే యానిమేషన్‌లు, యాప్‌లు, ఈబుక్స్, ఆడియో కథలు అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజా వ్యవహారాల్లో తెలుగుకు మరింత ప్రాధాన్యం కల్పించాలి. మీడియా కూడా తన బాధ్యతను గుర్తించాలి. టెలివిజన్, యూట్యూబ్, సోషల్ మీడియా వేదికల్లో నాణ్యమైన తెలుగు కార్యక్రమాలు పెరగాలి. తెలుగు మాట్లాడితే వెనుకబాటు అనే అపోహను సమాజం పూర్తిగా తొలగించాలి. ఒక భాష చనిపోవడం అంటే కేవలం కొన్ని పదాలు మాయమవడం కాదు. ఒక జాతి ఆత్మ నిశ్శబ్దం కావడం. తెలుగు వంటి సుసంపన్నమైన భాష మన చేతుల్లోనే బలహీనపడటం నిజంగా బాధాకరం. పదో తరగతి ఫలితాలు మనకు ఒక హెచ్చరిక గంటలా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మేలుకోకపోతే రాబోయే తరాలు తెలుగును కేవలం ఒక సబ్జెక్టుగా మాత్రమే చూసే ప్రమాదం ఉంది. ఇంగ్లీష్‌ను నేర్చుకోవడం అవసరం. కానీ మాతృభాషను మరిచిపోవడం అభివృద్ధి కాదు. ప్రపంచంతో పోటీ పడే సామర్థ్యాన్ని ఇంగ్లీష్ ఇస్తే, మనసుకు మూలాలు ఇచ్చేది మాత్రం మాతృభాషే. తెలుగు బతికితేనే తెలుగు సంస్కృతి బతుకుతుంది. తెలుగు నిలిస్తేనే మన ఆత్మగౌరవం నిలుస్తుంది. అందుకే ప్రతి తెలుగు మనిషి తనలో తాను ఒక ప్రశ్న వేసుకోవాలి. మన పిల్లలకు ఆస్తులు ఇస్తున్నాం, కానీ అమ్మ భాషను అందిస్తున్నామా? అని. ●

# గుంటూరు వార్త

## నగరంలోని ప్రతీ డ్రైన్లలో పూడిక తీత పనులు
# నూరు శాతం పూర్తి చేయాలి
### నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మే 14,ప్రభాత వార్త :** గుంటూరు నగరంలోని అన్ని ప్రధాన డ్రైన్లలో, అంతర్గత రోడ్లలోని డ్రైన్లలోని సిల్ట్ తొలగింపు పనులు ఈ నెలాఖరు నాటికి నూరు శాతం పూర్తి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో



సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభం కాలేదని, సదరు ప్రాంతాలలో వెంటనే పనులను ప్రారంభించాలని, అలాగే సిల్ట్ తొలగింపు పనులు ప్రాంభమైన డివిజన్లలో కాలువల్లో సిల్ట్ తీసిన అనంతరం, వెంటనే సదరు ప్రాంతం నుండి సిల్ట్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. సిల్ట్ తొలగింపు పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు అదనపు వర్క్స్ ను ఏర్పాటు చేసుకొని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో త్రాగు నీటి సరఫరా జరుగు సమయంలో కార్యదర్శులు నూరు శాతం తప్పనిసరిగా శ్యాంపిల్స్ సేకరించాలని, ఏఈలు కూడా త్రాగునీటి సరఫరా సమయంలో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. త్రాగునీటి శాంపిల్స్ సేకరించని వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులను అగ్రిమెంట్ స్టేజ్, టెక్నికల్ శాంక్షన్, అగ్రిమెంట్, డిజిటల్ ఎం.బుక్ లు పూర్తి చేసి శనివారం లోపు



ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలోపే నగరంలోని అన్ని అవుట్ ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు నూరు శాతం పిన్ పాయింట్ గా పూర్తి చేయాలన్నారు.నగరంలో ఇంకా కొన్ని డివిజన్లలో నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయాలన్నారు. వార్డ్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, ఈఈలు సుందరరామిరెడ్డి, వేణు, విష్ణు, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు,మే14,ప్రభాతవార్త** :గుంటూరు విద్యానగర్ 1వ లైన్ నందు నిర్వహించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 31వ హనుమాన్ జయంతి మహోత్సవములకు గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్య టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి



ఆశీర్వదించారు. అలాగే మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఆలయ ఉత్సవాలు సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,కొల్లి అనిల్ కుమార్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతకు మూడేళ్లు జైలు శిక్ష
### రేపల్లె కేసులో గుంటూరు కోర్టు సంచలన తీర్పు

**బాపట్ల.మే14.ప్రభాతవార్త ప్రతినిధి:** గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై బాపట్ల జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా, గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన ఓ ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష పడేలా చేసి, నేరస్థుల్లో వణుకు పుట్టించారు. పదేళ్ల క్రితం నమోదైన కేసులో పకడ్బందీగా సాక్ష్యాధారాలు సమర్పించి ముద్దాయికి శిక్ష పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం విజయం సాధించింది.పోలీసుల కథనం ప్రకారం.. 2015 ఫిబ్రవరి 23న రేపల్లె పట్టణంలోని గుడి కాయలంక వంతెన వద్ద అప్పటి ఇన్స్పెక్టర్ యు. నాగరాజు తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో ఆటోలో రెండు కేజీల గంజాయిని తరలిస్తున్న గుంటూరుకు చెందిన మద్దు రామకృష్ణయ్య (అలియాస్ కృష్ణ, విజయ్) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ సమక్షంలో విచారణ జరిపి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు గుంటూరు ప్రథమ అదనపు జిల్లా న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రేపల్లె ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ కేసు ట్రైల్‌ను నిశితంగా పర్యవేక్షించారు. కోర్టు కానిస్టేబుల్ ఎన్. కిషోర్ సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టగా, పీపీ ఎస్. అశోక వాణి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. పోలీసుల సమర్పించిన భౌతిక సాక్ష్యాలు, నిపుణుల నివేదికలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి



వి.ఏ.ఎల్. సత్యవతి, నిందితుడు రామకృష్ణయ్యకు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చారు.డ్రగ్స్ విషయంలో జీరో టాలరెన్స్ ఎస్పీ హెచ్చరిక:తీర్పు అనంతరం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. జిల్లాలో కోర్టు మానిటరింగ్ విధానం ద్వారా పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. గంజాయి, మహిళా సంబంధిత నేరాల్లో నేరస్థులు తప్పించుకోకుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి రవాణాపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అలరించిన పల్నాటి యుద్ధ పౌరాణిక పద్యనాటకం

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త :** కళాంజలి కళాసమితి అధ్యక్షులు కళారత్న డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద కళాంజలి కళావేదికపై హనుమత్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ వారి సౌజన్యంతో రెండురోజులపాటు నిర్వహిస్తున్న నాటకోత్సవాలు ముగింపుగా రెండోరోజు ఈహా కళానికేతన్ మరియు మమతా నాటక గురుకుల నాట్యమండలి వారు సమర్పించిన పల్నాటి యుద్ధం పద్యనాటకం కళాభిమానులను



అలరించింది. బ్రహ్మనాయుడుగా షేక్ లాల్ అహ్మద్, నలగామరాజుగా ఎస్.పుల్లారెడ్డి, మలిదేవరాజు జి.నాగభూషణం,నరసింగరాజు జి.హనుమంత రావు,అలరాజుగా ఎం.మరియ దాసు, బాలచంద్రుడిగా మస్తాన్‌వలి, కన్నమదాస్‌గా నరసింహారావు ,కొమ్మరాజుగా వరమూరి మురళీ, వీరమల్లుగా గురునాథం,నాయకురాలిగా సాదా వీరమణి,మంచాలగా ఎం.అశ్వని పౌరాణిక పద్యాలతో సందేశాత్మకంగా చక్కటి ప్రదర్శన చేసి అభిమానులను అలరించారు.వీరికి హార్మోనియంపై వినాయకరాజు,డోలక్‌పై ఎం.ప్రసాద్,క్లారినెట్‌పై డి రమేష్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.కళాంజలి కళాసమితి పురస్కారాల్లో భాగంగా కలరంగ పురస్కారం కొండవీడు కళాపరిషత్ అధ్యక్షులు,కట్ట శ్రీనివాసరావుకు, రంగస్థల మరియు బుల్లితెర పురస్కారం రచయిత,నటులు,దర్శకులు ఉదయ్ భాగవతులకు, సేవారంగం పురస్కారం డాక్టర్ బి.వెంకటేశ్వరరావుకు అధ్యక్షులు ఎన్‌టిఆర్ కళాపరిషత్ కాట్రగడ్డ రామకృష్ణకు రంగస్థల పురస్కారంతో సంస్థ అధ్యక్షులు, అతిథులు ఘనంగా సత్కరించారు.

# గుంటూరును రోల్ మోడల్‌గా మారుస్తాం

**-18 నెలల కాలంలో ఎన్నడూ లేని అభివృద్ధిని సాధించాం**
**- తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం**
**-ప్రతి కార్యకర్తకు తెదేపాలో గుర్తింపు**

**గుంటూరు తూర్పు నియోజకవర్గ మహానాడులో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని,ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మే 14,ప్రభాతవార్త :** టీడీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని ప్రతి వ్యక్తి హృదయ స్పందన అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకర్గానికి సంబంధించి మహానాడు కార్యక్రమం స్థానిక శ్రీ కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 40,45 సంవత్సరాలుగా దేశంలో నిలకడగా కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని



తెలిపారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు దేశంలో వస్తున్న పెట్టుబడుల్లో దాదాపు 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం గర్వకారణమని అన్నారు. కార్యకర్తలు పదవులు, గుర్తింపు కోరుకోవడం సహజమని, అభివృద్ధి ప్రయోజనం ప్రతి కార్యకర్త కుటుంబానికీ చేరుతుందని తెలిపారు. కార్యకర్తలకు అవసరమైనప్పుడు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. గుంటూరులోనూ రాబోయే రోజుల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని, గుంటూరును అమెరికాలోని ఒక ఆధునిక నగరంలా తీర్చిదిద్దాలనేదే లక్ష్యమని తెలిపారు.ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ తో సూపర్ హిట్ కొట్టాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ వంటి పథకాలు ప్రజల జీవన స్థితిగతులను మార్చే కార్యక్రమాలుగా నిలిచాయన్నారు. వందల కోట్ల రూపాయలతో వీధివీధికీ అభివృద్ధి తోరణాలు కట్టామని, మురుగుతో ముక్కు మూసుకునే కాలనీలను సైతం అద్దంలా మార్చామని తెలిపారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో నందివెలుగు బ్రిడ్జిని పూర్తి చేస్తున్నామని, పీపీపీ మోడ్ లో మానస సరోవరాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. చిన్నపాటి వర్షానికే లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్న పరిస్థితుల్లో మొండిగేటు వద్ద వెంట్ విస్తీర్ణం పెంచేందుకురూ.8 కోట్లతో నిర్మాణం చేపట్టబో తున్నామని తెలిపారు. వంద కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు. పైపులైన్ల నిర్మాణం వంటి పనులు పూర్తి చేశామని, మరో రూ.80 కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. నియోజవర్గంలో ఇప్పటి వరకు రూ.11 కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామన్నారు. మోతీలాల్ నగర్ వాసులకు చెప్పిన విధంగా వారి అండగా నిలిచామన్నారు. ఆటోనగర్ లో సౌకర్యాల నుంచి రోడ్ల నిర్మాణం వరకు ప్రతి అంశంలోనూ చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. అంజుమన్ స్కూల్ లో కేంద్ర మంత్రి పెమ్మసాని సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ తరగతి గదుల నిర్మాణం కోసం రూ.30 లక్షలు కేటాయించామని చెప్పారు. దీంతోపాటు మధ్యాహ్న భోజనం పథకం, సురక్షితమైన మంచి నీటి కోసం ఆర్వో ప్లాంట్, ఎన్సీసీ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, ఏపీఐఐసీ చైర్మన్ దేగల ప్రభాకర్, భాష్యం రామకృష్ణ, తూర్పు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు రాఘవేంద్ర, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, టీడీపీ నాయకులు దాసరి రాజా మాస్టర్ గారు, చిట్టాబత్తుని చిట్టిబాబు గారికి, మద్దిరాల మ్యాని గారికి, అబ్బూరి మల్లి గారికి, మరియు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను చేరుకోవాలి : మంత్రి నాదెండ్ల

**తెనాలి, మే14,(ప్రభాతవార్త):** విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా ఎదగాలని, స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.బుధవారం కొత్తపేట లోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో పదవ తరగతిలో అత్యధికమార్కులు సాధించిన, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆయన



అభినందించారు. ఒక సాధారణ కుటుంబం నుంచి కష్టపడి ఎదిగి సమాజంలో గుర్తింపు పొందిన కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన విలువలు జీవితంలో ఎంత ముఖ్యమో గుర్తుంచుకుని సమాజానికి ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.కుటుంబ పరిస్థితులు,సామాజిక సమస్యల వల్ల కొంతమంది విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారని, అలాంటి వారిని కూడా ప్రోత్సహించి ముందుకు తీసుకురావాలని కోరారు.ప్రస్తుతం యువతలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, ప్రాసెస్ ఫుడ్, జంక్ ఫుడ్ అలవాట్ల వల్ల చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండేలా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.రాబోయే రోజుల్లో టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం మరింత పెరుగుతుందని, విద్యార్థులు సోషల్ మీడియాకే పరిమితం కాకుండా నాలెడ్జ్ పెంచుకునే దిశగా టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పర్యావరణం, ఆరోగ్యం, స్పేస్ టెక్నాలజీ వంటి రంగాలపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దాతల సహకారంతో పాటు సిఎస్ఆర్ నిధుల ద్వారా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని వెల్లడించారు. భారతదేశం రాబోయే రోజుల్లో ప్రపంచంలో అగ్రదేశాల సరసన నిలుస్తుందని, యువతే దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, కృషితో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి మనోహర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీనారాయణ, జయంతి బాబు, వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైతు సజీవ దహనం

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు మంటల్లో పడి రైతు సజీవ దహనమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గురువాయి పాలెం గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వి రామారావు గురువారం పొలానికి వెళ్లారు. తన పొలంలో మొక్కజొన్న పంట కోసిన క్రమంలో మిగిలిన వ్యర్థాలన్ని దహనం చేసేందుకు ప్రయత్నిం చారు. మొక్కజొన్న వ్యర్థాల కు



నిప్పు పెట్టే క్రమంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. మృతుడు రామారావు భారీగా ఎగిసిన మంటలనుండి తప్పించుకునేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. శరీరం కాలిపోవడంతో అక్కడకక్కడే ఆయన మృతి చెందారు. ప్రమాదవశాత్తు రైతు మృతి చెందడం పై కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించారు.

## వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు వినియోగించుకోవాలి

**అమరావతి,ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** చదువు విజ్ఞానంతో పాటు, ఆటలు పోటీలు, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నారని గ్రంథాలయ అధికారి వెంకయ్యమ్మ తెలిపారు. సమ్మర్ క్లాసులు యోగా శిక్షణ మెడిటేషన్ క్లాసులు, కంప్యూటర్ తర్వాత లాంటివి ప్రతిరోజు విద్యార్థులకు నేర్పిస్తున్నారు అన్నారు. ఈ వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు వినియోగించుకోవాలని వెంకాయమ్మ కోరారు.

## బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**నరసరావుపేట క్రైమ్, మే 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతులూరు సమీపంలో హైవేపై గురువారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వస్తున్న ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో, డ్రైవర్ నియంత్రణ కోల్పోయారు.ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న పొణుగుపాడు



గ్రామానికి చెందిన అశోక్ (34), సీతారామయ్య (21) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, ఒక వ్యక్తి బస్సు టైరు కింద పడిపోగా, అతడిని బస్సు కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లింది. సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## సాతులూరు వద్ద రైతుల ధర్నా

**నాదెండ్ల, మే 14, ప్రభాతవార్త:** ఎఎంఆర్ సంస్థ ప్రతినిధులు తమ వాహనాలకు ప్రతిసారి డబ్బులు వసూలు చేస్తున్నారని సంబంధిత



సంస్థ ప్రతినిధులు తక్షణమే డబ్బులు వసూళ్లని ఆపాలని గ్రామస్తులు ధర్నాకు దిగారు. గుంటూరు-కర్నూలు హైవేపై బైఠా యించి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. హైవేపై ట్రాక్టర్లు అడ్డుపెట్టి గ్రామస్తులు ధర్నాలో పాలొనగనా ననరు. రైతులు సాతులూరు నుండి చందవరం వెళ్లే దారిలో ఉన్న ఎఎంఆర్ చెక్ పోస్ట్ వద్ద సిబ్బందితో గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. హైవేపై రైతులు, గ్రామస్తుల నిరసనతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

## మద్యం మత్తులో బరి తెగించిన యువకుడు
### స్నేహితులతో కలసి నడిరోడ్డుపై గొడ్డలి,రాడ్స్‌తో హల్చల్

**సత్తెనపల్లి, మే 14, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలోని చెక్క వంతెన దగ్గర మద్యం మత్తులో ప్రియుడు బరితెగించాడు. స్నేహితులతో కలసి నడిరోడ్డు పై గొడ్డలి, రాడ్స్ తో హల్చల్ చేశాడు. సేకరించిన వివరాల ప్రకారం వివాహేతర సంబధం నేపథ్యంలో



ప్రియురాలి ఇంటి దగ్గర మహేష్ తన స్నేహితులతో కలసి వీరంగం సృష్టించాడు. అడ్డువచ్చిన వారిపై అసభ్య పదజాలంతో మహేష్‌వారిపై విరుచుకు పడ్డాడు. స్టానికులు, అతని స్నేహితుల మధ్య వాగ్వాదం జరిగింది. కాగా ప్రస్తుతం మహేష్ పరారీలో ఉన్నాడు. అయితే అతని స్నేహితులను కరెంట్ స్తంభానికి కట్టేసి స్థానిక మహిళలు దేహశుద్ధి చేశారు. ప్రియురాలి భర్త నాగరాజు పోలీసుస్టేషన్‌లోఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షలు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే14, ప్రభాతవార్త:** వర్సిటీలో గురువారం నుంచి వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అభ్యర్థులు వారికి కేటాయించిన విభాగాల్లో పరీక్షలకు హాజర య్యారు. ఈ పరీక్షలకు క్యాంపస్ కళాశాలలు కేంద్రాలు గా నిర్ణయించారు. ఉదయం 10 నుంచి 1గం.వరకు మధ్యాహ్నం 2 నుంచి 5గం.వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. అయితే పరీక్షల పర్యవేక్షణ, అజమాయిషీ వ్యవహారం చూడాల్సిన కోఆర్డినేటర్ కార్యాలయం పరీక్షల నిర్వహణపై ఎటువంటి సమాచారం ఇవ్వలేకపోయిందనే వాదన వినిపిస్తుంది. ఈ వన్‌టైం పరీక్షలు 2ఏళ్ళ తరువాత నిర్వహించడంపై సిఇ కార్యాలయం, కోఆర్డినేటర్ కార్యాలయాల మధ్య పొరపొచ్చాలు వచ్చినట్లు తెలిసింది. ఇదే కారణంగా సమాచారం ఇవ్వడంలో ఎవరికి వారు మిన్నకుండినట్లు సమాచారం.

## రేపల్లె-తెనాలి రైలుమార్గంలో మొక్కజొన్న రైతుల చర్యలతో
# పొంచిఉన్న అగ్ని ప్రమాదం

**- రైతుల నిర్లక్ష్యంతో పర్యావరణానికి ముప్పు**
**- విస్తరిస్తున్న మంటలతో ప్రయాణీకుల ఆందోళన**
**- నిమ్మకు నీరెత్తిన అధికార యంత్రాంగం**

**రేపల్లె-ప్రభాతవార్త**

**మొక్కజొన్న** సాగు చేసిన రైతులు పంట దిగుబడులను పొందిన అనంతరం ఎండిన మొక్క జొన్న వ్యర్థాలను పొలాల్లోనే కాల్చివేస్తుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.అగ్ని మంటలు విస్తరించుకోవడం ఆ సెగను ప్రజలు భరించలేక పోవడం, సమీప నిర్వాసితుల ఇళ్ళలోకి మొక్కజొన్న నుసి చేరడం, నిరంతరం శుభ్రం చేసుకోలేక ఇబ్బందు లు పడటం వంటి సంఘట నలు కొనసాగు తున్నా రైతులకు ఇవేమీ పట్టడంలేదు. నిబంధ నలు పాటించని రైతుల కారణంగా ప్రభుత్వ ఆస్తులకు ముప్పు వాటిల్లే ప్రమాదం నెలకొంది. రేపల్లె-తెనాలి రైలు మార్గంలో రెండు వైపులా ఉన్న మాగాణి భూములలో మొక్కజొన్న వ్యర్థాలను రైతులు కాల్చివేస్తున్నారు.ఆ మంటలు రైల్వే ట్రాక్ వరకు విస్తరించుకుంటున్నాయి. చెట్లు సైతం పచ్చదనం కోల్పోయి కాలిపోతున్నాయి.రైళ్ళు తిరిగే సమయంలో ఆ మంటల వేడిని ప్రయాణీకులు తట్టుకోలేక పోతున్నారు.కళ్ళెదుట కనిపించే అగ్ని ప్రమాదాన్ని పసిగట్టి రైలు పైలెట్లు రైలును నెమ్మదిగా నడపాల్సిన పరిస్థితులు కొనసాగు తున్నాయి.ఒకప్పుడైతే రైల్వే ట్రాక్ కింద చెక్క స్లీపర్లు ఉండేవి.అదృష్టం కొద్దీ చెక్క స్లీపర్ల స్థానంలో సిమెంటు వాటిని



ఏర్పాటు చేయడం వలన కొంత ప్రమాదం తొలగిపోతోంది.అసలే వేసవికాలం, వడగాడ్పులు పైగా రైతులు సృష్టించిన అగ్ని మంటల సెగ,పొగ వంటి సమస్యలతో రైలు ప్రయాణీకులు భరించలేకపోతున్నారు. పొరపాటున అగ్ని మంటలు రైలు బోగీలకు అంటుకుని ప్రమాదం సంభవిస్తే కేంద్ర ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు. రేపల్లె-తెనాలి రైలు మార్గం విద్యుద్ధీకరణకు నోచుకుంది.రైతుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొక్కజొన్న పంట కోత అనంతరం మిగిలిపోయే కొమ్మలు,ఆకులు,వేర్లు వంటి వ్యర్థాల కాల్చివేత విధానం పర్యావరణానికి,భూమి ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందనే ధ్యాస లేకుండాపోతోంది.ఈ వ్యర్థాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఉపయోగకరంగా మార్చుకోవచ్చనే ఆలోచన లేకుండా పోతోంది.అగ్గిపుల్ల గీసి నిప్పు రాజకునేలా చేసి వ్యర్థాలను తగలబెడుతున్నారు.రైతులలో అవగాహన కొరవడింది. పంట వ్యర్థాలను కాల్చడం వలన సాగు భూమిలోని సూక్ష్మజీవులు, సేంద్రీయ పదార్థం నశించి నేల సారం తగ్గిపోతోందని రైతులు తెలుసుకోలేకపోతున్నారు .పొలంలో వ్యర్థాలను కాల్చివేయడం వలన దట్టమైన పొగ వెలువడి గాలి కాలుష్యానికి దారితీసే

10

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/2001 07:54 Page 1



# కనువిందు చేసిన రథోత్సవం

## పెద్ద ఎత్తున హారతులిచ్చిన భక్తులు

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** శ్రీ వీరాంజనేయస్వామివారి హనుమజ్జయంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం కళ్యాణమూర్తులైన శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయస్వామివారు రథోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి విశేషమైనటువంటి రథోత్సవం జరిగింది. రథోత్సవంలో స్వర్ణపురి పట్టణ పురవీధుల్లో భక్తులకు నువిందు చేశారు. “రథస్త కేశవం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే” అని శాస్త్ర ప్రమాణము. రథారూడుడైన కేశవుని దర్శించిన వారికి పాపము నశించి మరలా జన్మ ఉండదని తెలియుచున్నది. ఈ రథోత్సవంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ జీఎంఎస్ గుప్తా శఠారి ధరించి ఆలయ మర్యాదలను అందుకున్నారు. రథోత్సవానికి ముందు డప్పు విన్యాసాలు,కోలాట ప్రదర్శనలతో పెద్ద ఎత్తున బాణా సంచా కాలుస్తూ రథోత్సవం సాగింది. ధర్మకర్తల మండలి సభ్యులు రథోత్సవంలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యనిర్వహణాధికారి ఆరికాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. రథోత్సవంలో స్వామివారిని దర్శించుకొంటున్న భక్తులకు ప్రసాదాల పంపిణీ జరిగింది. పురవీధుల్లో దర్శనమిస్తున్న స్వామివారికి



భక్తులు నారికేళాలు, కథలీఫలాలు, ఆమ్రఫలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# దేశ ఆర్థికాభివృద్ధికి స్టాక్ మార్కెట్లే చోదక శక్తి

**-విజ్ఞాన్స్‌లో ఘనంగా స్టూడెంట్ స్కిల్లింగ్ ఇన్వెస్టర్ అవేర్‌నెస్ కార్యక్రమం -ఎన్ఎస్ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం -ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్**

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** దేశ ఆర్థికాభివృద్ధిలో స్టాక్ మార్కెట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, నేషనల్ స్టాక్ ఎక్స్‌చేంజ్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఈ) ఎండీ, సిఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మేనేజ్‌మెంట్ స్టడీస్



విభాగం, ఎన్ఎస్ఈ, సెబీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్టూడెంట్ స్కిల్లింగ్ అండ్ ఇన్వెస్టర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.1994లో దేశంలో కేవలం 10నుంచి 15లక్షల మంది పెట్టుబడిదారులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వారి సంఖ్య 13కోట్లకు చేరిందన్నారు. అప్పట్లో భారత్ స్టాక్ మార్కెట్ మొత్తం విలువ రూ.3.8లక్షల కోట్లు మాత్రమే ఉండేదన్నారు. ప్రస్తుతం రూ.470లక్షల కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం అమెరికా, చైనా, జపాన్ తర్వాత భారతదేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా నిలిచిందన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీలో ప్రత్యేకంగా ఎన్ఎస్ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ముంబైలోని ఎన్ఎస్ఈ నిపుణుల ద్వారా విద్యార్థులకు ట్రేడింగ్, ఫైనాన్షియల్ మార్కెట్లు, పెట్టుబడులు, ఈక్విటీ రీసెర్చ్‌పై శిక్షణ అందిస్తామన్నారు. 1991 ఆర్థిక సంక్షోభం తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయన్నారు. 1992 హర్షద్ మెహతా కుంభకోణం తర్వాత పారదర్శకమైన, సమర్థవంతమైన స్టాక్ ఎక్స్‌చేంజ్ అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలోనే నేషనల్ స్టాక్ ఎక్స్‌చేంజ్ ఏర్పాటైందన్నారు. అవకాశాలు వచ్చినప్పుడు ఇది నా పనికాదు అని వెనక్కి తగ్గకూడదన్నారు. ప్రతి అవకాశాన్ని సవాల్‌గా స్వీకరిస్తే జీవితంలో గొప్ప విజయాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.

పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాలి: కార్యక్రమంలో పాల్గొన్న సెబీ కార్పొరేట్ ఫైనాన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ డి.రాజేష్‌కుమార్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల నమ్మకమే ఆర్థిక వ్యవస్థకు బలమన్నారు. డిజిటల్ యుగంలో పెట్టుబడులు పెట్టడం సులభమైనప్పటికీ, నకిలీ పెట్టుబడి పథకాలు, ఫేక్ ట్రేడింగ్ సలహాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెబీ అనుమతిలేని సంస్థల్లో పెట్టుబడులు పెట్టొద్దని హెచ్చరించారు. అధిక లాభాల ఆశతో ఆలోచించకుండా పెట్టుబడులు పెట్టడం ప్రమాదకరమన్నారు. పెట్టుబడిదారులు తమ ఆదాయం, రిస్క్ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా పెట్టుబడులు పెట్టాలని సూచించారు.

**ఫైనాన్షియల్ నాలెడ్జ్ ఉన్న యువతకే భవిష్యత్:**

విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, మార్కెట్ ధోరణులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పార్టుటైమ్ అవకాశాలను వినియోగించుకోవాలని, మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు, డీమ్యాట్ అకౌంట్ సేవలు, ఈక్విటీ రీసెర్చ్ రంగాల్లో యువతకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఫైనాన్షియల్ నాలెడ్జ్ ఉన్న యువతే భవిష్యత్తులో నాయకులుగా ఎదుగుతారని చెప్పారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంచార్జి వీసి, ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీరావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.

# చర్మకార వృత్తుల పై ఆధారపడిన వృత్తిదారులకు షాపులు కేటాయించాలి

**గుంటూరు విద్య మే 14 ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని వివిధ ప్రాంతాలలో చర్మకార వృత్తిపై ఆధారపడి రోడ్లపై వృత్తి జీవనాన్ని గడుపుతున్న వృత్తిదారులకు గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న కొల్లి శారద కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ లో ఉన్న షాపులను కేటాయించాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు .పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసు బాబు మాదిగ మాట్లాడారు. మార్కెట్ కాంప్లెక్స్ లో ఉన్న షాపులను నిర్మించి ఏళ్ళు గడుస్తున్నప్పటికీ నిజమైన చర్మకారులకు ఆయా షాపులను కేటాయించడంలో అధికారులు చొరవ చూపటం లేదని ఆయన ఆరోపించారు. నిజమైన చర్మకారులను గుర్తించి వారికి షాపులను కేటాయిస్తే ఆయా చర్మకారులకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చలికాలంలో వణుకుతూ, ఎండాకాలంలో ఎండుతూ వర్షాకాలంలో తడుస్తూ, రోడ్లపైనే వృత్తి జీవనాన్ని ఎంతోమంది చర్మకార వృత్తిదారులు గడుపుతున్నారనే విషయాన్ని అధికారులు గమనించాలన్నారు. వారి వృత్తిని మరింత మెరుగుపరుచుకోవడానికి నాలుగు గోడల మధ్య వృత్తి నైపుణ్యతలో ఎదుగుదలకు సామాజిక సాంఘిక ఆర్థిక కుటుంబ అభివృద్ధికి షాపుల కేటాయింపు కీలకమన్నారు. గతంలో చర్మకారుల సమస్యల పరిష్కారానికి స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎన్నో ఉద్యమాలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్మకార వృత్తిదారులకు షాపుల కేటాయింపుకు ఆలోచన చేయాలని, చర్మకారులకు న్యాయం చేయాలని ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.

# ధాత్రి మాత బచావో అభయాన్ పై అవగాహన

**వట్టిచెరుకూరు, మే 14, ప్రభాతవార్త:** గుంటూరు సబ్ డివిజన్ పెదకాకాని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధాత్రి మాత బచావో అభయాన్ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులకు, ఎరువుల వ్యాపారులకు, రైతులకు



అధిక ఎరువుల వాడకం నియంత్రణపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో గుంటూరు వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్.మోహన్రావు పాల్గొని మాట్లాడుతూ..రైతులు రసాయనిక ఎరువులు అధికంగా వాడుట వలన భూములు సారవంతం కోల్పోయి, చవుడు బారుతున్నాయని తెలిపారు, దీని నివారణకు రైతులు పచ్చిరొట్ట ఎరువులు జీలుగ, జనుము, పిల్లిపెశర విత్తనాలు వేసుకుని పైరు 45 రోజుల సమయంలో దుక్కిలో కలియ దున్నాలని చెప్పారు. దీంతోపాటు సూపర్ ఫాస్ఫేట్ ఎరువును వేసుకున్నట్లయితే భూమి బాగా గుల్లబారి సారవంతం అవుతుందన్నారు. రైతులకు ఎరువుల వాడకం, వాటి మోతాదు, ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలో అవగాహన కల్పించారు. వ్యవసాయ భూములలో పచ్చిరొట్ట పంటలను వేసుకున్నచో భూసారం పెరుగుతుందని, ప్రస్తుతం వ్యవసాయశాఖ ద్వారా జీలుగ, జనుము, పిల్లి పెసర మొదలైన పచ్చిరొట్ట విత్తనాలను 50శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. జీలుగ కేజీ రూ.160లు కాగా సబ్సిడీపై కేజీ రూ.80లకు, జనుము కేజీ రూ.150లు కాగా సబ్సిడీపై కేజీ రూ.77లకు, పిల్లి పెసర కేజీ రూ.196లు కాగా సబ్సిడీ పోను కేజీ రూ.98లకు అందించడం జరుగుతుందని వెల్లడించారు. రైతులు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నేల సారాన్ని పెంచుకోవాలని, పచ్చిరొట్ట విత్తనాలు చల్లి, భూమి ఆరోగ్యాన్ని కాపాడుతూ, పంటల ఉత్పాదకతను మెరుగుపర్చుకోవా లని కోరారు. ఎరువుల వ్యాపారులు రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులు విక్రయించేటప్పుడు తప్పనిసరిగా పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ నకలు తీసుకొని పంపిణీ చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్ మాట్లాడుతూ..రైతులకు ఇన్పుట్ డీలర్లు ఎరువులను పంటల వారీగా, విడతల వారీగా ఇవ్వాలని సూచించారు. రైతులకు ఎరువులు, విత్తనాల విక్రయాలు జరిగినప్పుడు ఖచ్చితమైన బిల్లులను రైతులకు అందివ్వాల న్నారు. అధిక ధరలకు ఎరువుల విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో రైతులు, ఇన్పుట్ డీలర్లు, గ్రోమోర్ మేనేజర్, పిఎసిఎస్ సీఈవోలు వెంకటేశ్వరరావు, కిషోర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## -వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5గంటలకు మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో జరిగే సత్యమేవ జయతే కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాదల మాట్లాడుతూ మామిళ్ళపల్లి గ్రామంలో అంబటి మురళీకృష్ణ, అతని అనుచరుడు అంబటి వెంకట కృష్ణ అక్రమంగా గోదాములో నిల్వ చేసి మొక్కజొన్నలను నియోజకవర్గ ప్రజలకు వాస్తవాలతో బహిరంగ సభ ద్వారా తెలియజేయం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొంటారని తెలిపారు. రైతుల పొట్టకొట్టి అంబటి గోదాములో నిల్వ ఉంచిన మొక్కజొన్నలకు సంబంధించిన వివరాలను కూలంకషంగా ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. దొంగే దొంగ దొంగ అన్నట్లుగా అంబటి మురళీకృష్ణ వ్యవహారశైలి ఉందన్నారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయకపోతే అబద్దాలే నిజాలుగా నమ్మే అవకాశాలున్నాయన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికార పార్టీకి ఉందని, అందులో భాగంగానే ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మొక్కజొన్నల విషయంలో విడమరచి వాస్తవాలు వివరిస్తారని మాదల వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు, పెదకాకాని మండల పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, వలివేటి మురళీకృష్ణ, పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు, జిల్లా అధికార ప్రతినిధి తానికొండ లక్ష్మీనారాయణచౌదరి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫైరోజ్‌ఖాన్, నీటి సంఘాల అధ్యక్షుడు గణిపిశెట్టి రామకృష్ణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ చలమశెట్టి సీతారామయ్య, తాళ్ళ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అలపర్తి చంద్రమోహన్ తదితరులున్నారు.

# ధూళిపాళ్ళ నరేంద్రా ఏమిటీ దాడులు

## మాజీ మంత్రి అంబటి రాంబాబు

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో దురదృష్ట పరిణామం చోటుచేసుకొందని, మామిళ్ళపల్లిలో గోదాముపై జరిగిన దాడికి అన్ని పార్టీలు సిగ్గుపడాలని మాజీ మంత్రి, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లిలో ఇటీవల



మొక్కజొన్నల గోదాముపై జరిగిన దాడిని పురస్కరించుకొని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ రైతులకు సంఘీభావంగా బుధవారం ఛలో మామిళ్ళపల్లి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు మామిళ్ళపల్లికి చేరుకొని రైతులను పరామర్శించారు. గోదాముపై దాడికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం జరిగిన సభలో అంబటి రాంబాబు మాట్లాడుతూ ధూళిపాళ్ళ నరేంద్రా..?ఏమిటీదాడులు అంటూ అంబటి ప్రశ్నించారు. మొన్న నా ఆఫీసుపైన, నా ఇంటిపైనా టిడిపి గూండాలు దాడి చేశారన్నారు. ఎందు నరేంద్రా..? మా కుటుంబంపై, మా కులంపై పగపట్టారని ప్రశ్నించారు. అధికారం ఎవరి సొంతం కాదని, అధికారం ఉందని విర్రవీగవద్దని అంబటి హెచ్చరించారు. గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి జిల్లాను భ్రష్టు పట్టించాడన్నారు. జిల్లాలో పూర్తిగా శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. సర్వశ్రేష్ఠ త్రిపాఠి కాకిబట్టలు వేసుకోవడం మానేశాడన్నారు. ఆయన పచ్చ చొక్కా మాత్రమే వేసుకొంటున్నాడన్నారు. సర్వశ్రేష్ఠ త్రిపాఠికి న్యాయాన్యాయాలతో పనిలేదన్నారు. అధికార పార్టీ నాయకులు ఏది చెబితే అదే చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్, పెమ్మసాని రండి ఎంత మంది మీద కేసులు పెడతారో, అరెస్ట్ చేస్తారో అని సవాల్ విసిరారు. మామిళ్ళపల్లిలో జరిగిన దాడి రైతుల మీద జరిగిందని కాదని యావత్తు మామిళ్ళపల్లి గ్రామం మీద జరిగిన దాడి అని చెప్పారు. రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతులూ అధైర్యపడొద్దు మీకు అండగా వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఉందని ధైర్యాన్నిచ్చారు. ప్రజా పోరాటాలకు అవసరమైతే జైళ్ళకు వెళ్ళడానికి కూడా వైసీపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల మాట్లాడుతూ దొంగ పాలకులకు వ్యతిరేకంగా ఛలో మామిళ్ళపల్లి కార్యక్రమం



జరగడం ప్రభుత్వంపై వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. కంచె చేను మేసిన చందంగా పాలించవలసినవాళ్ళే దళారీలుగా మారి రైతులను దగాపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో రాజకీయం చేయడం అన్యాయమన్నారు. రైతులు లాక్ డౌన్ ప్రకటిస్తే పరిస్థితి ఎంటో పాలకులకు గుర్తించాలన్నారు. గత జగనన్న రైతులకు కొండంత అండగా ఉంటే ప్రస్తుత ప్రభుత్వం రైతులను దగా పరుస్తుందన్నారు. అంబటి మురళీకృష్ణ చేసిన దీక్ష ద్వారానైనా ముఖ్యమంత్రి నిద్రలేచి కేంద్రానికి లేఖ వ్రాయాలని డిమాండ్ చేశారు. అంబటి దీక్షకు వచ్చిన మద్దతను చూడలేక, ఓర్వలేక టిడిపి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఇదే మే 13న వైకాపా అధినేత జగన్మోహనరెడ్డి అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిచారన్నారు. అటువంటి ఇదే రోజున రైతన్న ఆత్మాభిమానానికి కూటమి ప్రభుత్వానకి మధ్య పోరాటం జరుగుతుందన్నారు. యువత జరుగుతున్న అన్యాయాలను మొబైల్‌లో షూట్ చేసి సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు సమన్వయకర్త నూరి ఫాతిమా, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మంగళగిరి సమన్వయకర్త వేమారెడ్డి, వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు, తాడికొండ సమన్వయకర్త డైమండ్‌బాబు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అధికార పార్టీపై, ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌పై నిప్పులు చెరిగారు. జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు మామిళ్ళపల్లికి తరలివచ్చి రైతులకు సంఘీభావం తెలిపారు.

# పార్టీలో గుత్తికొండ ధనుంజయ్ సేవలకు గుర్తింపు : దానబోయిన

**మంగళగిరి, మే 14, ప్రభాతవార్త :** మంగళగిరి ఆంజనేయ కాలనీలో ఇటీవల తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన గుత్తికొండ ధనుంజయరావును ఆయన నివాసంలో గురువారం తాడేపల్లి, మంగళగిరిలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు కలసి అభినందించారు. గుత్తికొండను టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, నాయకులు శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం దానబోయిన మాట్లాడారు. పార్టీలో గుత్తికొండ వివిధ పదవులను నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తూ పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేస్తున్నారన్నారు. పార్టీకి అంకితమై పనిచేస్తున్న ఆయనకు పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో అందరిని కలుపుకుంటూ పార్టీని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాలన్నారు. పార్టీ పదవులలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా



మాధవరావు గౌడ్, జిల్లా తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి కళ్ళం బాపిరెడ్డి, తెలుగు రైతు రూరల్ ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చీపురి పెద్దబ్బాయి, నాయకులు దానబోయిన శివశంకరరావు, సీ చంద్రమోళి, కౌతరపు శ్రీను, పిల్లెళ్ళ గంగాధరరావు, చీపురి నరసింహారావు తదితరులు గుత్తికొండను అభినందించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా చత్రపతి శంభాజీ మహారాజ్ జయంతి

**మంగళగిరి మే 14, ప్రభాతవార్త :** చత్రపతి శంభాజీ మహారాజ్ 370 వ జయంతి సందర్భంగా మంగళగిరి పట్టణంలోని షరాఫ్ బజార్ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి బిజెపి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో హైందవ ధర్మ పరిరక్షణకు విలువలకు త్యాగాలకు ప్రతిరూపం శంభాజీ మహారాజ్ అన్నారు. 45 రోజులపాటు వారిని రోజుకు ఒక విధంగా చిత్రహింసలకు గురి చేసినప్పటికీ, తన ధర్మాన్ని పాటించిన త్యాగమూర్తి చత్రపతి శంభాజీ మహారాజ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు పడమటి రాధాకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిరాల యశోదకృష్ణ, పట్టణ కార్యదర్శి సోమశేఖర్, కర్ణ రోశయ్య, విజయ్ పాటిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# వేసవికాలం దృష్ట్యా చెత్తను తగలబెట్టొద్దు : మున్సిపల్ కమీషనర్ సూచన

**తెనాలి మున్సిపాలిటీ మే14(ప్రభాతవార్త):** వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని,ఎట్టి పరిస్థితుల్లో కూడా చెత్తను తగలబెట్టొద్దని, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సిబ్బందికి సూచించారు.గురువారం పట్టణం లోని ఉడా కాలని స్టేడియం ఏరియా గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు, మారిసుపేట అలంకార్ టాకీస్ ఏరియా తదితర ప్రాంతాల్లో పర్యటించిన కమీషనర్ సిబ్బందికి పలు సూచన చేశారు.అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, చెత్త సేకరణను టాక్టర్లు,కాంపాక్టర్ల ద్వారా చెత్త తరలింపును, కాలువ శుభ్రం చేయు పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎట్టి పరిస్థితుల్లోను చెత్త ను తగులబెట్టవద్దని సూచించారు. ఇళ్ళ వద్ద నే చెత్తను నూరు శాతం సేకరించే విధంగా చర్యలు తీసుకో వాలని అన్నారు.పట్టణ శివారు ప్రాంతాలు ,కాలనీ లు, చెత్త పాయింట్ల వద్ద, ఇతర ప్రాంతాల్లో చెత్తను తగలబెట్టకుండా చుడాలని అన్నారు.కార్మికులకు సమావేశం ఏర్పాటు చేసి చెత్తను తగులబెట్ట వద్దని సూచించాలని అన్నారు.



# శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**తెనాలి మే14(ప్రభాతవార్త):** పట్టణంలోని బాలాజీరావు పేట, తడికల మిల్లు సమీపంలో శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేన్ద్రం నందు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఆర్.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక ఆధ్యాత్మిక



సేవా కార్యక్రమాల్లో భాగంగా ట్రస్ట్ చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చలివేంద్రం నందు బాటసారులకు, పాదచారులకు ప్రతి రోజు మంచినీరు,గురువారం రోజున మజ్జిగ పంపిణీ చేయడం జరుగు చున్నదన్నారు.చలివేంద్రం నందు గురువారం, వెచ్చా నాగ కృష్ణకిషోర్ ,సుధారాణి కుటుంబసభ్యుల సహకారంతో బాటసారులకు ,పాదాచార్లకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ట్రస్టు సభ్యులు వెచ్చా నాగ కృష్ణకిషోర్ మాట్లాడుతూ, వేసవి దాహార్తి తీర్చేందుకు ట్రస్టు చలివేంద్రంను ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో తాము భాగస్వాములు కావటం ఆనందదాయకంగా ఉందన్నారు.వైఖానస పండితులు వేదాంతం నాగ మారుతి మాట్లాడుతూ, ప్రజలకు వేసవి దాహార్తిని తీర్చేందుకు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ట్రస్టు జీవితకాల సేవా సభ్యులు గోలి సోమశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు

**తెనాలి మే14(ప్రభాతవార్త):** వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు భక్తితత్వం, భగవద్గీత సారాంశం, నీతి కథలపై ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి 10:30 వరకు ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, రామలింగేశ్వరపేటలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి హరిప్రసాద్ తెలిపారు.గురువారం దేవస్థాన ప్రాంగణంలో శిక్షణ తరగతులకు సంబంధించి, శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ స్వామీజీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను ఆశీర్వదించారు . పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మే 13వ తేదీ బుధవారం నుండి మే 30వ తేదీ శనివారం వరకు ప్రతిరోజు చిన్నారులకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని కావున తెనాలి పట్టణం పరిసర ప్రాంతాల నుండి విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈవో హరిప్రసాద్ కోరారు.ఈ



విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను విద్యార్థులకు చిన్నతనం నుండే శిక్షణ ఇవ్వటం ద్వారా వారిలో సమాజం పట్ల బాధ్యత, క్రమశిక్షణ కలిగిన జీవితం అలవర్చుకోవటం, ఆధ్యాత్మికత వైపు అడుగులేయటం లాంటి జీవన శైలిని ఏర్పరచుకోగలుగుతారని, ఆవిధమైన మార్పును వారిలో తెచ్చేందుకు చిన్నతనం నుండే ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రచారం చేయాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని,ఆలయ కార్యనిర్వాహణా ధికారి హరిప్రసాద్, అర్చకులు రాఘవ పర్యవేక్షిస్తున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

## ఐదుగురికి తీవ్ర గాయాలు

**యడ్లపాడు. మే 14. ప్రభాతవార్త :** కొండవీడు కొండపై ఉన్న బొల్లుమోర వెంకటేశ్వరస్వామి గుడి వద్ద ట్రాక్టర్ తిరగబడి ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికులు కథనం మేరకు కొండవీడు కొండ శిఖరంపై ఉన్న పురాతన బొల్లుమోర వెంకటేశ్వరస్వామి తిరుణాళ్ల 16 రోజుల పండుగ బుధవారం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవటానికి కొత్తపాలెం గ్రామానికి చెందిన 8 మంది భక్తులు కొండపైకి ఉన్న మట్టి మార్గం ద్వారా ట్రాక్టర్‌పై బయలుదేరారు. సగం దూరం వెళ్లిన తర్వాత ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న రాట్నాల భావన్నారాయణ, ట్రాక్టర్‌పై కూర్చున్న గడిబోయిన గౌతంకుమార్, పల్నాటి తిరుపాల్, వల్లూరి రాఘవశర్మ, వల్లూరి శాయినాద్ గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిని ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108లో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.





# అర్జీల పై క్షేత్రస్థాయి పరిశీలన

**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామంలో వన్ మంత్ వన్ మండల్ వన్ విలేజ్ 4 విజిట్స్ కార్యక్రమంలో భాగంగా రెండవ గురువారం అర్జీల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గత గురువారం మొత్తం ఐదు అర్జీలను రైతులు అందజేయటం జరిగింది. ఇందులో కొన్ని భూ సమస్యలు కాగా మరి ఒకటి నివేశనా స్థలంకు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా తహాశీల్దార్ బి అనురాధ వివరిస్తూ గ్రామస్థులు అందజేసిన ప్రతీ అర్జీ పిజిఆర్ఎస్లో నమోదు అవుతాయని, కావున తమ సమస్యలు గ్రామ సభలో తెలియజేసి సమస్యలు పరిష్కరించుకొన వలెనని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ అర్ఐ సుబ్బారావు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వేగవంతంగా గృహాగణ సర్వే నిర్వహణ : తహాశీల్దార్

**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త :** జనాభా గణన 2027లో భాగంగా మొదటి విడత గృహ గణన కార్యక్రమం మండలంలో వేగవంతంగా సర్వే జరుగుతుందని తహాశీల్దార్ బి అనురాధ తెలిపారు. ఇందులో భాగంగా అమె ఎన్యూమరేటర్లు నిర్వహించుతున్న సర్వేను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రాథమిక అంచనా ప్రకారం 21వేల వరకు గృహాలు ఉన్నాయని, ఇందులోఇప్పటి వరకు 50శాతం గృహ గణ సర్వే పూర్తిచేయటం జరిగిందని, మండలంలోని అన్ని శాఖల అధికారులు సర్వేలో పాలు పంచుకోవటం వల్ల సర్వే వేగవంతగా సాగుతుందని తెలిపారు. అమెతోపాటు అర్ఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలోని, కొమరవల్లిపాడులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవోపేతంగా జరిపారు. స్వామి వారి తిరుణాళ్ళ జరిగిన తరువాత 16 రోజుల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అనంతరం అన్నసంతర్పణ ప్రారంభించారు. పెద్దఎత్తున భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**చిలకలూరిపేట, మే14, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో ఉన్న గుంటూరు - శ్రీశైలం రహదారిపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఫిరంగిపురం మండలం పొనుగుబాడు గ్రామానికి చెందిన జమ్ముల సీతారామయ్య (27), వేమూరి అశోక్ (25) లు బిర్యానీ తెచ్చుకోవడానికి నరసరావుపేట వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో సాతులూరు పెట్రోలు బంకు సమీపంలో తిరుమల ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సు యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొని అదుపు తప్పి కొంత దూరం ఈడ్చుకెళ్ళింది. దీంతో, ఇద్దరు యువకులు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న నాదెండ్లపోలీసు స్టేషన్ ఇంఛార్జి ట్రైనీ ఐపీఎస్ నిరంజన్, ఎస్సై వెంకటేశ్వర రావు, నరసరావుపేట గ్రామీణ సిఐ, ఎస్సైలు ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని ఇరువురి మృతదేహాలను నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల బంధువులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ప్రమాద స్థలికి చేరుకోగా అప్పటికే మృతదేహాలను అక్కడి నుండి తరలించగా వారంతా నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.



# విద్యుత్తు వినియోగదారుల అదాలత్‌కు విశేష స్పందన

**పిడుగురాళ్ళ, మే 14 ప్రభాతవార్త :** పిడుగురాళ్ల పట్టణంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన విద్యుత్ వినియోగ దారుల అదాలత్‌కు విశేష స్పందన లభించింది. ఈ అదాలత్‌కు 42 సమస్యలు రాగా అందులో 10 సమస్యలను పరిష్కరించినట్లు ఈఈ నూతలపాటి సింగయ్య తెలిపారు. 14 తెఫ్ట్ డీటీఆర్‌లకు సంబంధించిన ఫిర్యాదులు పూర్తి వివరాలతో అందాయన్నారు. మిగిలిన ఫిర్యాదులను కూడా సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి 15 రోజులలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ విజయవాడ ఛైర్మన్ ఎన్‌వికె ఇమ్మానియేలు, జిల్లా పర్యవేక్షక అధికారి డాక్టర్ విజయకుమార్, సునీత, సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**గురజాల, మే 14 ప్రభాతవార్త :** పులిపాడు రోడ్డు నుంచి దండి వాగు వైపు సైడు కాలువల వద్ద విద్యుత్ పోల్స్ పనులు జరుగుతున్నందున శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గాంధీ బొమ్మ సెంటర్, మాదుగుల రోడ్డు, రెడ్డి బండ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :** ప్రజలు హక్కుల కోసం పోరాడినట్లే బాధ్యతలను కూడా నెరవేర్చాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ , స్వచ్ఛాంధ్ర ఛైర్మన్ పట్టాభి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర పిలుపులో భాగంగా నరసరావుపేట నియోజకవర్గ మొత్తాన్ని పరిశుభ్రం చేసుకునే బాధ్యతను తీసుకున్నామని అన్నారు. తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, మహిళలతో పాటు చిన్న పిల్లలు కూడా స్కూల్లో కాలేజీలకు సెలవులు కావడంతో చీపుర్లు, పారలు పట్టుకొని స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా సైడ్ కాలువలు పూడుకుపోయి ఉన్నాయో లేదో తెలియని స్థితి ఉండేదని, ఇప్పుడు కాలవల్లోని సిల్ట్, మట్టిని తొలగించి శుభ్రం చేస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, ఆర్థికంగా స్థిరపడిన వారు తమ సంపాదనలో 10 30 శాతం సమాజ సేవకు వినియోగించాలని కోరారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలు నిండిపోకుండా, వార్డుల్లోకి నీరు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ప్రవల్లిక సత్యం, టిడిపి నాయకులు మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందితో పాటు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అల్మాస్ పేట అల్లర్ల కుట్రతో మరోసారి బట్టబయలైన వైసీపీ చీకటి రాజకీయం : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం, ఆలోచనలు, దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంతోషం.. ప్రశాంతతకు ఎలాంటి లోటూ లేకుండా చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వ ప్రతిభను భరించలేకనే వైసీపీ నాయకత్వం రాష్ట్రంలో అల్లర్లు, ఆందోళనలు సృష్టించాలని చూస్తోందన్నారు. కడప జిల్లా అల్మాస్ పేట అల్లర్ల కుట్రకోణం సాక్షిగా వైసీపీ చీకటి రాజకీయం మరోసారి బట్టబయలైందని తెలిపారు. సున్నిత అంశాన్ని తమ స్వప్రయోజనాలకు వాడుకుని, రెండువర్గాల మధ్య చిచ్చురేపి లబ్ధి పొందాలని చూసిన వారు, శాంతిభద్రతలతో చెలగాటమాడే ప్రయత్నం చేసిన సంఘవిద్రోహులను ఎన్డీయే ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టదన్నారు. .సమగ్ర విచారణానంతరం ఘటనకు బాధ్యులైనవారిని, వారికి సహకరించిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షిస్తుందని తెలిపారు. కాలకేయులు, కాలనాగుల పార్టీ వైసీపీ నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని ఎలా కాపాడాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు బాగా తెలుసు అని, ప్రజల రక్షణ, రాష్ట్ర పరిరక్షణ విషయంలో ఆయన ఎన్నడూ రాజీ పడరని, అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనడానికి పూర్వ కుట్రలే నిదర్శనం అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనేందుకు గొడ్డలిపోటు.. కోడికత్తి.. గులకరాయి వంటి పూర్వ కుట్ర రాజకీయాలే ప్రత్యక్ష నిదర్శనం అని పేర్కొన్నారు. అధికారం కోసం పితృసమానులైన వారిని మట్టుబెట్టడం, ఆస్తికోసం కన్నపేగును, తోడబుట్టిన బంధాన్ని వేధింపులకు గురిచేయడం, పంపకాల్లో తేడాలొచ్చాయని సొంతపార్టీ వారినే కడతేర్చడాన్ని ప్రజలు చూశారని, హత్యా రాజకీయాలతో, వైసీపీది విడదీయరాని బంధం అని పేర్కొన్నారు. గతంలో ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రాన్నిసర్వనాశనం చేసి, ప్రజల్ని రోడ్లపాలు చేసినా, వైసీపీ నేతల కడుపుమంట చల్లారినట్టు లేదని, రాష్ట్రంలో ఎక్కడ, ఏ చిన్న అవకాశం దొరికినా, తమ రాజకీయ ప్రయోజనాలకు దాన్నెలా వాడుకోవాలా అని ఆ పార్టీనేతలు గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారన్నారు. వారి అవినీతి మీడియా కూడా దుష్ప్రచారం తప్ప నిర్భయంగా నిజాలు చెప్పలేని దుస్థితికి దిగజారిందన్నారు. చివరకు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకునే పారదర్శక నిర్ణయాలపై కూడా దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. కూటమిపాలన˜లో కుట్రలు, కుయుక్తులతో లబ్ధి పొందాలనుకుంటున్న వైసీపీ నేతల ఆశలు ఎండమావులతో దాహం తీర్చుకోవడం లాంటివే అని అనానరు. అవి ఎప్పటికీ నెరవేరవు అని పేర్కొన్నారు. వారి క్రిమినల్ పాలిటిక్స్ రాష్ట్రంలో పనిచేయవని, ప్రజలు నేరాలు, ఘోరాల పార్టీ అయిన వైసీపీ కుటిల రాజకీయాలపై అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు.



# గొరిజవోలులో వన్ మంత్ - వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమం

**నాదెండ్ల (చిలకలూరిపేట), మే 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన˜ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమం గురువారం నాదెండ్ల మండలం గొరిజవోలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సిన్హా పాల్గొని, ప్రజల నుండి రెవెన్యూ, సర్వే సంబంధిత అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఫిర్యాదులను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించేందుకే ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. అందిన 11 అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవో బాలకృష్ణ, జిల్లా సర్వే అధికారి భాను కీర్తి, తహశీల్దార్ వైవిబి కుటుంబరావు, మండల సర్వేయర్ రాంబాబు, విఆర్వో రాధాకృష్ణ, గ్రామ సర్వేయర్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.





# అగ్నిప్రమాద బాధిత రైతుకు పశుగ్రాసం అందజేత

**నరసరావుపేట, మే14, ప్రభాతవార్త :** నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం పర్యటించారు. గత నెల 27వ తేదీన ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమై నష్టపోయిన రైతు కుటుంబాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ పరామర్శించారు. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, గ్రామానికి చేరుకుని సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. బాధిత రైతు చుండ్రు హనుమంతరావుకు అండగా ఉంటానని గతంలో ఇచ్చిన హామీ మేరకు, తన సొంత నిధులతో కొనుగోలు చేసిన పశుగ్రాసాన్ని రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తికి రైతు కష్టం తెలుస్తుందన్నారు . గడ్డివాము తగలబడితే పశువులకు మేత కరువై రైతు పడే ఇబ్బంది వర్ణనాతీతమని పేర్కొన్నారు. అందుకే నష్టం జరగకుండా సాయం అందించానని తెలిపారు. సాయం అందుకున్న రైతు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు . ప్రమాదం జరిగితే అందరూ వచ్చి చూసి వెళ్తారు అనుకున్నాం. కానీ రైతు కష్టం తెలిసిన వ్యక్తి మా ఎమ్మెల్యే అన్నారు.మాట ఇచ్చినట్టుగానే సాయం చేశారు. ఈ సాయం మరవలేనిది అంటూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ కు ప్రత్యేక కృతజ్ఞతలు రైతు తెలిపారు.



# తెల్లపాడు గ్రామంలో గ్రామసభ

**నూజెండ్ల, మే14, ప్రభాతవార్త:** వన్ మంత్ వన్ విలేజ్,ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెల్లపాడు గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## మరొకరికి తీవ్రగాయాలు

**మాచర్ల, మే 14 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం సమీపంలో టీ తాగుతున్న ఇద్దరు వ్యక్తులపైకి కారు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్ రోడ్డు నుంచి వచ్చిన తెల్లరంగు మారుతీ సుజుకీ 800 (ఏపీ16బి 4144) ప్రధాన రహదారిని దాటే క్రమంలో వేగంగా దూసుకొచ్చింది. అదే సమయంలో ప్రధాన రహదారిపై వెళ్తున్న సిమెంటు లారీని అధిగమించే ప్రయత్నంలో లారీని ఢీకొట్టింది. దీంతో కారు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్నటీ దుకాణం వద్ద టీ తాగుతున్న కొమ్ము కోటయ్య, దమ్మాలపాటి ఆంజనేయులుపైకి వేగంగా దూసుకెళ్లింది.

**చికిత్స పొందుతూ మృతి..**

ఈ ప్రమాదంలో ఇద్దరికీ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో కొమ్ము కోటయ్య పరిస్థితి విషమంగా మారడంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ కోటయ్య మృతి చెందాడు. మరో బాధితుడు ఆంజనేయులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుక్కున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# సబ్సిడీ పై రైతులకు వ్యవసాయ పరికరాలు

**మాచర్ల, మే 14, ప్రభాతవార్త:** సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు మాచర్ల వ్యవసాయ అధికారిణి పాపకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు మాచర్ల మండలానికి వివిధ రకాల వ్యవసాయ పరికరాలు, యంత్రాల కోసం 70 యూనిట్లకుగాను రూ.25.19 లక్షలు సబ్సిడీ మంజూరైనట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్‌కు 5 యూనిట్లకు రూ.2.89 లక్షలు, ప్లాంట్ ప్రొటెక్షన్ పరికరాలకు 50 యూనిట్లకు రూ.5.10 లక్షలు, సెల్ఫ్ ప్రొపెల్డ్ ఇంప్లిమెంట్స్‌కు 4 యూనిట్లకు రూ.2 లక్షలు కేటాయించారు. 40 హెచ్‌పీ లోపు ట్రాక్టర్ల కోసం 2 యూనిట్లకు రూ.6 లక్షలు, పవర్ టిల్లర్ల కోసం 5 యూనిట్లకు రూ.4.77 లక్షలు, తదితర పనిముట్లకు సబ్సిడీ లభించనుంది. ఈ పథకంలో సాధారణ వర్గానికి చెందిన 64 మంది రైతులకు రూ.23.44 లక్షలు, ఎస్సీ వర్గానికి చెందిన ఆరుగురు రైతులకు రూ.1.75 లక్షలు సబ్సిడీ అందనుంది. రైతులు ఆధునిక వ్యవసాయ యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, ఉత్పాదకత పెరుగుతుందని వ్యవసాయ అధికారిణి డి.పాపకుమారి తెలిపారు. అర్హులైన రైతులు వెంటనే ఈ నెల 19వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా లేదా రైతు సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ ప్రాసెస్ నిర్వహించి తుది జాబితా రూపొందిస్తారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ద్వారా జిల్లా కలెక్టరు ద్వారా లబ్ధిదారులకు పరికరాలు అందజేస్తారని తెలిపారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో పారిశుద్ధ్య పనులు

**మాచర్ల, మే 14 ప్రభాతవార్త:** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 24వ వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, డీఈ రాఘవ, వార్డు ఇన్‌ఛార్జి కోమటి పర్యవేక్షణలో డ్రైనేజీ పనులు, వ్యర్థాల తొలగింపు, తాగునీటి సమస్యలను దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో పనులు చేయించారు.



# ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించాలి

## -జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి

**సత్తెనపల్లి, మే14, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సత్తెనపల్లి, పెదకూరపాడు, ముప్పాళ్ల మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎల్నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులను ముందస్తుగా అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు పీఎండీఎస్ (ప్రి మాన్సూన్ డ్రై సోయింగ్) విధానంలో 30 రకాల విత్తనాలను విత్తన గుళికలుగా తయారుచేసి ఘనజీవామృతంతో కలిపి ప్రధాన పొలంలో చల్లాలని సూచించారు. ఈ 30 రకాల విత్తనాల్లో ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, సుగంధ ద్రవ్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు, ఆకుకూరలు, కూరగాయలు, తీగజాతి, దుంపజాతి విత్తనాలు ఉంటాయని తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులు దిబ్బ ఎరువులపై అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చని చెప్పారు. భూమిలో సూక్ష్మజీవులు, శిలీంద్రాలు పెరిగి నేల సారవంతం అవుతుందని, కర్బన శాతం పెరుగుతుందని వివరించారు. తద్వారా ప్రధాన పంటలకు రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. భూమిలో నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. మిరప, కంది, వరి, కూరగాయల సాగు చేసే రైతులు తప్పనిసరిగా పీఎండీఎస్ విధానాన్ని ఆచరించాలని సూచించారు. దీని ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు పశువుల మేతగా కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పీఎండీఎస్‌లో పెరిగే ఆకుకూరలు, కూరగాయలు కుటుంబ అవసరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం భృగుబండ గ్రామానికి చెందిన రైతు చేకూరి నరేంద్రారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 30 రకాల విత్తనాలతో తయారుచేసిన విత్తన గుళికలను ఘనజీవామృతంతో కలిపి చల్లారు. తర్వాత చేపూరి నాగలక్ష్మి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పీఎండీఎస్ ద్వారా భూమికి కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రాబోయే ఎల్నినో ప్రభావాన్ని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సమర్థంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తిరుమల, జ్యోతి, ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకులు సైదయ్య, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు మధుబాబు, పూజ, అమూల్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# సింహాచలం దేవస్థానం బోర్డు మెంబర్‌గా డాక్టర్ బండ్ల శ్రీధరణి

**నరసరావుపేట టౌన్, మే 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం దేవస్థాన పాలకమండలి బోర్డు మెంబర్ గా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బండ్ల శ్రీ ధరణికి అవకాశం లభించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, దేవస్థాన అధికారుల నుండి వారికి ఉత్తర్వులు అందాయి.అరుదైన ఈ అవకాశాన్ని అందుకున్న డాక్టర్ ధరణికి పలువురు ప్రముఖులు, వైద్యులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బండ్ల రామచంద్ సతీమణి డా. ధరణి సింహాచల దేవస్థానం బోర్డు మెంబర్ గా సేవలందించనున్నారు. తమకు ఈ అవకాశం రావడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నుండి ఇప్పటివరకు ఎవరికి సింహాచల దేవస్థానం పాలకమండలి అవకాశంలో లభించలేదని వారు వివరించారు . రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలైనా తిరుపతి, శ్రీశైలం, సింహాచలం వంటి దేవస్థానాల పాలకమండలి నియామకాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 17 మందితో పాలకమండలి నియామకం జరిగిందని డాక్టర్ ధరణి తెలిపారు. సింహాచలం దేవస్థానం లో స్వామి సేవలందించేందుకు ఇటువంటి అవకాశం రావడం తమకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా డాక్టర్ బండ్ల ధరణి, డాక్టర్ బండ్ల రామచంద్ లు సంతోషం వ్యక్తం చేశారు.



MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 10:47 Page 1



# బాపట్ల జిల్లా వార్త



## సర్వే వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి : జిల్లా వైద్య అధికారిణి



**చెరుకుపల్లి, మే 14, ప్రభాతవార్త :** గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆయా యాప్ లో నమోదు చేయాలని జిల్లా వైద్య అధికారిని ఎస్ విజయ అన్నారు. గురువారం మండలంలోని కావూరు, కలగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. వైద్య ,ఆరోగ్య సర్వే వివరాలు నమోదును ఆమె పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వేసవి తీవ్రత నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలకు అందు బాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు సేవలు అందించాలని సేవలు నిర్వహణలో జాప్యం చేస్తే సహించేది లేదని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో వైద్య అధికారులు సమద్, సాలేహా, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు తహాశీల్దార్‌గా పార్వతి



**రేపల్లె, మే 14, ప్రభాతవార్త:** రేపల్లె ఆర్డీవో కార్యాలయం పరిపాలనాధికారిగా పనిచేస్తున్న పాలపర్తి పార్వతి గురువారం భట్టిప్రోలు మండల తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహాశీల్దార్ ఎం.శ్రీనివాసరావు మెడికల్ లీవులో వెళ్ళిపోవడంతో పార్వతిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాలలో పొరపాట్లు సరిచేస్తామని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎ శ్రీనివాసరావు, ప్రసన్న, ఆర్ఐ మంద్రు జక్రయ్య, విఆర్‌వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత జాబితా నుంచి పట్టా భూముల తొలగింపు

### అర్హులైన రైతులకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు



**బాపట్ల,మే14, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి అర్హత కలిగిన పట్టా భూములను తొలగించి, రైతులకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో 22ఏ నిషేధిత భూములపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా ప్రక్షాళన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

**క్షుణ్ణంగా అర్జీల పరిశీల**

కర్లపాలెం, పి.వి.పాలెం మండలాల నుంచి వచ్చిన 48 అర్జీలపై కలెక్టర్ సుదీర్ఘంగా విచారణ జరిపారు. దరఖాస్తుదారులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలు, భూమి హక్కు పత్రాలను వెబ్ ల్యాండ్, ఆన్ లైన్ రికార్డులతో సరిపోల్చారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ భూమి హక్కు పత్రాలు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**నూతన కలెక్టరేట్‌కు ప్రతిపాదనలు**

జిల్లాలో నూతన కలెక్టరేట్ నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణానికి అవసరమైన భూమి, సర్వే నంబర్లతో కూడిన నివేదికను ప్రభుత్వానికి పంపాలన్నారు.

బాపట్లలో హెలిప్యాడ్ ఏర్పాటుకు తగిన స్థలాన్ని ఎంపిక చేసి నివేదిక ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. మే 30వ తేదీన బాపట్ల పట్టణంలో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డీఆర్వో జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శేషగిరిరావు మరియు సంబంధిత మండలాల తహాసిల్దార్లు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముద్దాయికి 3ఏళ్ళ జైలు,రూ.20 వేల జరిమానా

### -నేర ప్రవర్తనలో మార్పురాకుంటే పిడి చట్టం అమలు చేస్తాం-ఎస్పీ ఉమామహేశ్వర్



**రేపల్లె, మే 14, ప్రభాతవార్త:** గంజాయి రవాణా చేస్తున్న నేరంపై గుంటూరుకు చెందిన ముద్దాయి మద్దు రామకృష్ణయ్యకు 3 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ గురువారం గుంటూరు ప్రథమ అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి విఎఎల్ సత్యవతి తీర్పు వెల్లడించారు. 2015 సంవత్సరం ఫిబ్రవరి 23వ తేదీ ఉదయం 9.30 గంటల ప్రాంతంలో రేపల్లె మండలం గుడ్డికాయలంక వంతెన దగ్గర ఆటోలో తరలిస్తున్న 2 కిలోల గంజాయి నేరంపై మద్దు రామకృష్ణయ్యను అప్పటి రేపల్లె సిఐ నాగరాజు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ప్రస్తుత రేపల్లె పట్టణ సిఐ బి.అశోక్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్.కిషోర్‌లు ఎప్పటికప్పుడు కేసును పర్యవేక్షిస్తూ కోర్టులో సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.అశోకవాణి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు, సాక్షుల వాంగ్మూలం, పోలీసులు సేకరించిన భౌతిక సాక్ష్యాధారాలు, నిపుణుల నివేదికల ఆధారంగా న్యాయమూర్తి సత్యవతి తీర్పు చెప్పారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి కేసు వ్యవహారంలో ముద్దాయికి జైలు శిక్షపడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందించారు. యువత భవిష్యత్‌ను దెబ్బతీసే గంజాయి, మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. గతంలో గంజాయి కేసులలో శిక్షపడిన వారి ప్రవర్తనలో మార్పు రాకుంటే పిడి చట్టం ప్రయోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ శాఖ జీరో టాలేరన్స్ విధానంతో ముందుకు సాగుతున్నదని ఆయన పేర్కొన్నారు. అపరిష్కృతంగా నిలిచిన కేసులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళన పక్కాగా ఉండాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వినోద్ కుమార్ సమీక్ష



**బాపట్ల.మే14. ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ప్రక్రియ అత్యంత సమర్థంగా, నిబంధనల ప్రకారం సాగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావులేకుండా పక్కాగా రూపొంది స్తున్నా మన్నారు.

**2002–2024 జాబితాల సరిపోలి**

సంక్షిప్త సవరణ జాబితా రూపకల్పనలో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రస్తుత 2024 జాబితాతో క్షుణ్ణంగా సరిపోల్చే ప్రక్రియ జరుగుతోందని కలెక్టర్ వివరించారు. అద్దంకి నియోజకవర్గం విడిపోయిన తర్వాత జిల్లాలో ప్రస్తుతం ఐదు నియోజకవర్గాలు ఉన్నాయని, 20 మండలాల పరిధిలో మొత్తం 10,50,374 మంది ఓటర్లు ఉన్నారని గణాంకాలను వెల్లడించారు.

పురుషులు: 5,11,325.మహిళలు: 5,38,981ఇతరులు: 68.పోలింగ్ కేంద్రాలు: 1,212 ఫిర్యాదుల పరిష్కారంలో వేగంఓటర్ల మ్యాపింగ్‌లో భాగంగ్గా ఇప్పటివరకు 6.53 లక్షల మంది వివరాలను పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అందిన 1,260 ఫిర్యాదుల్లో ఇప్పటికే 1,255 ఫిర్యాదులనుపరిష్కరించామన్నారు. అదేవిధంగా డబల్ ఎంట్రీలుగా ఉన్న ఓటర్లను గుర్తించి తొలగిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు అందిన 27,520 అర్జీల్లో 23,320 పరిష్కరించామని, కేవలం 489 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 3,711 అర్జీలను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, రాజకీయ పార్టీల నాయకులు రామకృష్ణ, గంగయ్య, ఏ.బాలాజీ రెడ్డి, ఐ.మాల్యాద్రి, డి.రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయవేత్త మోపిదేవి రాజకీయ భవిష్యత్‌కు జగన్ భరోసా

### మోహన్‌కృష్ణ గెలుపు బాధ్యతల అప్పగింత





**రేపల్లె, మే 14, ప్రభాతవార్త:** సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అనుచరునిగా గుర్తింపు పొందిన ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రాజకీయవేత్త మోపిదేవి శ్రీనివాసరావు గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. రేపల్లె నియోజకవర్గం నుండి వేలాది మంది అనుచరులతో భారీ కార్ ర్యాలీలో తాడేపల్లికి చేరుకున్నారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో మోపిదేవి శ్రీనివాసరావు వైకాపాలో చేరటం పట్ల వైకాపాలో జోష్ పెరిగింది. స్వయంగా జగన్మోహన్‌రెడ్డి వైకాపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ మోపిదేవి శ్రీనివాసరావును ఆలింగనం చేసుకున్నారు. తనపై నమ్మకంతో శ్రీనివాసరావు తన రాజకీయ భవిష్యత్ బాధ్యతను తనకు అప్పగించినందున తప్పని సరిగా తగిన సమయంలో తగిన న్యాయం చేస్తానని జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడంతో రేపల్లె వైకాపా శ్రేణులలో సంతోషకరమైన వాతావరణం ఏర్పడింది. అధికారంలోకి రాగానే చట్టసభలలో మోపిదేవి శ్రీనివాసరావుకు సముచితస్థానం కల్పిస్తానని జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. భవిష్యత్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో రేపల్లె నియోజకవర్గ సమన్వయ కర్త పీటా నాగమోహన్‌కృష్ణను గెలిపించాలని పార్టీ నాయకుల, కార్యకర్తల మద్దతు అవసరమని విజ్ఞప్తి చేశారు. వీలు కుదిరినప్పుడు రేపల్లె నియోజకవర్గానికి చెందిన వైకాపా శ్రేణులు, కార్యకర్తలను తన వద్దకు తీసుకువచ్చి పరిచయం చేయాలని మోపిదేవి శ్రీనివాసరావు, పీటా నాగమోహన్‌కృష్ణలకు జగన్ సూచించారు. ఈ సందర్భంగా మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. 175 నియోజకవర్గాలలో వైకాపా గెలుపుకు తనకు ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుభవం మేరకు కృషి చేస్తానని తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో పీటా నాగమోహన్‌కృష్ణ గెలుపు ఖాయమని ఆయన స్పష్టం చేశారు. వైకాపాలో చోటు చేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలతో పార్టీ శ్రేణులలో ఐక్యతారాగం వెల్లివిరుస్తోంది. జగన్మోహన్‌రెడ్డి ప్రకటనతో పార్టీ వర్గాలలో గత కొంతకాలంగా నెలకొన్న ఆందోళనకు తెరపడింది. అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోతూ పార్టీ సంక్షేమంతో పాటు అధికార లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేయడం సర్వత్రా ఆలోచింపజేస్తోంది. వైఎస్ఆర్‌పార్టీని తిరిగి అధికారంలోకి తేవాలనే సంకల్పంతో ప్రజలు ఉన్నారని జగన్మోహన్‌రెడ్డి గుర్తు చేయడం నాయకులలో మరింత ఉత్సాహానికి కారణమవుతోంది. ఇదిలా ఉంటే రేపల్లె నియోజకవర్గం నుండి మోపిదేవి శ్రీనివాసరావు వెంట బేతపూడి కోటేశ్వరరావు, బెల్లంకొండ బలరాం, కంచర్ల సజ్జనరావు, బండి శ్రీనివాసరావు, అంబటి నాగేశ్వరరావు, మహిళా నాయకులు తదితరులు తాడేపల్లికి తరలివెళ్ళారు.

# విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### వార్డు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారిణి విజయలక్ష్మి



**బాపట్ల.మే14, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇమ్మడిశెట్టివారిపాలెం స్వర్ణ వార్డు కార్యాలయాన్ని జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారిణి సిహెచ్. విజయలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను ఆమె నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయపాలన పాటించాలన్నారు. విధులకు ఆలస్యంగా హాజరవుతున్న సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని వారు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్డు పరిధిలో ఈకేవైసీ నమోదు ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, వార్డు సభలు నిర్వహించి వంద శాతం ఈ కేవైసీ పూర్తయ్యేలా చూడాలన్నారు. సిబ్బంది సర్వేలు లేదా ఇతర క్షేత్రస్థాయి విధులకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా ఖిమూమెంట్ రిజిస్టర్ఖి మరియు మూమెంట్ బోర్డ్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. సమాచారం లేకుండా కార్యాలయం వీడితే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అర్బన్ స్వర్ణ వార్డు అధికారిణి శ్రీమతి రాధా మరియు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**తెనాలి మే14(ప్రభాతవార్త):** హనుమజ్జయంతి వార్షిక ఉత్సవాల్లో భాగంగా, పట్టణంలోని నెహ్రూ రోడ్డు లో వేంచేసిన శ్రీ వీరప్రతాప ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు, స్వామివారి వార్షికోత్సవాల్లో భాగంగా, గురువారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చిన్నారులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీవీరప్రతాప ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వార్షిక ఉత్సవాల్లో భాగంగా, గురువారం శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య కళాకేంద్రం విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల వివిధ రకాల వేషధారణాలు భక్తులను అలరించాయి. ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## గుర్తుతెలియని యువకుడు మృతి



**రేపల్లె, మే 14, ప్రభాతవార్త:** రేపల్లె మండలంలోని రావి అనంతవరంలో బుధవారం సాయంత్రం పంటకాల్వలో ఈత వేస్తున్న ముగ్గురు స్నేహితులలో గుర్తు తెలియని ఓ యువకుడు నీటిలో మునిగిపోయి ఊపిరాడక మృతి చెందాడు. పక్కనే ఉన్న ఇరువురు స్నేహితులు భయపడి అక్కడి నుండి వెళ్ళిపోవడంతో గమనించిన స్థానికులు రక్షించేందుకు ప్రయత్నించి నప్పటికీ అప్పటికే 17-20 సంవత్సరాల వయసు కలిగిన యువకుడు మృతి చెందాడు. ఈ యువకుని మృతి వివరాలు తెలియడంలేదని ఎవరికైనా ఆచూకీ తెలిస్తే వెంటనే తెలియజేయాలని రేపల్లె పట్టణ సిఐ బి.అశోక్ కుమార్ గురువారం కోరారు. పెనుమూడి విఆర్‌వో జె.రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణ పై పట్టు సాధించాలి

### -కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు -ఆన్‌లైన్ శిక్షణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల,మే14. ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా చేపట్టిన ఖిస్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ఖి ప్రక్రియపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని భారత ఎన్నికల కమిషన్ ఆదేశించింది. గురువారం న్యూఢిల్లీ నుంచి అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా తయారీలో అనుసరించాల్సిన మెళకువలు, సాంకేతిక అంశాలపై ఈసీఐ కీలక సూచనలు చేసింది. ప్రధానంగా:సాంకేతికత వినియోగం ఈసీఐ నెట్ వాడకంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జాబితా సరిపోల్చడం: ఓటర్ల జాబితాను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పక్కాగా సరిపోల్చే విధానంపై శిక్షణ ఇచ్చారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ సమయంలో ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిగంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరపు లంకలో హనుమాన్ చాలీసా అష్టోత్తరశత పారాయణం



**కొల్లిపర మే14(ప్రభాతవార్త):** కొల్లిపర మండల పరిధిలోని అన్నవరపులంక కోదండ రామస్వామి వారి దేవస్థానం నందు హనుమాన్ చాలీసా అష్టోత్తర శత పారాయణం గురువు నల్లపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సీతారామాంజనేయ భజన భక్త బృందం నేతృత్వంలో 108 పర్యాయములు నిర్వహించడం జరిగినది అనంతరం ప్రసాద వితరణ జరిగినది గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆనంద ఉత్సాహములతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ మహా పఠనమును నిర్వహించటం నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు హనుమాన్ చాలీసా పఠనం నందు నల్లపాటి దివ్యశ్రీ ,అందె తన్మయి , కళ్యాణం పార్థు ,అందె బాలచంద్రమోళి, కళ్యాణం వెంకటేశ్వరరావు భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో4వార్డుల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం



**తెనాలి మున్సిపాలిటీ మే14,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణ పరిధిలోని పినపాడు రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద, అవుట్ లెట్ వాల్ షట్టర్ ఫెయిల్ అవ్వటంతో, 25,26,27,28 వార్డుల్లో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీనిపై మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు వివరణనిస్తూ, వాటర్ ట్యాంక్ అవుట్ లెట్ వాల్ షట్టర్ ఫెయిల్ అవటంతో మంచినీటి సరఫరాకి ఆటంకం ఏర్పడిందని ,సిబ్బందితో మరమ్మత్తులు జరుగుతున్నాయని, సాయంత్రానికి ఆయా వార్డులకు మంచినీటిని పునరుద్ధరిస్తామని, కమీషనర్ తెలిపారు. కావున ప్రజలు అసౌకర్యాన్ని గమనించి పురపాలక సంఘ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జగన్‌తో గాదె మధుసూదన రెడ్డి భేటీ

### పర్చూరులో పార్టీ బలోపేతం పై చర్చ.!



**పిట్టల వానిపాలెం,మే14, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు మరియు పార్టీ బలోపేతానికి చేపట్టిన చర్యలను జగన్‌కు వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో కేడర్‌ను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నట్లు మధుసూదన రెడ్డి తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కార్యకర్తలకు అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఈ సందర్భంగా జగన్ ఆయనకు సూచించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో పర్చూరు గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడేలా శ్రమిస్తామని, అధినేత నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మధుసూదన రెడ్డి పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే మన లక్ష్యమని పర్చూరు నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సమావేశంలో పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. జగన్‌ను కలిసిన వారిలో మధుసూదన రెడ్డి వెంట వెళ్ళిన అనుచరులు, స్థానిక నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నర్రా సుబ్బయ్యను పరామర్శించిన పారేపల్లి మహేష్



**నిజాంపట్నం, మే 14, ప్రభాతవార్త:** కంటి ఆపరేషన్ చేయించుకున్న జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య త్వరగా కోలుకోవాలని బిసి సంక్షేమ సంఘం యువజన ఎపి రాష్ట్ర అధ్యక్షుడు పారేపల్లి మహేష్ ఆకాంక్షించారు. గురువారం నిజాంపట్నంలోని ఆయన స్వగృహంలో జడ్‌పిటిసిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అనంతరం మహేష్‌ను సుబ్బయ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు హనుమంతరావు, గంగరాజు, శ్రీనివాసరావు, శివరాకేష్, సునీల్, నాగరాజు తదితరులున్నారు.

## నీట్ పేపర్ లికేజిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి : సాంబశివుడు



**తెనాలి, మే14,(ప్రభాతవార్త):** ఎంబీబీఎస్ లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ యుజి 2026 ప్రశ్నపత్రం లీక్ కావటం పై కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా భారతీయ జనతా పార్టీ నేతలు స్పందించాలని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. గురువారం తెనాలి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణుల సమక్షంలో డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావటం కేంద్ర ప్రభుత్వ అసమర్ధతేనని, దీనిపై కేంద్రప్రభుత్వం విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది పైగా విద్యార్థులు నీట్ ప్రవేశ పరీక్ష రాశారని, ఇందుకోసం విద్యార్థులు, లక్షల రూపాయలు ఫిజులుకట్టి, కోచింగ్ తీసుకుని పరీక్షలు రాస్తే, కొందరు అవినీతిపరుల కారణంగా, ప్రశ్నాపత్రం లీక్ అయ్యి విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరముగా తయారైందని, దీనికి కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. పరీక్ష తిరిగి నిర్వహిస్తామని ప్రకటించారు కాని, ఎప్పుడనేది ప్రకటించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శేషిధర్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ యన్నం శెట్టి శివరాకృష్ణ, పి. శివకుమార్, పి.స్టీవెన్ బాబు, భీమా రమేష్, వై. శంకర్, కృష్ణ, అయ్యప్ప, అఖిల్, శ్రీను, సాయి, ఎన్. మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపర సచివాలయాల్లో తనిఖీ నిర్వహించిన ఇన్చార్జి ఎంపీడీవో భార్గవ్



**కొల్లిపర,మే14,(ప్రభాతవార్త):** సచివాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించాలని ఇన్చార్జి ఎంపీడీవో భార్గవ్ పేర్కొన్నారు. గురువారం కొల్లిపర మండలంలోని కొల్లిపర, చివలూరు గ్రామాల్లోని సచివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించిన ఆయన సచివాలయాలకు వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా సిబ్బంది సమయపాలన పాటించి విధుల్లో అలసత్వం లేకుండా ప్రజలకు తగు సూచనలు ఇస్తూ, సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పట్ల జవాబుదారీగా ఉండాలన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.

## రైల్వే నిర్మాణ పనుల పరిశీలన

**రేపల్లె, మే 14, ప్రభాతవార్త:** రేపల్లె రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను గురువారం గుంటూరు డివిజన్ అడిషనల్ డివిజనల్ మేనేజరు శ్రీనివాస్ తనిఖీ చేశారు. ప్రత్యేక రైలులో తెనాలి-రేపల్లె రైలు మార్గాన్ని తనిఖీ చేస్తూ రేపల్లె రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల్లో బాధ్యతారాహిత్యం పెరిగిపోతోంది: సీఎం చంద్రబాబు అసహనం



విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి: ఉన్నత స్థాయి అధికారుల్లో బాధ్యతారాహిత్యం పెరిగిపోతుందని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ వైఖరి మారకుంటే తీవ్ర స్థాయిలో చర్యలుంటాయని హెచ్చరించారు.సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శిలు సకాలంలో రాకపోవటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. సమయానికి రాని అధికారుల నుంచి వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు.సమావేశానికి కార్యదర్శులు సకాలంలో హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు మొదటి అజెండాగా పెట్టాలని గత రాత్రే సీఎం సీఎస్ కె. విజయానంద్‌కు స్పష్టం చేశారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడంతో వారికి ఖిసమాచారం సరిగ్గా ఇవ్వలేదా? అని విజయానంద్‌ను ప్రశ్నించారు. సమాచారం ఇచ్చానని విజయానంద్ బదులిచ్చారు.సమయపాలన పాటించని అధికారుల తీరుపై సీఎం మండిపడ్డారు. సమయానికి రాని అధికారుల నుంచి వెంటనే వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జరిగే సమావేశాల విషయంలో అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

# కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యంతో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరం

## - సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు

తిరుపతి,మే 14ప్రభాత వార్త ప్రతినిధి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరక్ష్య కారణం గానే దేశంలో నీట్ పరీక్ష రాసిన 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు, మానసిక పరిస్థితి గందరగోళంగా మారిందని సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోడీ ఈవెంట్లు నిర్వహించడంలో అంద వేసిన చేయని ఎద్దేవా చేశారు. పరీక్షలకు ముందు విద్యార్థులను పిలిపించుకుని ఏకాగ్రత తో చదవాలని, ఆత్మ స్థైర్యంతో పరీక్షలు రాయాలని విద్యార్థుల భుజం తట్టి చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. అయితే దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులు రాసిన నీట్‌పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కాకుండా ఆపడం కేంద్రానికి చేతకాలేదన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు లీక్ అవడం వెనుక బిజెపి యువమోర్చా నేతల ప్రధాన భాగస్వామ్యం ఉందని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుస్తోందని ఆయన ఆరోపించారు. బుధవారం తిరుపతిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు 89 సార్లు ప్రశ్నాపత్రాలు బయలకు వచ్చాయని ఆయన మండిపడ్డారు. ఇందులో 48 సార్లు ప్రశ్నాపత్రాలను తిరిగి ముద్రించి పరీక్షలు నిర్వహించారన్నారు. గతంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో ఎంతో పగడ్బందీగా నీట్ పరీక్షలు జరిగేవని ఆయన చెప్పారు. అలా కాకుండా ప్రైవేట్ ఏజెన్సీకి నీట్ పరీక్షలు నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో 140 ప్రశ్నలకు గాను 130 ప్రశ్నలు లీకయ్యాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. 2024 లో నీట్ పరీక్షలకు డైరెక్టర్ జనరల్ గా వ్యవహరించి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని వ్యక్తిని చత్తీస్గడ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారంటే అక్రమార్కులకు బిజెపి ఎంత అండగా నిలుస్తుందో అర్థమవుతోందన్నారు.



ఇప్పటికైనా నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి ఇందుకు కారణమైన అసలు దోషులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, పిసిసి కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు,నెల్లూరు ఇన్‌ఛార్జి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, పుంగు నూరు నియో జకవర్గం ఇంచార్జ్ మురళి మోహన్ యాదవ్,,చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ

## - ఆంధ్రప్రదేశ్ సినీ రాజధానిగా తిరుపతి



తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతిలో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ నిర్మాణానికి పారడాక్స్ పిక్చర్స్ స్టూడియోస్ చేస్తున్న కృషిని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ అభినందించారు. పారడాక్స్ పిక్చర్స్ వ్యవస్థాపకురాలు,సినీ నిర్మాత కావ్య, సినీ నటుడు జయంత్ కలిసి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి విస్తరణపై విస్తృత స్థాయి చర్చలు నిర్వహించారు. నిర్మాతగా మారిన కావ్య, ఆంధ్రప్రదేశ్‌లోనే భారీ స్థాయిలో తెలుగు పాన్‌ఇండియా చిత్రాలను నిర్మించడంతో బాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ స్థాయి సినీ మౌళిక సదుపాయాల అభివృద్ధికి పారడాక్స్ పిక్చర్స్ రూపొందించిన దీర్ఘకాలిక విజన్‌ను మంత్రికి వివరించారు. ఈ విజన్‌లో భాగంగా జయకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న తమ పాన్‌ఇండియా చిత్ర వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ చిత్రం పూర్తిగా తిరుపతిలోనే నిర్మితమవుతోందని, ఇందులో బల్గేరియా, జింబాబ్వే, జపాన్, టోగో, ఆఫ్రికా తదితర దేశాలకు చెందిన నటీనటులు , కళాకారులు పాల్గొంటున్నారని నిర్మాత కావ్య తెలిపారు. అంతర్జాతీయ సినీ సహకారాలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావాలనే తమ నిర్మాణ సంస్థ లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రముఖ వ్యక్తి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న మరో ప్రతిష్టాత్మక బయోపిక్ చిత్రం కూడా తిరుపతిలో విస్తృతంగా చిత్రీకరణ జరుపుకుంటోందని మంత్రికి వివరించారు. నిర్మాత కావ్య మాట్లాడుతూ పారడాక్స్ పిక్చర్స్ ఇప్పటికే తిరుపతిలో పూర్తిస్థాయి సినీ మౌళిక సదుపాయాలతో కూడిన ఫీచర్ ఫిల్మ్ ప్రొడక్షన్ సంస్థగా ఏర్పాటైందని తెలిపారు. దర్శకులు, సినిమాటోగ్రాఫర్లు, ప్రొడక్షన్ డిజైనర్లు, సెట్ డిజైనర్లు, ఎక్విప్‌మెంట్ రెంటల్ ఏజెన్సీలు, సాంకేతిక నిపుణులు, కొరియోగ్రాఫర్లు, జూనియర్ ఆర్టిస్టు, చైల్డ్ ఆర్టిస్టు, కాస్ట్యూమ్ డిజైనర్స్ , మేకప్ ఆర్టిస్టు మరియు ఫిల్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చెందిన విభిన్న విభాగాలను తిరుపతిలో ఒకే వేదికపైకి తీసుకువచ్చామని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా ఫిల్మ్ సిటీస్, ఫిల్మ్ స్టూడియోలు, ప్రొడక్షన్ సౌకర్యాలు, పోస్ట్‌ప్రొడక్షన్ ఎకోసిస్టమ్స్, శిక్షణా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటు పై కూడా చర్చలు జరిగాయి. యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం, సినీ మౌళిక సదుపాయాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించారు.



# పొదుపు చర్యలు దశలవారీగా అమలు

## కేబినెట్‌లో డి.సిఎం పవన్ సూచనకు సిఎం చంద్రబాబు సానుకూల స్పందన

విజయవాడ, మే14,ప్రభాతవార్తప్రతినిధి:ప్రధాని నరేంద్రమోడీ సూచించిన పొదుపు సూత్రాలను పాటించడం తప్పని సరని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఈ విషయంలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో ప్రధాని సూచించిన పొదుపు చర్యలపై జరిగిన చర్చలో డీసీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం చేసిన ప్రతి సూచనను పాటించాలన్నారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చునన్నారు,అయితే పొదుపు చర్యలు ఒక్కసారిగా ప్రజల్ని భయపెట్టే విధంగా కాకుండా దశల వారీగా చేపడదామని సూచించారు. పవన్ సూచనలకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ప్రతీ నిర్ణయానికి 48గంటల ముందు ప్రజల్ని సన్నద్ధం చేసి సమయం తీసుకుని ప్రకటన చేద్దామని సీఎం అన్నారు. తమ తమ శాఖల పరిధిలో పొదుపు చర్యలు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాలపై అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాలని కార్యదర్శులకు ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్ మెంట్ ప్లాన్ కింద లక్ష కోట్ల ఖర్చు ప్రణాళికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాన్వాయ్ సగానికి కుదించుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలన్న ప్రధాని మోదీ సూచన మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను కుదించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. జిల్లా పర్యటనల్లోనూ వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని నిర్ణయించారు.

# తడ వద్ద ప్రైవేటు బస్సు బోల్తా



తిరుపతి,మే 14ప్రభాత వార్తప్రతినిధి: తిరుపతి జిల్లాలోని తడ శివాలయం సమీపంలో జాతీయ రహదారి రక్షణ గోడను ప్రైవేట్ బస్సు ఢీ కొంది. ఈ సంఘటనలో ప్రైవేటు బస్సు బోల్తా పడింది. శ్రీసిటీకి కార్మికులు, శిక్షణ విద్యార్థులతో వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దొరవారిసత్రం నుండి శ్రీసిటీలోని ఓ పరిశ్రమకు బయలుదేరిన ఈ బస్సులో దాదాపు 30 మంది ప్రయాణిస్తున్నారు. చీరాల ఇంజినీరింగ్ కాలేజీ, ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీకి చెందిన డిప్లొమా విద్యార్థులు టీవీఎస్ పరిశ్రమలో ఇంటర్న్‌షిప్ కోసం వెళ్తున్నారు.

ఈ ఘటనలో కృష్ణతేజ, రక్షి తశ్రీ, మనోజ్, హర్షద్, అఖిల తీవ్రంగా గాయపడ్డారు. స్వల్ప గాయాలైన వారిని స్థానికంగా చికిత్స అందించగా, తీవ్రంగా గాయపడిన రక్షి తశ్రీని సూళ్లూరుపేటకు తరలించారు.

## తిరుపతి జిల్లా నాగలాపురం మండలంలో రూ.1.57 కోట్లతో 68 జల సంరక్షణ పనులు

### - నీటి సంరక్షణ పనులతో 3,612 ఎకరాలకు సాగునీరు

తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని నాగలాపురం మండలంలో 1.57కోట్ల రూపాయలతో 68 జల సంరక్షణ పనులు మొదలయ్యాయి. నీటి సంరక్షణ పనులతో 3,612 ఎకరాలకు సాగునీరు అందనుంది. మండలంలోని వేంబాకం, కొట్టాకాడు, నాగలాపురం, రాజుల కండ్రిగ, సదాశివ శంకరాపురం పంచాయతీ రైతులకు సాగునీటి ప్రయోజనం చేకూరుతుంది. జలధార–జలహారతితో రైతులకు రెట్టింపు ప్రయోజనం కలిగే ఈపనులు చేపడుతున్నారు. పూడికతీతతో మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్న కాలువలు, నిండుకుండలా మారే చెరువులు, పెరుగుతున్న భూగర్భ జలాలు రైతు జీవితాల్లో కొత్త ఆశల విత్తనాలు నాటుతున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్తుకు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి, ఆనందాన్ని ఒకేసారి అందిస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## టిటిడి ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు రూ.1.51 కోట్లు విరాళం



తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. అన్ని పథకాలకు దాతలు ఇతోదికంగా విరాళాలందించగా ప్రస్తుతం ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు మరిన్ని నిదులు సేకరించే దిశగా టిటిడి పాలకమండలి, టిటిడి అదికారులు దాతలను ప్రోత్సహిస్తున్నారు. గురువారం ఉదయం రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఎం.ఎస్ ప్రసాద్ టిటిడి వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు 1.51 కోట్లు రూపాయలు విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డిడిని అందజేశారు.

## తిరుమలలో అమలుకాని పేపర్‌కప్స్ నిషేధం

### - యధేచ్ఛగా మఠాల్లో అనుమతి



తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలను పర్యావరణ పరిరక్షణ దిశగా, కాలుష్య నియంత్రణకు టిటిడి కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటికే గత ఆరేళ్ళుగా ప్లాస్టిక్ నీళ్ళ సీసాలు, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించింది. అదేగాక కొండపై టీ దుకాణాల్లోనూ, ఇతరత్రా హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లోనూ ప్లాస్టిక్ నీళ్ళసీసాలు నిషేదించి ఆ స్థానంలో గాజుసీసాలో నీళ్లను అందిస్తున్నారు. టీ,కాఫీ, పాలు వంటి ద్రవపదార్థాలు వినియోగానికి పేపర్‌కప్పులు బదులు గాజు,స్టీల్ గ్లాసులు వినియోగిస్తున్నారు. తిరుమలలో పేపర్‌కప్పులు కూడా ఆరోగ్యశాఖ నిషేధించింది. అయితే పలు రకాలుగా ప్రైవేట్ ఫంక్షన్‌లు జరుపుకునే మఠాలు, టిటిడి కాటేజీల వద్ద ఈ పేపర్‌కప్పులు కనిపిస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. కళ్యాణం మండపాలు, వివాహ వేదికల్లో యధేచ్ఛగా పేపర్‌కప్పులు వాడకం ఉంటుందని చెబుతున్నారు. యాత్రికుల శ్రేయస్సు కోసం వేడి పానియాలైన టీ, కాఫీ ,పాలు లాంటి వేడి పానియాలు పేపర్ కఫ్ ద్వారా అందించరాదని ఆదేశాలు జారీ చేసి అందుకు అనుగుణంగా సంబంధిత దుకాణాల్లో గాజు, స్టీల్ గ్లాసు గాకుండా పేపర్ కఫ్ వాడితే వారికి జరిమానాలు విధిస్తున్నారు. శుభ కార్యాలలో తిరుమలలో ఇలా వందలు, వేల సంఖ్యలో వీటి వినియోగం ఉంటున్నా ఆరోగ్యశాఖ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వెలిబుస్తున్నారు.

## 28 నుండి నారాయణవనం కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి జిల్లా నారాయణవనంలో కొలువైన పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుండి జూన్ 5వ తేదీ వరకు వైభవోపేతంగా నిర్వహించనున్నారు. మే 27న సాంప్రదాయబద్ధంగా అంకురార్పణ కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.ఆకాశరాజు నిర్మించిన ఈ పుణ్యక్షేత్రం పద్మావతీ దేవి అవతరించిన పవిత్ర స్థలంగా నారాయణవనం ప్రసిద్ధి చెందింది. ఆకాశరాజు పుత్రకామేష్టి యాగ సమయంలో స్వర్ణహలంతో భూమిని దున్నుతుండగా పద్మంపై వెలసిన దివ్య శిశువును కనుగొని"పద్మావతి" అని నామకరణం చేశారు. అనంతరం శ్రీనివాసుడు వేటకు విచ్చేసిన సందర్భంలో పద్మావతీదేవిని దర్శించి, ఆకాశరాజు అనుమతితో సకల దేవతల సమక్షంలో వివాహం జరిగింది. ఆ దివ్య కల్యాణ ఘట్టానికి చిరస్మరణగా ఆకాశరాజు నారాయణవనంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి వక్షస్థలంలో మహాలక్ష్మీ మ్రదేవి కొలువై ఉండగా, ఆలయ ప్రాంగణంలో పద్మావతి అమ్మవారు, గోదాదేవి అమ్మవార్ల సన్నిధులు భక్తులకు దర్శనమిస్తాయి. అలాగే కోదండరామస్వామి, రంగనాథస్వామి,రాజమన్నార్‌స్వామి ఉపాలయాలు ఈ క్షేత్ర మహిమను మరింత పెంచుతున్నాయి. కాగా బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయంలో మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పులు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పవిత్ర ద్రావణాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలపై స్వామి, అమ్మవారు విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.

# 26న ఖాళీ గోనె సంచుల ఇ-వేలం

తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టిటిడి అనుబంధ ఆలయాల్లో వినియోగించిన ఖాళీ గోనె సంచులను 2026-27 సంవత్సరానికి ఈనెల26న ఈ వేలం ద్వారా విక్రయించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వాళ్ళు మే 25 మధ్యాహ్నంలోపు ఆన్‌లైన్‌లో 75వేల రూపాయలు ఇఎండీ చెల్లించాలి. ఇతర వివరాలకు టిటిడి మార్కెటింగ్ కార్యాలయం, తిరుపతిని కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చు.

# తిరుపతిలోనూ వేలాదిమంది భక్తులకు టిటిడి వసతికల్పన

## - విశ్రాంతి సముదాయాల్లో లాకర్, విశ్రాంతి, అన్నప్రసాదాలు సేవలు



తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి: దేశవిదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు తిరుపతిలో కూడా టిటిడి వసతికల్పన చేస్తోంది.ఇందుకోసం తిరుపతిలోని శ్రీనివాసం, మాదవం, విష్ణునివాసం, ఎస్వీవిశ్రాంతి భవనం, రేణిగుంట సమాచార కేంద్రంలో భక్తులకు వసతి సదుపాయం ఉంది. అన్ని విశ్రాంతి సముదాయాల్లోనూ సామాన్యభక్తులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ టిటిడి లాకర్లు, విశ్రాంతి హాళ్ళు, అన్నప్రసాదం ఉచితంగా అందిస్తోంది. టిటిడి నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం అమలుచేస్తోంది.తిరుమలేశుని దర్శనం కోసం ప్రతిరోజూ దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం, వైద్య తదితర సౌకర్యాలను టిటిడి అందుబాటులో ఉంచింది. భక్తుల కోసం తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, మాధవం, ఎస్వీ గెస్ట్ హౌస్, పద్మావతీ గెస్ట్ హౌస్, తిరుచానూరు తోళ్లప్ప గార్డెన్స్ వంటి వసతి సముదాయాలను టిటిడి నిర్వహిస్తోంది. వీటితో పాటు డార్మిటరీలు, ఉచిత లాకర్లు, మరుగుదొడ్లు, స్నాన పుగదులు, ప్రథమ చికిత్స కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి.


BEFORE THE COURT OF HONORABLE DEBTS RECOVERY TRIBUNAL II
AT HYDERABAD
O.A NO: 342 OF 2025

Between:
**M/S Karnataka Bank Limited** Mahaveera Circle, Kankanady, Mangalore 575002 rep by its Branch Manager,Kukatpally branch Sri Kothakapu Rajeshwar Reddy ,S/o Sri. Kotha Kapu Srinivas Reddy aged about 36 yrs, Gender: Male, Occ: Branch manager M/S Karnataka Bank Limited at Plot no:42,43 Prathima Arcade KPHB VI phase, Kukatpally, Hyderabad 500085 ..........APPLICANT

And

1. **Mr Madineni Indrasena Chowdary,** s/o Madineni Chinna Parvatahala, aged about 44 years, Gender male, residing at 2-170 Ankampalli, Ankampalli Beluguppa, Ananthapur dist, Andhra Pradesh, 515741
2. **Ms. Chunduru Meghana,** D/o Srinivasa Rao, aged about 25 years, Gender Female, residing at 3-751, Undavali center, Guntur, Andhra Pradesh, -522501
3. **Mr Madineni Uma Maheswara Naidu**, s/o Madineni Chinna Parvathaiah, aged about 48 years, Gender male, residing at 2-170 Ankampalli, Ankampalli Beluguppa, Ananthapur dist, Andhra Pradesh, 515741
4. **Mr Kota Seethapathi Rao**, s/o Kota Vajradara Rao, aged about 66 years, Gender male, residing at Rao 2 340/13 near Kotha Saibaba Temple, Guntur, Andhra Pradesh, 522501, ....... DEFENDANTS

Please take notice that the applicant has filed the above O.A for recovery of money. The above said case is posted to 15-05-2026 at 10.30 A.M. in the above Court. The Defendants may approach this Honorable Court with valid documents either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

SCHEDULE OF PROPERTIES

1. Plot No.98 of Sri. M. Umamaheshwara Naidu with land measuring 233.33 Sq. Yards situated at Sy. No.361/1, 359-1D, 359-1C, Kalyandurgam Gram Polam, Kalyandurgam Municipal Area, Ward No.9, Opp: Vidya Nagar, Ananthpur District
2. 2.Plot No.97 of Sri. M. Umamaheshwara Naidu with land measuring 233.33 Sq. Yards situated at Sy. No.361/1, 359-10, 359-1C, Kalyandurgam Gram Polam, Kalyandurga m Municipal Area, Ward No.9, Opp: Vidya Nagar, Ananthpur District

//BY ORDER OF THE COURT//

TSS Krishna
Advocate
OFF : H.No.6-3-167/A/29, Vikaspuri colony, near A.G's colony , Hyderabad-500038 Mobile; 7396970010, E-mail: tsskrishna@gmail.com


# టిటిడిలో పొదుపుమంత్రం అమలయ్యేనా? పదుల సంఖ్యలో వాహనాలు సొంతపనులకే!

## - ఒకటి దాటితే వాహనాలు వెనక్కిచ్చేస్తారా?

తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి: హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో వాహనాల వినియోగంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పొదుపుమంత్రం అమలవుతుందా?అనే సందిగ్ధ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కొందరు అధికారులు ఏకంగా టిటిడి వాహనాలను తమతమ కుటుంబసభ్యులకు, సొంత పనులకు వాడుకుంటున్నారనే ప్రచారం ఉంది. టిటిడిలో రవాణావిభాగం నిర్వహిస్తున్న రికార్డుల్లో కూడా కొంతమంది లెక్కకు మించి వాహనాలను వినియోగించుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పుడు పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పొదుపు సూచనలపై ఆయన స్పందించారు. పిఎం మోదీ సూచనలతో రాష్ట్రంలోనూ మంత్రులు,ఉన్నతాదికారులు, ప్రజాప్రతినిధులు వినియోగిస్తున్న వాహనాల సంఖ్యను భారీగా కుదించి వారంలో ఒకరోజు ప్రభుత్వ ప్రజారవాణా బస్సుల్లో, మెట్రోల్లో వెళ్ళాలని సూచించారు. ఇదే క్రమంలో సిఎం, డిసిఎం, మంత్రులు కొందరు తమ వాహనాల శ్రేణిని బాగా కుదించేసుకున్నారు. ఈ పొదుపు మంత్రం టిటిడిలో అమలుచేస్తారా అనేది సందిగ్ధత చర్చ మొదలైంది. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని,దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని సిఎం తెలిపారు. ఇంటి నుంచే పనిచేసే పరిస్థితి వస్తుందని,దీనిని ప్రోత్సహించాలని సూచించారు. అయితే టిటిడిలో ఈ వాహనాల దుబారాను ఎంతవరకు కట్టడిచేయగలరనేది ఇప్పుడు ఉద్యోగవర్గాల్లో ప్రధాన చర్చ జరుగుతోంది. టిటిడిలో రవాణావిభాగం కూడా ఒకకీలకం.సూపరింటెండెంట్ స్థాయి నుండి ఉన్నతస్థాయిలో ఇఒ,అదనపు ఇఒలు,జెఇఒలు,డిప్యూటీ ఇఒల వరకు టిటిడి వాహనాలను కేటాయించింది. ఇప్పటికే తక్కువశాతంలో విద్యుత్‌తో నడిచే వాహనాలను యాత్రికులను చేరవేసేందుకు ఉచిత ధర్మరధాలు, కొందరు కార్లు వినియోగిస్తున్నారు. సుమారుగా 350వరకు పలు రకాల వాహనాలు ఉన్నాయి. ఇందులో ఇఒకు మూడు కార్లు కేటాయించారు.ఒక వాహనం ఇఒ వినియోగించుకొంటుండగా మరో రెండు వాహనాల్లో ఒకటి కుటుంబసభ్యులకు మరొకటి రిజర్వులో ఉంటుంది. ఇక అదనపు ఇఒ అధికారికి ఇదే రీతిలో వాహనాలు ఉంటాయి. జెఇఒలకు ఒక్కో వాహనం కేటాయించారు. డిప్యూటీ ఇఒ హోదా అధికారులకు 15మంది వరకు ఉండగా ఒక్కొక్కరికి ఒక్కో వాహనం విద్యుత్‌తో నడిచేవి వినియోగిస్తున్నారు. కొన్ని విభాగాల్లో ఎఇఒలు, సూపరింటెండెంట్ స్థాయి అధికారులకు వాహనాలు కేటాయించారు. ఇంజనీరింగ్ విభాగంలో సిఇ,ఎస్ఇల నుండి డిఇఇలు, డిఇల వరకు లెక్కకు మించి వాహనాల వినియోగం ఉందనేది టిటిడిలో పెద్ద దుమారం. టిటిడి ఛైర్మన్ వినియోగించే కారు ఒక్కటే.

# సత్యసాయి స్కీంను బోర్డు ద్వారానే కొనసాగించాలి: సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

## - జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం స్పందించకపోతే మే 18న కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో సత్యసాయి త్రాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి 5 నెలల బకాయి వేతనాలు, గ్రాట్యుటీ చెల్లించాలని, అలాగే స్కీంను బోర్డు ద్వారానే కొనసాగించాలని కోరుతూ గురువారం అనంతపురంలోని గణేనాయక భవన్‌లో నిర్వహించిన కార్మిక, రైతు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1998 సంవత్సరంలో ప్రారంభమైన శ్రీ సత్యసాయి బాబా వాటర్ సప్లై స్కీమ్ ద్వారా సుమారు 9 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతోంది. 850 గ్రామాలకు సేవలు అందిస్తున్న ఈ పథకంలో 543 మంది కార్మికులు రాత్రింబవళ్ళ కష్టపడి పనిచేస్తున్నారు. కరోనా కాలంలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోకుండా సేవలందించిన కార్మికులకు నేడు వేతనాలు, గ్రాట్యుటీ బకాయిలు పేరుకుపోవడం దురదృష్టకరమని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.2021 సంవత్సరం నుంచి స్కీం నిర్వహణను టెండర్ విధానంలో కాంట్రాక్టర్లకు అప్పగించడం, ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం, లబ్ధిదారుల నుంచి 30 శాతం నిధులు వసూలు చేసే నిబంధన అమలు కాకపోవడం వల్ల ప్రతి ఏడాది కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సమావేశం పేర్కొంది.సత్య వాటర్ స్కీం నిర్వహణకు ప్రతి సంవత్సరం కరెంట్ బిల్లులు, రిపేర్లు, కార్మికుల వేతనాలు తదితర ఖర్చులతో కలిపి సుమారు రూ.100 కోట్లు అవసరమవుతున్నాయని సమావేశంలో పలువురు నేతలు, కార్మికులు వివరించారు. 1998లో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా పాడైపోయే స్థితికి చేరుకుందని, దానిని పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పది నియోజకవర్గాలకు సురక్షితమైన త్రాగునీరు అందిస్తున్న ఈ కీలకమైన పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికే పంచాయతీల వద్ద తగిన నిధులు లేక కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నందున, ఈ స్కీంను జిల్లా పరిషత్ లేదా పంచాయతీలకు అప్పగించడం అంటే పథకాన్ని నిర్వీర్యం చేయడమే అవుతుందని సమావేశం హెచ్చరించింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల బకాయి వేతనాలు, గ్రాట్యుటీ వెంటనే చెల్లించి సమ్మెను పరిష్కరించాలని, లేనిపక్షంలో 18వ తేదీ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

# రేపల్లె-తెనాలి రైలుమార్గంలో మొక్కజొన్న రైతుల చర్యలతో పొంచిఉన్న అగ్ని ప్రమాదం

5వపేజీ తరువాయి



పరిస్థితులు ఏర్పడుతున్నాయి.నేల ఉపరితలంపై వేడి పెరిగి తేమ శాతం తగ్గిపోతోంది.మొక్కజొన్న వ్యర్థాలను చిన్న ముక్కలుగా చేసి పశువుల పేడ,ఇతర వ్యర్థాలతో కలిపి కంపోస్ట్ తయారు చేసుకోవచ్చనే ఆలోచన చేయడంలేదు.ఇటువంటి వ్యర్థాలను వానపాముల ద్వారా వర్మీకంపోస్ట్‌గా మార్చి నాణ్యమైన సేంద్రీయ ఎరువుగా సాగు భూమికి అందించవచ్చు.వ్యర్థాలను పొలంలోనే పరుచుకోవడం వలన నేల తేమను కాపాడుకోవచ్చు.ఇలా చేస్తే కలుపు మొక్కల పెరుగుదలను అరికట్టుకోవచ్చు.లేత మొక్కజొన్న కొమ్మలను పశువులకు పచ్చగడ్డిగా,సైలేజ్ రూపంలో నిల్వ ఉంచి మేతగా ఉపయోగించుకోవచ్చు.మొక్కజొన్న పంట సాగులో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ ఇతరులకు,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండేలా రైతులలో అవగాహన కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఇబ్బందికరంగా మారుతోంది.తీర ప్రాంతంలో పట్టణాలు,గ్రామీణ ప్రాంతాలు కలిసిమెలిసి ఉంటాయి.పక్కనే వ్యవసాయ భూములు ఉన్నాయి. మొదటి పంటగా వరి,రెండో పంటగా మొక్కజొన్న సాగు చేస్తున్నారు.మొక్కజొన్న దిగుబడులు అనంతరం పొలంలోనే వ్యర్థాలను కాల్చివేయడం అనాదిగా కొనసాగుతోంది.ఇప్పటికైనా రైతులలో మార్పు రావాలని, నిబంధనలను అమలు చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంబటికి రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తగదు

## -మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేయడం అనేది ప్రభుత్వ యంత్రాగానికి సాధ్యమయ్యే విషయం గానీ, సాధారణ సొసైటీలకు అది సాధ్యం కాదని ఇలాంటి విషయాలను కూడా అంబటి మురళీకృష్ణ రాజకీయ ప్రయోజనాల



కోసం వక్రీకరించి మాట్లాడుతున్నారని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సొసైటీకి ప్రత్యేక విధానం, పరిమితులు, కొనుగోలు ప్రకియ ఉంటుందని, వాటి ఆధారంగానే ముడి పదార్థాల సేకరణ జరుగుతుందన్నారు. అంబటి మురళీకృష్ణ ఎన్నికల ముందు భజరంగ్ సొసైటీ పేరుతో గ్రామాల్లో కంటి పరీక్షలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ప్రయత్నించారన్నారు. ఎన్నికల ముగిశాక ఆ సొసైటీ ఎక్కడుందని ప్రశ్నించారు. ఆనాటి సేవా కార్యక్రమాలు ఏమయ్యాయన్నారు. అంబటి చేసింది నిజమైన సేవా భావం కాదని, ఎన్నికల స్టంట్ మాత్రమేనన్నారు. భజరంగ్ జూట్ మిల్లుకు సంబంధించిన చరిత్రను ప్రజలు మరచిపోలేదన్నారు. అంబటి మురళీకృష్ణకు సంబంధించి రాజకీయ, ఆర్థిక వివాదాలు, గతంలో జరిగిన వ్యవహారాలు జిల్లా ప్రజలకు తెలిసిందేనన్నారు.నాలుగు దశాబ్దాలుగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నరేంద్రకుమార్‌పై విమర్శలు చేయడం తగదన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్న నరేంద్రకుమార్ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటారన్న విషయాన్ని అంబటి తెలుసుకోవాలన్నారు. అంబటి మామిళ్ళపల్లిలో కొత్తగా ఇల్లు కుట్టుకున్నంత మాత్రాన నియోజకవర్గానికి పూర్తిగా అనుబంధంగా మారలేరన్నారు. అంబటి మురళీకృష్ణ రాజకీయ మూలాలు రేపల్లె, గుంటూరు ప్రాంతాలతోనే ముడిపడి ఉన్నాయన్నారు. ఒక నాయకుడి గురించి మాట్లాడేటప్పు అతని వ్యక్తిత్వం, ప్రజాసేవ, నిబద్ధత ప్రధానమని చెప్పారు. అంబటి మాటలన్నీ గురివింద సామెతగా ఉన్నాయన్నారు. నీటి సంఘాల అధ్యక్షుడు గణిపిశెట్టి రామకృష్ణమాట్లాడుతూ కాపు సామాజిక వర్గం ఎప్పుడూ సమాజ సమతుల్యత, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేస్తుందన్నారు. కానీ అంబటి మురళీకృష్ణ కుల రాజకీయాలను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు., చలంశెట్టి సీతారామయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలం నుంచి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును కేంద్రమంత్రిగా, కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి కాపులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. స్థానికంగా ఇక్కుర్తి సాంబశివరావుకు డీసీఎంఎస్ ఛైర్మన్ పదవిని, ప్రస్తుతం వడ్రాణం హరిబాబుకు అవకాశాలు కల్పించిన ఘనత ధూళిపాళ్ళ కుటుంబానిదనే విషయాన్ని అంబటి తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా అంబటి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలను మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బొప్పన బావనయ్య, కాసుల హరిబాబు,గూడపాటి కాళేశ్వరరావు, తోట రాధాకృష్ణ, గరిగంటి సాయిబాబు, జి.పూర్ణచంద్రరావు, విన్నకోట పూర్ణ శంకరరావు తదితరులు మాట్లాడారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహానరెడ్డిని కలిసిన రైతులు

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్



జగన్మోహానరెడ్డిని కలిసి జరిగిన అన్యాయాన్ని వివరించారు. రైతులతోపాటు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కూడా మాజీ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కూటమి ప్రభుత్వం మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతోపాటు కొనుగోలు కూడా చేయకపోవడంతో రైతులు తాము పండించిన మొక్కజొన్నలను గోదాముల్లో భద్రపరచుకుంటే టిడిపి గూండాలు అన్యాయంగా, అక్రమంగా గోదాము షట్టర్లను పగులగొట్టి తమ మొక్కజొన్నలను సీజ్ చేయించారన్నారు. అదేమని అడిగితే తమపైనే ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటి కేసు నమోదు చేయించారని రైతులు జగన్మోహానరెడ్డికి వివరించారు. ఇదంతా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు జగన్‌కు వివరించారు. రైతుల సమస్యలను విన్న జగన్మోహానరెడ్డి టిడిపి నేతల అరాచకాలు, అకృత్యాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు నాయకులు చెప్పారు. గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వం నిల్వ చేసుకున్న రైతుల గోదాములపై దాడులు నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని జగన్ చెప్పినట్లు రైతులు తెలిపారు. రైతుల పక్షాన పోరాటం చేస్తామని జగన్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నాజర్,వంగవీటి నరేంద్ర, వ్యవసాయమార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, గుంటూరు తూర్పు సమన్వయకర్త నూరి ఫాతిమా, వాణిజ్యవిభాగం అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి వెంకటకృష్ణ, తదితరులున్నారు.

# పార్టీ పటిష్టతకు కృషి చేయండి

## -మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహానరెడ్డి



**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహానరెడ్డి సూచించినట్లు వైకాపా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో గురువారం అంబటి వెంకటేశ్వరరావు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహానరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని జగన్ సూచించారు. ప్రజలకు అండగా ఉంటేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది. వాణిజ్యవిభాగం అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్మోహానరెడ్డికి అంబటి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. శక్తివంచన లేకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అంబటి చెప్పారు.

# అన్ని సంతర్పణల కన్న అన్న సంతర్పణ మిన్న

## - హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ

**నండూరు(పొన్నూరు), మే 14,ప్రభాతవార్త:** అన్ని సంతర్పణల కన్న అన్న సంతర్పణ మిన్న అని హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ అన్నారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయస్వామివారి 83వ వార్షిక జయంతి కళ్యాణోత్సవం సందర్భంగా అన్న సంతర్పణ జరిగింది. ఈ సందర్భంగా వల్లూరు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ ప్రతి



ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆకర్షితులు కావడంతో పాటు భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వామివారి ఉత్సవాలు జరిగే సందర్భంలో అన్న సంతర్పణ చేయడం విశేష ఫలితాన్నిస్తుందన్నారు. అన్న సంతర్పణ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రపత్తాంజనేయస్వామివారి హనుమజ్జయంతి ఉత్సవాలను అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ఉభయదాతలకు, దాతలకు ఆ స్వామివారి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉంటాయని ఆశీర్వదించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా హనుమత్ పీఠం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# స్వామివారి కైంకర్యాలకు రూ.లక్ష విరాళం అందజేత

**చేబ్రోలు(పొన్నూరు), మే 14,ప్రభాతవార్త:** చేబ్రోలు గ్రామంలో కోనేరు సమీపంలో కొలువైయున్న ఆంజనేయస్వామివారి దేవాలయంలో జరుగుతున్న హనుమజ్జయంతి ఉత్సవాల నిర్వహణకు దాత గట్టుపల్లి సుబ్రహ్మణ్యం దంపతులు ముందుకు వచ్చి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. హనుమజ్జయంతి ఉత్సవాలకు తన సంస్థ ఆధ్వర్యంలో విరాళాన్ని అందజేయాలని తలంపుతో స్థిరాస్తి వ్యాపారస్తులు, వింధ్యశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఛైర్మన్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం దంపతులు ముందుకు వచ్చి విరాళాన్ని ఆలయ ప్రధాన అర్చకస్వామి మారుతి వరప్రసాద్, కార్య నిర్వహణాది కారి వినయ్‌లకు అందజేశారు.



హనుమజ్జయంతి కళ్యాణోత్సవ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా అర్చకస్వాములు సుబ్రహ్మణ్యం దంపతులకు వేదాశీర్వచనం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

## ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు

పొన్నూరు, మే 14,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ



గురువారం పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండవ గౌతమ్, తదితరులున్నారు.

# పల్నాడు - గుంటూరు జిల్లాల దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ బాధ్యతల స్వీకారం

**అమరావతి మే 14,ప్రభాతవార్త:** దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని పల్నాడు, గుంటూరు జిల్లాలకు చెందిన పలు ప్రముఖ దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ బహదూర్ మన్నే సుల్తాన్ గురువారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం కేతవరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ప్రధాన ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా, అనంతరం రావెల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, పొన్నెకల్లు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి దేవస్థానం, కొలనుకొండలోని భోగేశ్వర స్వామి వారి దేవస్థానం తదితర ఆలయాలకు కూడా అనువంశిక ధర్మకర్తగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి సాయి విశ్వనాథంతో కలిసి శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ రావెల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొన్నెకల్లు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో అమరావతి సంస్థానం చైర్మన్, ఫౌండర్ ట్రస్టీ శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ బహదూర్ మన్నే సుల్తాన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రఘు, అమరావతి సంస్థానం టెంపుల్స్ మేనేజర్ వెంకట్రావు, స్థానిక సీనియర్ నాయకులు కొమ్మినేని రామచంద్రరావు, దగ్గు మల్ల శ్రీనివాసరావు, పూర్ణయ్య, సుబ్బారావు మాస్టారు, కోమటి లక్ష్మీనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తొండపు గుణవర్ధన్ రావుతో పాటు రావెల, పొన్నెకల్లు గ్రామాల గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు పెద్ద





సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్‌కు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి సన్మానించారు. దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో ఆయన సేవలు మరింత దోహదపడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.దేవాలయాల వైభవ పునరుద్ధరణకు, సనాతన ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా శ్రీమంత్ రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ పేర్కొన్నారు.

# పార్టీ నిర్ణయాలను, నాయకుల వ్యవహార శైలిని నిజాయితీగా సమీక్షించుకుందాం

## దాసరి రాజా మాష్టారు

**గుంటూరు విద్య మే 14 ప్రభాతవార్త:** ఎద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ నాలుగు కాలాల పాటు ప్రజలలో,ప్రజా క్షేత్రం లో బతికి బట్ట కట్టాలంటే మహానాడు సాక్షిగా పార్టీ నిర్ణయాలను, నాయకులుగా ఎదిగిన వారి వ్యవహారశైలిని నిజ్జాయితీగా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి నాయకత్వ శిక్షణా కేంద్రం ఎఫ్ ఆర్ డైరెక్టర్ దాసరి రాజా



మాష్టారు అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ మినీ మహానాడు వేదిక పై కేంద్ర మంత్రి పెమ్మసాని, జిల్లా పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు,తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్,భాష్యం రామకృష్ణల సమక్షములో కుండ బద్ధలు కొట్టారు,76 సం!!ల వయస్సు లో రాష్ట్ర అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయుడు ,పార్టీ పటిష్టత కోసం నారా లోకేష్ అలుపెరుగని పోరాటం చేస్తున్న విషయం తెలుగు దేశం పార్టీ లోని అన్ని స్థాయిలలోని నాయకులు గుర్తు పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.

# నెహ్రూ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయం స్వామి వారి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ

**గుంటూరు విద్య మే 14 ప్రభాతవార్త :** స్థానిక నెహ్రూ నగర్ 5వ లైన్ మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం హనుమత్ సేవా సమితి ఆధ్వర్యంలో భక్త జనానికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు స్వామివారిని వీక్షించి తీర్థ, తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాదము స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం కమిటీ సభ్యులు ఎంతో భక్తి భావం కలిగి స్వామి వారి జన్మదిన మహోత్సవములు నిర్వహించటం



అభినందనీయమన్నారు. వివిధ సేవా కార్యక్రమం నందు భక్తులకు సేవలు అందించటం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హనుమత్ సేవా సమితి ధర్మకర్త నారిశెట్టి నాగరాజు, కోట రామదాస్, సమితి సభ్యులు కళ్లగంటి త్రిపుర, కళ్లగంటి శ్రీనివాస్, మస్తాన్ రావు , ఆళ్ల దాస్, గోవర్ధన్ అండ్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాలపర్రులో ధర్తీ మాత బచావో అభియాన్ పై అవగాహన సదస్సు

**పెదనందిపాడు,మే 14, (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండల వ్యవసాయ శాఖ,కృషి విజ్ఞాన కేంద్రం, మరియు గుంటూరు జిల్లా వనరుల కేంద్రం సంయుక్తంగా భూసార పరీక్షల ఆధారంగా సమతుల ఎరువుల వాడకం దర్తి మాత బచావో అభియాన్ పై




అవగాహన సదస్సును గురువారం పాలపర్రు రైతు సేవ కేంద్రంలో నిర్వహించారు. సరైన ఎరువుల వినియోగం నేల ఆరోగ్యం పరిరక్షణ ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త గంగాదేవి మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని సూచించారు. నేలలోని నత్రజని భాస్వరం పొటాషియం తగిన మోతాదులో వాడాలని అదేవిధంగా కేవలం యూరియాను మాత్రమే అధికంగా వాడడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని చౌడు నేలలుగా మారే పరిస్థితి వస్తుందని మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం అన్నారు .జిల్లా వనరుల కేంద్రం ఏవో రాజ వంశీ మాట్లాడుతూ ఆత్మ పథకం ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులకు వివరించారు. ప్రతి మండలంలో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లా వనరుల కేంద్రం ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు తీ. నరేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను వెలికితీసేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు దోహద పడతాయి

**పెదనందిపాడు,మే 14, (ప్రభాతవార్త)** విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత నైపుణ్యాలను వెలికితీసేందుకు గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహానరావు పేర్కొన్నారు. గురువారం పెదనందిపాడు శాఖ గ్రంథాలయం లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఉద్దేశించి గేరా మోహానరావు



మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి వారిలో ఉత్సాహాన్ని ,ఉల్లాసాన్ని కలిగించేందుకు, వైవిధ్యమైన కార్యక్రమాలను వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. జూన్ 6 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీతి కథలు, నీతి పద్యాలు, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు రోజున విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయ నిర్వాహకులు డి శివ నాగేశ్వరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, శివయ్య, విద్యార్థులు పలువురు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# కొల్లిపర ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఎయిమ్స్ బృందం

**కొల్లిపర,మే14(,ప్రభాతవార్త):** మండలకేంద్రం కొల్లిపర లోని ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ నర్సింగ్ బృందం



సందర్శించారు.ప్రధానంగా హాస్పిటల్ లో ల్యాబ్, ఫార్మసీ, క్యాజువాలిటీ, వార్డులు, లేబర్ రూ,ఓటి,బ్లడ్ స్టోరేజీ, ఎన్సిడి గదులను పరిశీలించి, వాటి నిర్వహణ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా,వీరికి హాస్పిటల్ లో నిర్వహించే ఎన్హెచ్ఎం కార్యక్రమాలు, ఆసుపత్రి సిబ్బంది నిర్వహించే బాధ్యతలు పరిశీలన, రికార్డులు ఎలా నిర్వహించాలి,ఓపి నిర్వహణ, ఐపి నిర్వహణ, లేబర్ రూమ్‌లో సర్వీస్ డెలివరీ అత్యవసర సేవలు గురించీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం వైద్యులు,డాక్టర్ శ్రావణి,డాక్టర్ మాధవి,డాక్టర్ మణికంఠ, డాక్టర్ కావ్య, డాక్టర్ సీరాల దేవి,డాక్టర్ సుప్రియ,హెడ్ నర్స్ సుజాత ఇతర నర్సులు ల్యాబ్,టెక్నీషియన్లు,ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

# గ్రామసభలో రైతులనుండి అర్జీలు స్వీకరించిన తహాశీల్దార్ సిద్ధార్థ

**కొల్లిపర మే14(ప్రభాతవార్త):** గ్రామ సభలను గ్రామస్తులు సద్వినియోగించుకోవాలని, కొల్లిపర మండల తాసిల్దార్ సిద్ధార్థ సూచించారు. గురువారం కొల్లిపర మండల పరిధిలోని చివలూరు గ్రామంలో, గ్రామ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సిద్ధార్థ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలను ఏర్పాటు చేయటం జరిగిందని ప్రజలు ఈ గ్రామసభలను సద్వినియోగించుకొని తమ సమస్యల పరిష్కారం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే, గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని, ప్రతి గ్రామంలో నెలకు నాలుగు సార్లు ఈ గ్రామసభలను నిర్వహించటం జరుగుతుందని,ఈ గ్రామ



సభలో ప్రభుత్వ అధికారులందరూ పాల్గొంటారని తహసిల్దార్ సిద్ధార్థ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తమ సమస్యలను తహసీల్దార్ సిద్ధార్థ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో భార్గవ్, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి,ఆర్ఐ వంశీకృష్ణ,మండల సర్వేయర్ హరికృష్ణ,ఇతర ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాకు మరో ఏడాది పొడిగింపు ఇవ్వండి!

## ఇద్దరు నాన్ టీచింగ్ అధికారుల ప్రతిపాదన?

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే14, ప్రభాతవార్త:** వర్సిటీలో ఉన్నతమైన స్థానంలో నాన్ టీచింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఇరువురు ఉద్యోగులు తమకు ఏడాదికాలం పొడిగింపు ఇవ్వాలనే ప్రతిపాదన అధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. వారిరువురు మే నెల నుంచి నాలుగు నెలల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాన్ టీచింగ్ ఉద్యోగులకు 62ఏళ్ళ వరకు ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించింది. దాని ప్రకారం వీరు ఉద్యోగ విరమణ చేయనున్నారు. అయితే వీరు మాత్రం తమకు వర్క్ఎక్స్‌పీరియన్స్ చాలా ఉందని తాము కాకపోతే వర్సిటీ పాలన కొంత ఇబ్బందులు పడుతుందనే భావనను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారని వినికిడి. ఇప్పటికే ఇన్‌చార్జ్‌ల తీరుతో విశ్రాంత ప్రొఫెసర్‌లు విధుల్లోకి వచ్చారు. ఇప్పుడు నాన్ టీచింగ్‌లో కూడా ఈ విధానం అమలు చేస్తే ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న వారు ఓపిక ఉన్నత వరకు విధుల్లో ఉంటే భవిష్యత్ తరాలకు ఉద్యోగాలకు అవకాశాలు లేకుండా చేస్తారేమో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నారు. ఇదే హోదాల్లో చాలా మంది ఉద్యోగ విరమణ చేశారు. వారు లేకుంటే యూనివర్సిటీ పనిచేయడం లేదా అనే ప్రశ్నలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల పుణ్యమా అని నాన్ టీచింగ్‌లో 4సంవత్సరాలు, టీచింగ్‌లో 5సంవత్సరాలు వయస్సు పెంచి నిరుద్యోగులకు శఠగోపం పెట్టాయి. ఇప్పుడు ఉద్యోగ విరమణ చేసిన వాళ్ళని విధుల్లోకి తీసుకుంటే మా భవిష్యత్ అంధకారం అంటూ నిరుద్యోగులు వాపోతున్నారు.



# 17న సుందరకాండ పై ప్రవచనం

**పొన్నూరు, మే 14,ప్రభాతవార్త:** ప్రతి మాసం వాణీ దరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులోని గాయత్రీమందిరం,



శంకరమఠంలో ఈ నెల 17వ తేదీన సుందరకాండపై ప్రవచనం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వర ప్రసాద్(పివిఎస్ఎస్‌వి ప్రసాద్) తెలిపారు. విజయవాడకు చెందిన భాషాప్రవీణులు, సాహిత్యవేత్త, గాయకులు హరి శంకర శర్మచే ప్రవచనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భాషాభిమానులు, తెలుగు పండితులు, సాహిత్యాభిమానులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి మాసం సాహిత్యానికి సంబంధించి ఏదో ఒక అంశంపై ఉపన్యాసం కానీ, సాహిత్య ప్రక్రియలు అయిన అవధాన కార్యక్రమాలుగానీ, భువన విజయం లాంటి సభలు కాని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో విశ్రాంత తెలుగు పండితులు ఎం.కృష్ణకిషోర్, నాగలింగం హరిహరపంత్, బ్రాహ్మణ మహాసభ కోశాధికారి దేశిరాజు బాలగంగాధర తిలక్ పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎస్సై తిరుపతిరావు

**చెరుకుపల్లి ,మే 14 , ప్రభాతవార్త:** విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో రాణించడం ద్వారా త్వరితగతిన ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని చెరుకుపల్లి ఎస్సై కందుల కృష్ణ తిరుపతిరావు అన్నారు. గురువారం గుల్లపల్లిలోని అమీనా కోచింగ్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో జూనియర్ ఫెన్సింగ్ గేమ్ క్రీడల్లో రాణించిన పలువురు విద్యార్థిని ,విద్యార్థులను ఆయన అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడం నేటి ఆధునిక ప్రపంచంలో ఎంతో అవసరం అని పాఠశాల స్థాయిలో ఇటువంటి క్రీడల్లో రాణించడం విద్యార్థిని విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్ఐ అన్నారు. త్వరలో తణుకులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు బాగా రాణించి జిల్లాకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అశోక్ బాబు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ నవీన్ కుమార్, కోచింగ్ సెంటర్ డైరెక్టర్



డాక్టర్ ఇంటూరి శ్రీనివాసరావు, కోచ్ నాంచారయ్య, డి క్రిస్టో ఫర్, పలువురు పాల్గొని పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థిని ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

# ఆంధ్ర నాటకరంగంలో ఆణిముత్యం తుర్లపాటి రాధాకృష్ణమూర్తి

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త :** ఆంధ్ర నాటక రంగంలో ఆణిముత్యంలా ఇప్పటికీ రాణిస్తున్న నేటి మేటి నటరత్నం తుర్లపాటి



రాధాకృష్ణమూర్తి ఆ నట సింహం గుంటూరు నివాసి కావడం నగరవాసులందరూ గర్వించదగ్గ విషయమని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సత్కార కార్యక్రమంలో పాల్గొన్న నాటక రంగ ప్రముఖులు,కళాకారులు మాట్లాడుతూ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ పౌరాణిక,రంగస్థల నటులు తుర్లపాటి రాధాకృష్ణమూర్తి కి రాష్ట్ర ప్రభుత్వ కళారత్న హంస పురస్కారం వచ్చిన సందర్భంగా ఆయనకు ఘన సత్కారం జరిగింది.వివిధ సంస్థల వారు తుర్లపాటిని ఘనంగా సత్కరించారు.సభలో ప్రముఖ నాటకరచయిత,దర్శకుడు కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ నాటి బళ్ళారి రాఘవ నుంచి నేటి తుర్లపాటి వరకు నాటక రంగానికి నటరాజు అందించిన సుయోధనులలో నేటి మేటి నటరత్నం తుర్లపాటి అన్నారు.నాటర రంగ ప్రముఖుడు,గాయకుడు ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ తాను ధరించిన ప్రతిపాత్రకు జీవం పోసి ప్రాణప్రతిష్ట చేసి ఆంధ్రరాష్ట్రంలోనే కాక ఆంధ్రేతర రాష్ట్రాల్లో సైతం సెహబాష్ అనిపించుకున్న నటసింహం తుర్లపాటి అన్నారు.తనకు జరిగిన సత్కారానికి తుర్లపాటి సంతోషం వ్యక్తంచేస్తూ చివరివరకు నటిస్తూనే ఉంటానన్నారు.కార్యక్రమంలో కళాసౌధ అధ్యక్షులు బి.అశోక్,నాటకరంగ ప్రముఖులు కె.కొండయ్య,కిరణ్ తదితరులు మాట్లాడారు.

# పోటీ పరీక్షలను దోషరహితంగా నిర్వహించ లేకపోవడం సిగ్గుచేటే

## నీట్ రద్దు వ్యవహారంపై అవగాహన సంస్థ ఖండన

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త :** సాంకేతికంగా అద్భుతాలెన్నో అవిష్కృతమవుతున్న రోజుల్లో లక్షల మంది భవిష్యత్తును నిర్దేశించే పోటీ పరీక్షలను దోష రహితంగా నిర్వహించలేకపోవడం యావత్ వ్యవస్థకు సిగ్గుచేటైన విషయమని అవగాహన సంస్థ ఖండిస్తుంది.వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారటం గర్హనీయమని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఈనెల 3వ తేదిన జరగాల్సిన నీట్ యు.జి-2026 పరీక్ష ప్రశ్నా పత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దుచేయడంతో 22లక్షల మంది విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయ్యారని ఇందుకు బాధ్యత ఎవరిదని అవగాహన సంస్థ ప్రశ్నిస్తుంది.పరీక్షలకు 42గంటల ముందే 120నుంచి 140ప్రశ్నలు బయటకు వచ్చాయంటే పరీక్షల నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

# తుది శ్వాసవరకు ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కొరివి రామారావు

**ఎ కొండూరు, మే 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం గొల్లమండల గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి కొరివి వీర వెంకట రామారావు (కెవివి రామారావు) తుదిశ్వాసవరకు ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రజా సేవకుడు రామారావు అని విజయవాడ మాజీ ఎంపిపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. గొల్లమండల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొరివి రామారావు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యుల మాజీ ఎంపి కేశినేని నాని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ తాను విజయవాడ ఎంపిగా ఉన్న సమయంలో గొల్లమండల గ్రామాన్ని పార్లమెంటరీ నియోజకవర్గంలో దత్తత తీసుకునే విధంగా కృషి చేసి కోట్లాది రూపాయల నిధులతో గొల్లమండల గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు రహదార్లు సిసిరోడ్లు విద్యుత్ తాగునీరు లాంటి మౌలిక వసతుల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేసిన మహోన్నత వ్యక్తిత్వం గల ప్రజా సేవకుడు రామారావు అని కేశినేని నాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామారావు కుమార్తె కొరివి ప్రవీణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కుటుంబానికి ఎల్లప్పుడు అండగా వుంటామని ధైర్యం చెప్పారు. అనంతరం రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, గ్రామంలో సీనియర్ సిటీజన్లు ప్రజలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబాయ్‌లో టాక్సీ డ్రైవర్ల ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానం

**నరసరావుపేట,మే 14 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఓంక్యాప్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో దుబాయ్ లో టాక్సీ డ్రైవర్ల నియామకాలకు అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు గురువారం తెలిపారు. అభ్యర్థుల వయస్సు 25 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. భారతీయ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ప్రాథమిక డ్రైవింగ్ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు 4 వేల నుంచి 5 వేల ఏఇడి వరకు సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. యుఏఇ డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు వసతి సదుపాయం కల్పించడంతో పాటు ప్రీలైసెన్స్ సపోర్ట్ కింద 500 ఏఇడి అందజేస్తారని చెప్పారు. వీసా, విమాన ప్రయాణ ఖర్చులను క్లయింట్ భరిస్తారని వెల్లడించారు. ఉద్యోగ కాలపరిమితి రెండేళ్లు ఉండగా, ఎంపిక ప్రక్రియ డ్రైవింగ్ టెస్ట్ ఆధారంగా జరుగుతుందన్నారు. మొత్తం లైసెన్స్ ఖర్చు 8,000 ఏఇడి కాగా, నెలకు 500 ఏఇడి చొప్పున 12 నెలల పాటు జీతం నుంచి మినహాయిస్తారని తెలిపారు.అభ్యర్థులు బయోడేటా, పాస్‌పోర్ట్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, విద్యార్హత ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌తో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూలు ఈ నెల 19న విజయవాడలోని ఓంక్యాప్ లిమిటెడ్, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్, సిద్ధార్థ నగర్ కాలనీలో నిర్వహించనున్నట్లు తెలిపారు.రిజిస్ట్రేషన్ కోసం **https://naipunyam.ap.gov.in/user-registration?page=program-registration** నందు నమోదు చేసుకోవాలని లేదా 998885333 నంబర్ల నందు సంప్రదించాలని తమ్మాజి రావు సూచించారు.

# క్రీడా సంస్కృతితో ఆరోగ్యవంతమైన సమాజం

**విజయవాడ తూర్పు, మే 14 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 50 సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంపులు జరుగుతుండగా ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో జరుగుతున్న క్రీడల శిబిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. చిన్నారులతో కలిసి ఆటలాడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి శిక్షణ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. చిన్నారులు, యువత మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితం కాకుండా క్రీడల వైపు కూడా అడుగులు వేయాలని సూచించారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలనే ఉద్దేశంలో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 27 క్రీడా విభాగాల్లో కోచింగ్ క్యాంపులు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. క్రీడా సంస్కృతి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఉపయోగపడుతుందని, క్రీడలను ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాలు ఈర్ష్య పడేలా రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సిఎం చంద్రబాబు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడటం లేదని, ప్రజల సంతోషానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాలు ఈర్ష్య పడేలా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సంక్షేమం అమల్లో మార్గదర్శిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని మూడు వార్డుల్లో రూ.55 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు ప్రత్తిపాటి గురువారం స్థానికులతో కలిసి శంకుస్థాపన



చేశారు. 17వ వార్డులో రూ.26 లక్షలతో, అదే వార్డులో అంకమ్మ తల్లి దేవాలయం వద్ద రూ.17 లక్షలతో, 12వ వార్డులో రూ.8 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు, 14వ వార్డులో రూ.4 లక్షలతో నిర్మించే డ్రైన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

ఏఐ, క్వాంటమ్ పై అవగాహనతోనే యువత భవిష్యత్‌కు భద్రత, పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తల నమ్మకం, విశ్వాసం పొందడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయం సాధించారని, రాష్ట్రం స్వల్పకాలంలో రూ.25 లక్షల కోట్లపెట్టుబడులు సాధించడంలో మంత్రి లోకేశ్ ప్రధాన భూమిక పోషించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. యువనాయకుడి నేతృత్వంలోనే ప్రభుత్వం త్వరలో 25 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేర్చబోతోందన్నారు. నిరుద్యోగుల ఆశలు, ఆకాంక్షల సాకారం దిశగా కూటమి ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోందన్నారు. రాష్ట్ర యువత ఏఐ, క్వాంటమ్ వంటి నూతన సాంకేతికాంశాలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్ కు మంచి భద్రత ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. పనిచేసే ప్రభుత్వంలో ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారమవుతున్నాయని, సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే చేరుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం చంద్రబాబు నాయకత్వం ఉంటే అన్నివర్గాలకు, అన్నిప్రాంతాలకు సరైన న్యాయం దక్కుతుందనే పూర్తి విశ్వాసం ప్రజల్లో కనిపిస్తోందన్నారు. 4 నెలల్లో శ్మశాన వాటికల్లో అత్యాధునిక వసతులు పట్టణాభివృద్ధి కోసం మంత్రి నారాయణ రూ.5 కోట్ల నిధులు కేటాయించారని, వాటితో ప్రజల కనీస సౌకర్యాలు తీర్చడంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని మూడు ప్రధాన మతాల శ్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. మరుభూముల్ని సకల సౌకర్యాలతో అత్యాధునికంగా తీర్చిదిద్దడంతో పాటు, వాటి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఈ పనులు 4 నెలల్లో పూర్తయ్యేలా చూడాలని ఇప్పటికే అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ రఫాని, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, పుల్లగూర భరత్, బేరింగ్ మౌలాలి, తుపాకుల అప్పారావు, గుంజి వీరంజీ, గెరా రాము, పిల్లి లెనిన్, షేక్ బాజీ, బీడింగ్ కరీముల్లా, మచ్చా వెంకటేశ్వర్లు, వేటపాలెం సుభాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ ముద్దన రమేష్ బాబు

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ముద్దన రమేష్ బాబు పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ఆధ్వర్యంలో, ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ఈ బృహత్తర కార్యక్రమం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.వైద్య వృత్తిలో తన 40 ఏళ్ల అనుభవాన్ని ఉటంకిస్తూ, శంకర్ కంటి ఆసుపత్రి అందించే సేవలు అత్యంత విశ్వసనీయమైనవని ఆయన కొనియాడారు. ఈ శిబిరంలో కేవలం కంటి శుక్లాల పరీక్షలే కాకుండా, రెటినా సంబంధిత సమస్యలు మరియు ఇతర శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తారని వెల్లడించారు. బాధితులకు అవసరమైన ఖరీదైన ఇంజక్షన్లను సైతం ఉచితంగా అందజేయడమే కాకుండా, రోగులకు ఉచిత రవాణా మరియు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ సువర్ణావకాశాన్నివినియోగించుకోవాలని కోరుతూ ప్రజా సేవలో



ముందుండే ప్రత్తిపాటి పుల్లారావుకు ఆయన ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన కంచర్ల శ్రీనివాసరావుకు డాక్టర్ రమేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సిఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'



**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్ మండలం, గంగన్నపాలెం గ్రామానికి చెందిన జగిని శ్రీలక్ష్మి కుమార్తె చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1,58,000 ఎల్ఓసి చెక్కును బాధితురాలి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు.

# హరిబాబును పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నార్నె హరిబాబు స్వల్ప అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో వైద్య చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆయన



నివాసానికి చేరుకుని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వలేటి హిమంతరావు ,నార్నె హనుమంతరావు ,నాగభూషణం, చిగురుపాటి సుబ్బారావ, చక్రవరం శివరాజు ,రమణ , నరసింహారావు, గంగాప్రసాద్ ,నూతలపాటి శ్రీనివాసరావు , చిట్టిబాబు తదితరులున్నారు.

# శాప్ డైరెక్టర్ రవీంద్ర పర్యటన

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ పేరం రవీంద్ర గణపవరం శ్రీకెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలను



సందర్శించారు. రాష్ట్రస్థాయి పోటీలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఈ మూడు ఆటల్లో ఏదో ఒక ఆటను గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయుటకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ నిచ్చారు.

# మారెళ్ల రామతిలకం కుటుంబ సభ్యులకు ప్రత్తిపాటి పరామర్శ

**చిలకలూరిపేట, మే 14,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఐటిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి మారెళ్ల అప్పారావు మాతృమూర్తి మారెళ్ళ రామతిలకం



మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం తాతపూడి గ్రామంలోని ఆమె స్వగృహానికి చేరుకుని ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

# ఉమారాణి మృతికి ప్రత్తిపాటి సంతాపం

**చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త:** పట్టణ ప్రముఖ వైద్యుడు కొమ్మినేని వీరశంకరరావు అన్నయ్య కొమ్మినేని వెంకటేశ్వర్లు సతీమణి ఉమారాణి



ఇటీవల మృతిచెందారు. కాగా గురువారం ఆమె పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరై ఉమారాణి మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

# ఎమ్మెల్యే చదలవాడను కలిసిన ముప్పాళ్ళ

**నరసరావుపేట టౌన్, మే 14 ప్రభాతవార్త :** సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు గురువారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును స్థానిక టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,



సామాజిక ఆర్థిక, నియోజకవర్గం అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ముందుగా ఎమ్మెల్యే డా.అరవిందబాబు, ముప్పాళ్ళ నాగేశ్వర రావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు సిపిఐ నాయకులు కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండల ఎంఇఒ 2 రత్నకళ కుమారుని వివాహం వైభవంగా జరిగింది. మంగళగిరి లోని రాయల్ కళ్యాణమండపంలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొని, నూతన వధూవరులు సందీప్ , విరాజిత దంపతులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పంజాబ్‌కు తిలక్ షాక్ : తప్పని ఐదో ఓటమి




**ధర్మశాల:** ఐపీఎల్ సీజన్ ఆరంభంలో వరుస విజయాలతో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్.. ఇపుడు వరుస ఓటముల్లో మునిగింది. తిలక్ వర్మ(33 బంతుల్లో 75; 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) షాక్ ఇవ్వడంతో పంజాబ్‌కు ఐదో ఓటమి తప్పలేదు. పంజాబ్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ మరో బంతి ఉండగానే నాలుగు వికెట్లు కోల్పోయి అందుకుంది. రికల్టన్(48), రోహిత్ శర్మ(25) ఫ్లయింగ్ స్టార్ట్ ఇవ్వగా.. ఆ తర్వాత తిలక్ వర్మ ఒంటరిపోరు మొదలైంది. పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడుతూ 25 బంతుల్లో మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. స్లాగ్ ఓవర్లలో రూథర్‌ఫోర్డ్(20), విల్ జాక్స్(25) అండగా తిలక్ మరింతగా విరుచుకుపడ్డాడు. జెన్సన్ వేసిన 18వ ఓవర్లో తిలక్ 6,4,6.. విల్ జాక్స్ 6తో మొత్తం 22 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్లో మరో 13 రన్స్ సాధించారు. దీంతో చివరి ఓవర్లో 15 పరుగులు కావాల్సి ఉండగా... బార్ట్‌లెట్ నాలుగు, అయిదు బంతుల్లో వరుస సిక్స్‌లతో తిలక్ మ్యాచ్‌ను ముగించాడు. దీంతో ముంబై ఇండియన్స్‌ను ఊరట విజయం లభించింది. పంజాబ్ కింగ్స్ వరుసగా ఐదో ఓటమితో 12 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లతో టేబుల్లో నాలుగో స్థానంలో ఉంది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఓపెనర్స్ ప్రియాంష్ ఆర్య (17 బంతుల్లో 22), ప్రభ్ సిమ్రాన్ సింగ్ (32 బంతుల్లో 57; 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) శుభారంభం అందించారు. తొలి వికెట్ కు 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలో దీపక్ చాహర్ అద్భుతమైన బంతికి ప్రియాంష్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కూపర్ కన్నోలి (21) అండగా ప్రభ్ సిమ్రాన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. స్కోరును వంద దాటించారు. ఈ క్రమంలో హాఫ్ సెంచరీ సాధించిన ప్రభ్ సిమ్రాన్... శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అదేఊపులో శార్దూల్... శ్రేయాస్ అయ్యర్(4), సూర్యాంష్ షెడ్గే(8), మార్కో జెన్సన్(2)ను అవుట్ చేయగా, శశాంక్ సింగ్‌ను బాచ్ పెవిలియన్‌కు పంపాడు. దీంతో పంజాబ్ వేగంగా వికెట్లు కోల్పోయి తక్కువ స్కోర్ కే పరిమితమయ్యేలా కనిపించింది. కానీ చివర్లో ఒమర్జాయ్ (17 బంతుల్లో 38), విష్ణు వినోద్ (8 బంతుల్లో 15), బార్ట్‌లెట్ (7బంతుల్లో 18) మెరుపులు మెరిపించడంతో పంజాబ్ 200 పరుగుల మార్క్ చేరుకుంది. ముంబై బౌలర్లలో శార్దూల్ 4 వికెట్లతో చెలరేగగా.. చాహర్ 2, రాజ్ బవా, బాష్ చెరో వికెట్ తీశారు.

## జ్ఞానేశ్వరికి డబుల్

**గాంధీనగర్:** భారత వెయిట్ లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్.. ఆసియా సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో డబుల్ సాధించింది. రెండు పతకాలతో మెరిసింది. మహిళల 53 కిలోల స్నాచ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన జ్ఞానేశ్వరి.. ఓవరాల్‌గా 194 కేజీల బరువు ఎత్తి బ్రాంజ్ మెడల్‌ను సొంతం చేసుకుంది.

చైనా లిఫ్టర్ జిన్లాన్ జావో మొత్తం 216 కిలోల బరువెత్తి స్వర్ణాన్ని సాధించింది. వియత్నాం వెయిట్ లిఫ్టర్ హోయ్ హువాంగ్ ఎన్గుయెన్ 195 కిలోలు ఎత్తి సిల్వర్ మెడల్ అందుకుంది. ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో 28 ఆసియా దేశాలతో పాటు రెండు కామన్‌వెల్త్ దేశాల నుంచి మొత్తం 178మందికి పైగా వెయిట్ లిఫ్టర్లు పాల్గొన్నారు. 2026 కామన్‌వెల్త్ క్రీడలకు అర్హత సాధించేందుకు ఈ టోర్నమెంట్ కీలకంగా ఉంది.




## ముక్కోణపు వన్డే సిరీస్‌కు భారత్-ఎ జట్టు ఎంపిక

# కెప్టెన్‌గా తిలక్, ఓపెనర్‌గా వైభవ్





**ముంబై:** శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగే ముక్కోణపు వన్డే సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత-ఎ జట్టును బీసీసీఐ ప్రకటించింది. కెప్టెన్‌గా హైదరాబాదీ స్టార్ బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మ, వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్ వ్యవహరిస్తారు. ఈ టోర్నీ జూన్ 9 నుంచి శ్రీలంకలో జరగనుంది. రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి భారత్-ఎ జట్టులో చోటు దక్కింది. అండర్-19 ప్రపంచకప్‌లోపరుగుల వరద పారించిన వైభవ్.. ఫైనల్లో ఇంగ్లాండ్‌పై 175 రన్స్ సాధించి ఛాంపియన్‌గా నిలిపాడు. అలాగే ఈ ఐపీఎల్ సీజన్‌లోనూ దుమ్మురేపుతున్నాడు. 11 ఇన్నిం గ్స్‌లలో 236.56 స్ట్రైక్‌రేట్‌తో 440 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా 40 సిక్సర్లే ఉన్నాయి. అదేవిధంగా ఐపీఎల్‌లో రాణిస్తున్న ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, అన్షుల్ కంబోజ్, సూర్యాంశ్ షెడ్గే కూడా భారత్-ఎ జట్టుకు ఎంపియ్యారు. ఐపీఎల్‌లో అదరగొడుతున్న యంగ్ గన్స్‌కు చోటు దక్కడం విశేషం. డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరిగే ముక్కోణపు టోర్నీ జూన్ 9 నుంచి 21వరకు జరగనుంది. ఆ తర్వాత శ్రీలంక-తో దంబుల్లా, గాలేలో రెండు వన్డేలు ఆడనుంది.

**భారత్-ఎ జట్టు:** తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాంష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, ప్రభ్‌సిమ్రాన్, కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), విప్రజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్వీర్ సింగ్, అన్షుల్ కాంబోజ్, అర్షద్.










# క్వార్టర్స్‌లో సింధూ, లక్ష్య సేన్

## థాయ్ ఓపెన్ రెండో రౌండ్‌లోనే కిడాంబి శ్రీకాంత్ నిష్క్రమణ

**బ్యాంకాక్:** థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. స్టార్ ప్లేయర్లు పీవీ సింధూ, లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లగా, మరో స్టార్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్, ఆరో సీడ్ పీవీ సింధూ... మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో అమలీ షుల్జ్(డెన్మార్క్)ను 21-13, 21-15 తేడాతో చిత్తుగా ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్ ముగించింది. సింధూ క్వార్టర్స్ ఫైనల్లో ప్రపంచ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో ఉన్న జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచితో తలపడనుంది. ఇక 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత, ఏడో సీడ్ లక్ష్య సేన్... పురుషుల సింగిల్స్ పోరులో 21-12, 21-13తో ఝువాన్ చెన్ (చైనా)పై 39 నిమిషాల్లో గెలుపొందాడు. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన లక్ష్యసేన్‌కు రెండో సెట్‌లోనూ ప్రత్యర్థి నుంచి ఎలాంటి ప్రతిఘటన




ఎదురుకాలేదు. థాయిలాండ్‌కు చెందిన రెండో సీడ్ కున్లావుత్ విటిద్‌సర్న్‌తో క్వార్టర్ ఫైనల్లో లక్ష      య సేన్ పోటీపడతాడు.

**మూడు సెట్ల హోరాహోరీ పోరులో..**

కాగా మాజీ ప్రపంచ నంబర్ వన్ కిదాంబి శ్రీకాంత్ మూడు సెట్ల హోరా హోరీ పోరులో చైనీస్ తైపీకి చెందిన సు లియాంగ్ చేతిలో పరాజయం పొందాడు. ఈ పోరు గంటా 10 నిమిషాల పాటు హోరాహోరీగా కొనసాగింది. తొలి సెట్‌ను 16-21తో ఓడిన లక్ష్యసేన్ రెండో సెట్‌లో పుంజుకుని 21-11తో నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఫలితం తేల్చే మూడో సెట్‌లో కీలక సమయంలో ఒత్తిడికి లోనై నెట్‌లోకి ఆడడంతో లియాంగ్ ఆ సెట్‌ను, మ్యాచ్‌ను ముగించాడు.

**సాత్విక్-చిరాగ్ శెట్టి ముందంజ**

భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి- చిరాగ్ శెట్టి 44 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో మలేషియా జోడీ బ్రయాన్ జెరెమీ-హైకల్‌పై 2112, 2119 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టారు. లాస్ట్ ఎయిట్‌లో ఆరో సీడ్ జపాన్ జోడీ తకుమి నోమురా- యుయిచి షిమో గామిలతో తలపడనుంది. ఈ ఏడాది ఆరంభంలో థాయ్‌లాండ్ మాస్టర్స్‌లో తొలి టైటిల్‌ను కైవసం చేసుకున్న యువ క్రీడాకారిణి దేవిక సిహాగ్ పోరు రెండోరౌండ్‌లోనే ముగిసింది. థాయ్‌లాండ్‌కు చెందిన పిచామోన్ ఓపట్నిపుత్ చేతిలో 21-23,11-21తో ఓడింది.





## విదేశీ శిక్షణకు నీరజ్ చోప్రా, మను భాకర్

**న్యూఢిల్లీ:** జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, అగ్రశ్రేణి షూటర్ మను భాకర్ విదేశాల్లో శిక్షణ తీసుకునేందుకు కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపిది. నీరజ్ చోప్రా స్విట్జర్లాండ్‌లో, మను భాకర్ ఇటలీలో విదేశీ శిక్షణ తీసుకోనున్నట్లు కేంద్ర క్రీడాప్రాధికార సంస్థ(సాయ్) పేర్కొంది. ఈ ఇద్దరితో పాటు కోచ్, ఫిజియోకు కూడా ప్రభుత్వం అనుమతించింది. వెన్ను గాయం నుండి కోలుకుంటున్న జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. ఈనెల 25 నుండి స్విట్జర్లాండ్‌లోని ఒలింపిక్ శిక్షణా కేంద్రానికి వెళ్లనున్నారు. బియెన్‌లో 47 రోజుల ఆఫ్ సీజన్ శిక్షణా శిబిరంలో పాల్గొంటారు. నీరజ్ చోప్రా చోప్రా 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణంతో పాటు 2018, 2022 ఆసియా క్రీడల్లో పసిడితో మెరిశాడు. కాగా డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్.. ఇటలీలోని లుక్కాలో మే 22 వరకు విదేశీ శిక్షణ తీసుకోనుంది. 24 ఏళ్ల భాకర్‌తో పాటు కోచ్ జస్పాల్ రాణా, ఫిజియోథెరపిస్ట్ స్నేహిల్ ఖురానా కూడా ఉన్నారు. ఆసియా క్రీడల్లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లలో భాకర్ పోటీపడనుంది. కామన్వెల్త్ గేమ్స్ జూలై 23 నుండి ఆగస్టు 2 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరగనుండగా, ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచినగోయాలో నిర్వహించబడతాయి.

# రెండోరోజూ లాభాల్లోనే ముగిసిన మార్కెట్లు

## సెన్సెక్స్ నిఫ్టీలకు హెల్త్‌కేర్, బ్యాంకింగ్, మెటల్ రంగాల సూచీల మద్దతు

**ముంబయి, మే 14:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా భారీ లాభాలను నమోదు చేశాయి. గురువారం ట్రేడింగ్‌లో ఫార్మా, హెల్త్‌కేర్, మెటల్, బ్యాంకింగ్ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు ఒక శాతానికి పైగా లాభపడ్డాయి. కరెన్సీ అస్థిరతను నియంత్రించేందుకు ప్రభుత్వం విధానపరమైన చర్యలు తీసుకుంటుందన్న అంచనాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 789.74 పాయింట్లు (1.06 ) పెరిగి 75,398.72 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 277 పాయింట్లు (1.18) లాభపడి 23,689.60వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఒకదశలో సెన్సెక్స్ 1,073 పాయింట్ల వరకు లాభపడగా, నిఫ్టీ 364 పాయింట్ల మేర పెరిగింది. వివిధ విభాగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 2.74 శాతం, నిఫ్టీ హెల్త్‌కేర్ 2.56 శాతంతో టాప్ గెయినర్లుగా నిలిచాయి. మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, ప్రైవేట్



బ్యాంక్ సూచీలు కూడా లాభపడ్డాయి. టెక్నాలజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2 శాతం నష్టపోయింది. హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా వంటి ప్రధాన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు బాండ్లపై పన్నుల విధానాన్ని సులభతరం చేయడం వంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్న వార్తలతో మార్కెట్లు పుంజుకున్నాయి. అదే సమయంలో, ట్రంప్ జిన్‌పింగ్ సమావేశం తర్వాత మెరుగైన అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై ఆశలు కూడా సానుకూల ప్రభావం చూపాయి.

బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సై ఊచీ 0.95శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.18శాతం చొప్పున పెరిగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి కదలాడింది. డాలరుతో పోలిస్తే 95.73వద్ద స్థిరపడింది. అంతకుముందురోజు 95.66వద్ద ట్రేడైన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ 5 సెటిల్‌మెంట్ ధరలు రూ.1,62,145గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు జులై సెటిల్‌మెంట్లు ధరలు 20 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 105.43 డాలర్లుగా కొనసాగాయి. ట్రంప్ తన ప్రతినిధిబృందంతో చైనా పర్యటనలో ఉండటంతో అమెరికా స్టాక్స్ ఒక్కసారిగా పెరిగాయి. డౌజోన్స్ ఫ్యూచర్స్363 పాయింట్లు పెరిగింది. యూరోపియన్ స్టాక్స్ కూడా పెరిగాయి. ఎస్‌అండ్‌పి 500 సూచీ 0.58శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 1.2శాతం, డౌజోన్స్ పారిశ్రామిక సగటు 67.36 పాయింట్లుచొప్పున పెరిగాయి.



# 42నెలల గరిష్టానికి చేరిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ,మే 14:** భారత్ టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.30శాతానికి పెరిగింది. మార్చినెలలో 3.88 శాతం మాత్రమే ఉన్న ఈ ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో భారీగా పెరిగింది. మార్కెట్ నిపుణులు 5.50శాతంగా ఉంటుందని వేసిన అంచనాలు కూడా అధిగమించి 8.30శాతానికి చేరింది. గడచిన 42నెలల్లో అత్యంత గరిష్టస్థాయిని నమోదుచేసింది. ఇంధనం, విద్యుత్, ప్రాథమిక ఉత్పత్తులు, తయారీ రంగ వస్తువుల్లో ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలో ఉంది. ఆహార ద్రవ్యోల్బణం 1.85 నుంచి 2.31 శాతానికి పెరిగింది. తయారీ రంగ వస్తువుల్లో 3.39 శాతంనుంచి 4.62శాతానికి పెరిగిందని కేంద్రం విడుదల చేసిన డేటా చెపుతోంది. కీలక టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఆహారం, ఇంధనం రెండూ కలిపితే 5శాతంగా ఉంది. గడచిన 43 నెలల్లో అత్యంత గరిష్టస్థాయికి చేరింది. ప్రాథమిక కేటగిరీ ఉత్పత్తుల్లో ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 9.17శాతంగా ఉంటే, పశ్చిమాసియా యుద్ధప్రభావంతో ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం 24.71శాతానికి పెరిగింది. ప్రత్యేకించి పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరాలో నెలకొన్న మాంద్యం ఈ ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీసినట్లు తెలుస్తోంది. ద్రవ్యోల్బణం కట్టడి చేసేందుకు వీలుగానే ఇంధన మంత్రిత్వశాఖ ప్రభుత్వరంగ సంస్థల్లో 20శాతం వర్క్‌ఫ్రం హోమ్‌ను ప్రతిపాదించింది. దీనివల్ల గణనీయంగా ఇంధన ఆదా జరుగుతుందని ప్రభుత్వ అంచనా.




# సుంకాల పెంపుతో పసిడి రంగంపై భారీ ఎఫెక్ట్

**ముంబయి, మే 14:** కేంద్ర ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచడం దేశీయ పసిడి మార్కెట్‌పై భారం పడుతోంది. కొత్త బంగారం ధరలు పెరిగి, కొనుగోళ్ల పరిమాణం (వాల్యూమ్) 10 నుండి15 శాతం వరకు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో పెరిగిన ధరలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత బంగారాన్ని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తెచ్చే అవకాశం ఉంది. దేశంలోని కుటుంబాల వద్ద దాదాపు 25వేల టన్నుల బంగారం నిరుపయోగంగా ఉందని, ఇందులో కొంత భాగం మార్కెట్‌లోకి వచ్చినా దిగుమతులపై ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ కరెంట్ ఖాతాలోటును కట్టడిచేస్తుందని అంచనా. కొత్త బంగారం అమ్మకాలు తగ్గుతాయని, పాత బంగారం మార్కెట్లోకి భారీగా వస్తుందని మేము ఆశిస్తున్నామని భీమా జువెలర్స్ ఛైర్మన్ బి. గోవిందన్ తెలిపారు.

ఈ సుంకం పెంపు వల్ల ప్రతికూల పరిణామాలు కూడా ఉంటాయని ఇండియా బులియన్ జువెలర్స్ అసోసియేషన్ ఛైర్మన్ సురేంద్ర మెహతా హెచ్చరించారు. బంగారం స్మగ్లింగ్ పెరిగే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునేందుకు ప్రజలు నగలపై గోల్డ్ లోన్లు ఎక్కువగా తీసుకుంటారు. గతంలో సుంకాలు అధికంగా ఉన్నప్పుడు ఏటా 100నుంచి 120 టన్నుల బంగారం అక్రమంగా దేశంలోకి వచ్చేదని ఆయన గుర్తుచేశారు. ఈ మార్పులతో వినియోగదారుల కొనుగోలు ధోరణులు కూడా మారనున్నాయి. "రాబోయే రోజుల్లో కొత్త బంగారం కొనడం కన్నా, పాత బంగారాన్ని ఇచ్చి కొత్త ఆభరణాలు తీసుకునే పద్ధతే ప్రధానంగా కొనసాగుతుందని మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ పేర్కొన్నారు. ఇదే అభిప్రాయాన్ని జోస్ ఆలుక్కాస్ ఎండీ వర్గీస్ ఆలుక్కాస్ కూడా వ్యక్తం చేశారు.

14, 9 క్యారెట్ల ఆభరణాలను ప్రోత్సహించడం ద్వారా దిగుమతులను గణనీయంగా తగ్గించవచ్చని పరిశ్రమ వర్గాలు సూచిస్తున్నాయి. దిగుమతి సుంకం పెంపుతో ఎగుమతుల వ్యయం పెరుగుతుంది. సుంకం లేని బంగారం కోసం ఎగుమతిదారులు ఇప్పుడు ప్రతి కిలోకు రూ. 28నుంచి 30 లక్షల వరకు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాల్సి వస్తోంది. ఇది వర్కింగ్ క్యాపిటల్‌ను తీవ్రంగా దెబ్బతీసి ఎగుమతులను నిరుత్సాహపరుస్తుందని జెమ్ అండ్ జువెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జీజేఈపీసీ) ఛైర్మన్ కిరిట్ భన్సాలీ ఆందోళన వ్యక్తం చేశారు.

# చక్కెర ఎగుమతులపై నిషేధం

**న్యూఢిల్లీ, మే 14:** దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా కట్టడిచేసేందుకు చక్కెర ఎగుమతులపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లుకేంద్రం ప్రకటించింది. ఈ నిషేధం 2026 సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు వెలువడేంతవరకు అమల్లో ఉంటుందని వెల్లడించింది. ముడి, తెలుపు, రిఫైన్డ్ సహా అన్ని రకాల చక్కెర ఎగుమతులను నియంత్రిత జాబితా నుంచి నిషేధిత కేటగిరీలోకి మారుస్తున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు అయిన భారత్ తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దేశంలో వరుసగా రెండో ఏడాది కూడా చక్కెర ఉత్పత్తి, దేశీయ వినియోగం కంటే తక్కువగా ఉండొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. చెరకు దిగుబడి ఆశించిన స్థాయిలో లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఇటీవలే భారతీయ చక్కెర ఉత్పత్తిదారుల సంఘం సైతం తన ఉత్పత్తి అంచనాలను 32.4మిలియన్ టన్నుల నుంచి 32 మిలియన్ టన్నులకు తగ్గించింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ముందుజాగ్రత్త చర్యగా ఎగుమతులపై నిషేధం విధించింది. పండుగ సీజన్లలో చక్కెర కొరత ఏర్పడకుండా, ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఈ నిషేధం నుంచి కొన్ని ప్రత్యేక ఒప్పందాలకు కేంద్రం మినహాయింపు ఇచ్చింది. యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికా (యూఎస్) దేశాలతో టారిఫ్ రేట్ కోటా కింద చేసుకున్న ఒప్పందాల మేరకు జరిగే ఎగుమతులు యధావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. తాజా నిషేధంతో కొత్తగా ఎలాంటి ఎగుమతులకూ అనుమతులుండవు.



# జియో ప్లాట్‌ఫామ్స్ ఎండిగా ఆకాశ్ అంబానీ

**ముంబయి,మే 14:** జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. రిలయన్స్‌కు చెందిన ఈ డిజిటల్ సేవల సంస్థ ఐపీవోకు వెళ్ళనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ అంబానీని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఏప్రిల్ 9నుంచి ఈనియామకం అందుబాటులోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని మే 7వ తేదీన సమర్పించిన ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్ నెలలో ఐపీవోకు సంబంధించిన ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. టెలికం విభా



గమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022జూన్ నెలలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10కోట్లమంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.30 వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

# ఎయిరిండియాకు తప్పని నష్టాలు!

**న్యూఢిల్లీ, మే 14:** వియానయాన దిగ్గజసంస్థ ఎయిరిండియా టాటాగ్రూప్‌లోకి వచ్చిన తర్వాత అత్యంత భారీ నష్టం ఎదుర్కొంది. ఈఏడాది మొత్తంగాచూస్తే 3.56బిలియన్ సింగపూర్ డాలర్ల నష్టంగా ఉందని, అదే ప్రస్తుత మార్పిడిరేట్లతో చూస్తే 2025-26 సంవత్సరంలో 2.8 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టం ఎదుర్కొన్నట్లు సంస్థ ప్రకటించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ తన వార్షిక ఆర్థిక నివేదికల్లో ఈ అంశాన్ని ప్రస్తావించింది. ఎయిరిండియా గ్రూప్‌లోనే సింగపూర్‌ఎయిర్‌లైన్స్ 25.1శాతం వాటా కలిగి ఉంది. విస్తారా ఎయిర్‌లైన్స్ ఎయిరిండియాలో విలీనం తర్వాత ఈ వాటాను సాధించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ నికరలాభం కూడా 57.4వాతం పడిపోయి 1.184 సింగపూర్ డాలర్లకు చేరింది. అదే గత ఏడాది 2.778 సింగపూర్ డాలర్ల నష్టం చవిచూసింది. గత ఏడాదితోపోలిస్తే సింగపూర్ సంస్థ నష్టాలు తగ్గించుకుంది. అయితే దీర్ఘకాలిక వ్యూహంగా ఎయిరిండియాలో పెట్టుబడులకు తాము కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ఇంధనధరలు పెరగడం, పశ్చిమాసియా గగనతలంలో ఆంక్షలవల్ల 2025-26లో ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సుమారు రూ.22వేల కోట్ల నష్టం చవిచూసినట్లు తేలింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14